జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 22 జూన్ 2026 | సంపుటి: 19 | సంచిక: 106 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: అష్టమి - 15:42:19 వరకు నక్షత్రంఉత్తరఫల్గుణి - 10:23:02 వరకు కరణంబవ - 15:42:19 వరకు, బాలవ - 28:07:30 వరకు పక్షంశుక్ల యోగంవ్యతీపాత - 10:30:31 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com


### మా అంతర్గత విషయాల్లో జోక్యం ఎందుకు?

**ఆ హక్కు పాకిస్థాన్‌కు ఏ మాత్రం లేదు**
**భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఆగ్రహం**

అంతర్గత విషయాల్లో భారత్‌పై నోరుపారేసుకోవడం పాకిస్థాన్‌కు అలవాటుగా మారిపోయింది. ఇటీవల యూఎన్‌లో జమ్ముకశ్మీర్, మైనార్టీల భద్రత, సింధు

మిగతా1 2లో..

### ఇళ్ల స్థలాల కోసం వామపక్షాల సమర శంఖం

**విద్యుత్ ఉద్యమం తరహాలో పోరాటం**
**జూలై 1న కలెక్టరేట్ల ముట్టడి: కూనంనేని**

నిరుపేదలకు ఇళ్లు, ఇంటి స్థలాలు సాధించడమే లక్ష్యంగా వామపక్ష పార్టీలు విద్యుత్ ఉద్యమం తరహాలో సరికొత్త పోరాటానికి రెడీ అయ్యాయి. హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం, గోపాల్‌పూర్‌లలో పేదల గుడిసెలను అర్ధరాత్రి వేళ అక్రమంగా కూల్చివేయడాన్ని నిరసిస్తూ ఈ నెల 27న హనుమకొండలో 10 వేల మందితో భారీ ప్రదర్శన

మిగతా 2లో..

# సానుకూలమే..!?

- ముగిసిన తొలి విడత చర్చలు..
- కాల్పుల విరమణపై ప్రత్యేక సెల్ ఏర్పాటు
- వాణిజ్య నౌకలకు నష్టం వాటిల్లకూడదని సూచన
- 60 రోజుల్లో పూర్తి చేయడానికి రోడ్‌మ్యాప్
- మిడిల్ ఈస్ట్ సంక్షోభ నివారణకు చర్యలు
- 60 రోజుల రోడ్‌మ్యాప్ పై కీలక చర్చలు
- కాల్పుల విరమణ అమలుపై కార్యాచరణ
- సద్దుమనిగేందుకు రంగంలోకి అగ్రనేతలు
- హోర్ముజ్ జలసంధి' వివాదం నీలినీడలు!

**స్విట్జర్లాండ్ వేదికగా అమెరికా, ఇరాన్ మధ్య జరిగిన చర్చలు ముగిశాయి. ఇరుపక్షాల మధ్య సానుకూల వాతావరణంలో చర్చలు జరిగినట్లు మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న పాకిస్థాన్, ఖతార్‌లు తెలిపాయి. అణు కార్యక్రమం, ఆంక్షలు, వివాదాల పరిష్కారం కోసం ప్రత్యేక వర్కింగ్ గ్రూప్ ఏర్పాటుకు అంగీకారం కుదిరిందని వెల్లడించాయి. ఇరు దేశాల ప్రతినిధులు ఈ గ్రూప్‌లో ఉంటారని వివరించాయి. లెబనాన్‌లో సైనిక దాడులకు ముగింపు పలికేందుకు ప్రత్యేక సెల్ ఏర్పాటుకు అమెరికా, ఇరాన్‌లు అంగీకారం తెలిపాయని పేర్కొన్నాయి. హర్మూజ్ జలసంధి గుండా వాణిజ్య నౌకలు సురక్షితంగా ప్రయాణించేలా చూడటానికి సమాచార వ్యవస్థను ఏర్పాటు చేస్తారని తెలిపాయి.**

అమెరికాన్ - ఇరాన్ మధ్య తొలి విడత చర్చలు ముగిశాయి. శాంతి ఒప్పందంపై సంతకాలు పూర్తయిన తర్వాత ఇరు దేశాలు ఇప్పుడు స్విట్జర్లాండ్ వేదికగా చర్చలు చేస్తున్నాయి. తొలి విడత చర్చల్లో లెబనాన్‌లో కాల్పుల విరమణ అంశంపై ప్రస్తావించారు. దీని కోసం ఓ ప్రత్యేక సెల్ కూడా ఏర్పాటు చేశారు. అదేవిధంగా హార్మూజ్ నుంచి వెళ్లే వాణిజ్య నౌకలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూడాలని నిర్ణయించారు. కీలకమైన అణు ఒప్పందంపై సుదీర్ఘ చర్చలు సాగే అవకాశం ఉ ంది.స్విట్జర్లాండ్‌లోని బుర్గెన్‌స్టాక్ రిసార్ట్‌లో అమెరికా - ఇరాన్ మధ్య తొలి విడత ఉన్నత స్థాయి చర్చలు ముగిశాయి. వంద రోజులకు పైగా సాగిన భీకర యుద్ధం తర్వాత శాంతి ఒప్పందం కుదరడం, ఆ వెంటనే చర్చలు జరుగుతుండటం ఇరు దేశాలతో పాటు ప్రపంచ దేశాలకు కొంత సానుకూలమైన వాతావరణం అని చెప్పొచ్చు. పాకిస్థాన్, ఖతార్ మధ్యవర్తిత్వంలో జరిగిన ఈ సమావేశంలో ప్రాంతీయ ఉద్రిక్తతలు తగ్గించేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ చర్చలను

మిగతా 2లో..

### 'హర్ముజ్ జలసంధి'పై అమెరికా టారిఫ్స్!

**60 రోజుల్లో ఒప్పందం కుదరకపోతే విధిస్తాం**

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర హెచ్చరికలు**

ఇరాన్‌తో 60 రోజుల్లోగా తుది శాంతి ఒప్పందం కుదరని పక్షంలో, వ్యూహాత్మక 'హర్ముజ్ జలసంధి' గుండా వెళ్లే నౌకలపై వాషింగ్టన్ సొంతంగా సముద్రపు సుంకాలను విధిస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. టెహ్రాన్‌తో కుదిరిన తాత్కాలిక అవగాహన ఒప్పందం ప్రకారం.. కీలకమైన ఈ ఇంధన రవాణా కారిడార్ గుండా కేవలం రెండు నెలల పాటు మాత్రమే ఉచిత రవాణాకు స్పష్టమైన

మిగతా 2లో..




# దేశవ్యాప్తంగా మిన్నంటిన యోగా సంబరాలు..



**వేడుకల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ**
**ఉత్సాహంతో యోగాసనాలు వేసిన ప్రధాని**
**ఆసనాలతో అదరగొట్టిన కేంద్ర మంత్రులు**



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా యోగా వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపుతో దేశంలోని పలు ప్రాంతాలలో కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, బాలీవుడ్ ప్రముఖులు సామాన్య ప్రజలతో కలిసి యోగాసనాలు వేస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారు. శారీరక


మిగతా 12లో..

### 9 మార్గాల్లో వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్..

**ఆగస్టులో ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోన్న రైల్వేశాఖ**

ఢిల్లీ-సికింద్రాబాద్ మధ్య తొలి వందే భారత్ ఎక్స్‌ప్రెస్.. దేశంలో ఇప్పటికే తొలి వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ పరుగులు తీస్తుండగా.. మరిన్ని రైళ్లను ప్రవేశపెట్టేందుకు రైల్వేశాఖ సిద్ధమవుతోంది. ఇప్పటికే స్లీపర్ రైల్వే సెట్ల తయారీ జరుగుతుండగా.. త్వరలోనే వివిధ మార్గాల్లో పట్టాలెక్కించేందుకు సన్నాహాలు చేస్తోంది. ప్రధాన నగరాలకు కనెక్టివిటీ లభించేలా వీటిని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. రాత్రిపూట ప్రయణాన్ని మెరుగుపర్చేందుకు వందే భారత్ స్లీపర్ నెట్‌వర్క్‌ను విస్తరిస్తోంది.

మిగతా 12లో..



# మధ్య ప్రదేశ్ నుంచే రాజకీయాలు చేస్తా

- బీజేపీ, ఎన్నికల సంఘం లాలూచీ పడ్డాయి
- నాపై పై ఎలాంటి లీగల్ కేసులు లేవు
- అఫిడవిట్ సాకుతో కుట్ర పూరితంగా చర్య
- కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి




మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ నామినేషన్ తిరస్కరణకు గురైన నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ బీజేపీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తన నామినేషన్‌ను బీజేపీ, ఎన్నికల సంఘం లాలూచీపడి తిరస్కరించాయని, తన సీటును దొంగిలించారని ఆమె ఆరోపించారు. తనపై ఎలాంటి లీగల్ కేసులు లేవని.. అఫిడవిట్ సాకుతో కుట్ర పూరితంగా వ్యవహరించారని మండిపడ్డారు. తాను మధ్యప్రదేశ్‌కు చెందిన వ్యక్తినని.. కాబట్టి అక్కడి నుంచే ప్రాతినిధ్యం వహిస్తానన్నారు. తెలంగాణ నుంచి ఎవరితోనూ రాజీనామా చేయించి సీటు తీసుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మధ్యప్రదేశ్ నుండి రాజ్యసభ స్థానానికి తాను

మిగతా 2లో..

### మెట్రో రెండో దశ నిధుల కోసం ప్రయత్నాలు

- జూన్ 23 వరకూ ఢిల్లీలో సీఎం రేవంత్
- ప్రాజెక్టు త్వరిత అనుమతుల కోసం ప్రయత్నం
- రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ని కలిసే అవకాశం
- పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యే చాన్స్!



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఉన్నారు. జూన్ 23 వరకూ అక్కడే పర్యటిస్తారు. ఈ టూర్‌లో హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 విస్తరణ, ఫేజ్-1 టేకోవర్, ఇడియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ లోన్ విడుదల వంటి కీలక అంశాలపై చర్చలు జరపనున్నారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి, రేవంత్ రెడ్డి జూన్ 20న లేఖ రాసి, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. ఇది జూన్ 16న రాసిన మొదటి లేఖకు అనుసంధానంగా ఉంది. హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 ప్రాజెక్ట్ 122.9 కిలోమీటర్ల పొడవుతో 7 కారిడార్లను కలిగి ఉంటుంది. దీని అంచనా

మిగతా 2లో..



# గాంధీ పేరుతో రేవంత్‌రెడ్డి మూసీ విధ్వంసం

**మీ వల్ల మహాత్ముడి ఆత్మ కూడా ఘోషిస్తుంది**

**ప్రజల ఇండ్లను కూల్చేందుకు సిఎం కుట్ర**

**సిఎం రేవంత్‌రెడ్డి అనే సినిమా అట్టర్ ఫ్లాప్**

**సినిమాతో 4కోట్ల తెలంగాణ ప్రజలకు నష్టం**


**బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శ**

మహాత్ముడి పేరుతో రేవంత్‌రెడ్డి చేస్తున్న మూసీ విధ్వంసాన్ని చూస్తే మహాత్ముడి ఆత్మ కూడా ఘోషిస్తుందని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కమీషన్లు, కాసుల కోసం వేలాది మంది పేద, మధ్యతరగతి ప్రజల ఇండ్లను కూల్చేందుకు రేవంత్‌రెడ్డి చేస్తున్న కుట్రను స్వయంగా మహాత్మాగాంధీ మనుమడు తుషార్ గాంధీ కూడా వ్యతిరేకించారని, అయినా వినకుండా పేదలపై సీఎం తన ప్రతాపం చూపుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు.రేవంత్‌రెడ్డి నమ్మేది గాడ్సేను అయినా మహాత్మా గాంధీ విగ్రహం పెడుతానని దొంగ మాటలు చెప్తున్నారని మండిపడ్డారు. గాంధీపై నిజంగా రేవంత్‌కు ప్రేమ ఉంటే పేదల ఇండ్లు కూల్చకుండా మహాత్ముడి విగ్రహం పెట్టాలని సూచించారు. 'చివరికి పిల్లలు సైతం తమ ఇండ్లు కూలగొట్టవద్దు.. కిడ్డీ బ్యాంక్ డబ్బులైనా ఇస్తాం.. మమ్మల్ని వదిలిపెట్టండి' అని వేడుకున్నా మనసు కరగని దుర్మార్గపు

మిగతా 2లో..

# దేశవ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసిన నీట్ యూజీ రీ ఎగ్జామ్

- హైదరాబాద్ సహా 24 జిల్లాల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు
- నిమిషం ఆలస్యం.. 'నీట్'గా నో చెప్పిన అధికారులు
- పరీక్షకు 20 లక్షలకుపైగా అభ్యర్థులు హాజరు



దేశవ్యాప్తంగా నీట్ యూజీ రీ ఎగ్జామ్ ప్రశాంతంగా ముగిసింది. దివ్యాంగ అభ్యర్థులకు సాయంత్రం 6.20 వరకు పరీక్ష రాసేందుకు అనుమతి ఉంది. ఈ పరీక్ష కోసం దేశవ్యాప్తంగా 551, విదేశాల్లోని 14 నగరాల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రశ్నాపత్రం లీకేజీ ఆరోపణల నేపథ్యంలో ఈసారి జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ), రాష్ట్ర ప్రభుత్వాలు, పోలీస్ శాఖలు అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి. పలు చోట్లు విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఆలస్యంగా రావడంతో అధికారులు వారిని లోపలికి అనుమతించలేదు.

మిగతా 2లో..

# సంపాదకీయం

## కుల, మత వైషమ్యాలు లేని విద్యా వ్యవస్థ అవసరం

తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభం ఒక గొప్ప ముందడుగని చెప్పాలి. అందరికీ విద్య అన్నది ప్రభుత్వ పరంగా చేపట్టడం ఆహ్వానించదగ్గ విషయం. విద్య,వైద్యం విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకుంటే ఓ బిడ్డెల్తో గణనీయమైన మార్పులు ప్రజలకు అంతకు మించి కావాల్సింది లేదు. కులాలు, మతాల వారీగా హాస్టళ్లు, స్కూళ్ల వల్ల సమాజంలో అసమానతలు పెరిగాయి. ఇదే విషయాన్ని పదేపదే ప్రస్తావిస్తున్న సిఎం రేవంత్ ఓ మంచి అడుగు వేశారనే చెప్పాలి. అయితే ఇదొక్కటే సరిపోదు. రేవంత్ రెడ్డి పదవీ కాలంలో రెండున్నరేళ్లు పూర్తయ్యాయి. ఇంకా రెండేళ్ల పదవీకాలం మాత్రమే ఉంది. కనీసం ఉన్న స్కూళ్లనయినా బాగుచేసి, హాస్టళ్లను స్కూళ్లకు అనుసంధానం చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టాలి. కెసిఆర్ హయాంలో కెజి టూ పిజి అని ప్రగల్భాలు పలికారు. కానీ దానిని ఏనాడు పట్టాలకు ఎక్కించలేక పోయారు. ఆనాడే చేసివుంటే పదేళ్లలో తెలంగాణ విద్యావ్యవస్థ రూపురేఖలు మారి ఉండేవి. ఇప్పటికైనా కామన్ విద్యావిధానం తీసుకుని రావాలి. అందరికీ ఒకేచోట విద్యను తీసుకుని వస్తే ప్రైవేట్ స్కూళ్ల దోపిడీ కూడా తగ్గుతుంది. గ్రామాల్లో కూడా సామాన్య జనం నేటికీ అప్పులు చేసి పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపుతున్నారు. దీనిని తక్షణం నిరోధించాలి. ఈ దోపిడీని అరికట్టాలి. స్కూళ్లను అభివృద్ది చేయడం వల్ల సమాజంలో కులాల మధ్య అంతరాన్ని తొలగించడంతో పాటు, కుటుంబాల ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దవచ్చు. ప్రైవేట్ దోపిడీని అరికట్టవచ్చు. అలాగే ఏకీకృత విద్యకు కృషి చేయాలి. విద్యా విషయంలో రూపుమాపాలంటే కామన్ స్కూల్ విధానం వెంటనే అమలు చేయాల్సి ఉంది. తెలంగాణ పబ్లిక్ స్కూల్ కాన్సెప్ట్‌ను సిఎం తప్పనిసరిగా అమలు చేయగలిగితే అతిపెద్ద విజయం సాధించినట్లుగా చెప్పవచ్చు. అలా కాకుండా తెలంగాణ పబ్లిక్ స్కూల్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల పేరుతో ప్రభుత్వం ఎన్ని సంస్కరణలు ప్రవేశపెట్టినా లాభం ఉండదు. ఎంతగా డబ్బులు ఖర్చు చేసినా అత్యధిక విద్యార్థులున్న ప్రైవేటు విద్యా సంస్థలను నియంత్రించకుండా, ప్రభుత్వ బడులను సంస్కరించకుండా ముందుకు సాగితే సత్ఫలితాలు సాధించలేం. ప్రభుత్వ బడికి గతంలో ఉన్న ఇమేజ్ తీసుకుని రావాలంటే ప్రైవేటుకు దీటుగా ఉన్నాయన్న భరోసా కల్పించాలి. అందుకు గట్టి కృషి చేయాలి. నాణ్యమైన ఉచిత విద్య ప్రభుత్వ బడిలో దొరుకుతుందనే గట్టి నమ్మకం మాత్రమే ప్రభుత్వ విద్యా సంస్థలలో నమోదు పెంచుతుంది. కాబట్టి పాలకులకు నిజంగా చిత్తశుద్ది ఉంటే గ్రామాల వారీగా ఏకీకృత కామన్ పాఠశాల వ్యవస్థను రూపకల్పన చేయాలి. అంతేగాక ఇప్పటి మబ్బులైనా కనీస వసతులు లేకుండా నడుస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలను నిషేధించాలి. లేదా నియంత్రణ చర్యలు చేపట్టాలి. ఇలా చేయగలిగినప్పుడే సిఎం రేవంత్ రెడ్డి ఆశించిన ఫలితాలు వస్తాయి. అంతరాలు లేని శాస్త్రీయ విద్య అందరికీ అందుబాటులోకి వస్తుంది. కామన్ స్కూల్ విధానం మాత్రమే ప్రజలకు ఏకైక విద్య ప్రత్యామ్నాయంగా గుర్తించి ముందుకు సాగేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానం దోహదపడుతుంది. గ్రామాల్లో నర్సరీ నుంచి ఇంటర్ వరకు తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో ఒకే స్కూల్ ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలి. తెలుగు మీడియం అయినా ఆంగ్లబోధనను కూడా తప్పనిసరి చేయాలి. స్పోకెన్ ఇంగ్లీష్‌తో దీన్ని అధిగమించవచ్చు. ఇప్పుడు విద్యారంగానికి ఖర్చు చేస్తున్న నిధులతోనే ఏకీకృత విద్యను అందుబాటులోకి తీసుకుని రావచ్చు. గ్రామస్థాయి నుంచి పట్టణస్థాయి వరకు అందరి పిల్లలు ఒకే పాఠశాలలో చదువుకునే ఏకీకృత విధానం అమలు కావాలి. అక్కడే విద్యార్థులు బ్రేక్ ఫాస్ట్ మొదలు, మధ్యాహ్న భోజనం అందించాలి. ఇంటి నుంచి పిల్లలు స్కూలుకు వచ్చేలా అవసరమైతే ట్రాన్స్‌పోర్ట్ కూడా ఏర్పాటు చేయాలి. ఇది కుల, మత వైషమ్యాలు లేని విద్యా వ్యవస్థకు పునాది వేయగలదు. ఒక మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ లాంటి స్కూల్ ఉంటే ఆ చుట్టుపక్కల విద్యార్థులంతా స్కూల్ బస్సుల్లో వచ్చి పోయేలా సౌకర్యం కల్పించాలి. దీనివల్ల పిల్లలు తల్లిదండ్రుల సమక్షంలోనే పెరగగలరు. హాస్టళ్లలో పడి బాల్యం కోల్పోకుండా చూడగలం. తల్లిదండ్రుల అజమాయిషీలో వారికి ఖర్చు లేకుండా అంతా ప్రభుత్వ కనుసన్నల్లో విద్యను నేర్చుకోగలరు. ఇలా కిలోమీటరు నుంచి ఐదు కిలోమీటర్లలోపు పరిధి వరకు పిల్లలకు స్కూలును అందుబాటులోకి తీసుకుని రావడం ద్వారా సంక్షేమ హాస్టళ్ల బాధ తప్పుతుంది. ఇకపోతే ప్రత్యేక అవసరాలు గల మూగ, బధిర, అంధ బాలలకు మాత్రం ప్రత్యేకంగా పాఠశాలలను ఏర్పాటు చేసి, దానికి అనుబంధంగా మాత్రం హాస్టళ్లను కొనసాగించాలి. మానసిక ఎదుగుదల లేని పిల్లలు ప్రత్యేక అవసరాలు గల పిల్లలుగా గుర్తించాలి, వారిని తల్లిదండ్రుల ప్రత్యేక పర్యవేక్షణ కిందనే ఉంచి, పాఠశాల వసతులను కల్పించాలి. అభివృద్ది చెందిన అమెరికా, బ్రిటన్ లాంటి దేశాల్లో సైతం ఏకీకృత పాఠశాల వ్యవస్థ ప్రభుత్వ రంగంలోనే విస్తృతంగా అభివృద్ధి చెందింది. మన దేశంలో నియంత్రణ, నియమాలు లేకుండా విచ్చలవిడిగా ప్రైవేటు పాఠశాల వ్యవస్థను అనుమతించడం వల్ల విద్యావ్యవస్థ వెర్రితలలు వేసింది. అవసరాలను మించి ప్రైవేటు పాఠశాలలు ఏర్పాటుతో ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ దెబ్బ తింటోంది. తెలంగాణలో ఇప్పటికే నాలుగు వేల పాఠశాలలు మూతపడ్డాయని అంటున్నారు. 19లక్షల విద్యార్థులు ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుతుంటే, 36లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు విద్యా సంస్థలలో చదువుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. మనకు ఇంగ్లీష్ లేదనే మొద్దు దిగుడు. సామాన్యులు కూడా తమ పిల్లలు ఇంగ్లీషులో మాట్లాడాలని అనుకుంటారు. అందుకు ప్రభుత్వ స్కూళ్లలో స్పోకెన్ ఇంగ్లీష్ తప్పనిసరి చేయాలి. ఎల్‌కెజి నుంచే అది మొదలు కావాలి. మీడియం తెలుగు అయినా స్పోకెన్ ఇంగ్లీష్ ఉంటే పిల్లలు కూడా పెద్దయ్యాక బెరుకు లేకుండా దూసుకు పోగలరు. ఇవన్నీ గమనించి విద్యారంగాన్ని పటిష్టం చేసే చర్యలకు అడుగులు వేస్తే విద్యారంగంలో విప్లవం సాధించగలం.

# సానుకూలమే..!?

మొదటిపేజీ తరువాయి..

పర్యవేక్షించేందుకు ఓ హై లెవెల్ కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఈ కమిటీ చర్చల ప్రక్రియను రాజకీయ స్థాయిలో పర్యవేస్తుంది. అదేవిధంగా అణు కార్యక్రమం, ఆంక్షలు, పర్యవేక్షణ వ్యవస్థలు, వివాద పరిష్కారం వంటి అంశాలపై ప్రత్యేక వర్కింగ్ గ్రూపులు పనిచేస్తాయి. అంతిమ ఒప్పందాన్ని 60 రోజుల్లో పూర్తి చేయడానికి రోడ్‌మ్యాప్‌కు కూడా కమిటీ ఆమోదం తెలిపింది. చర్చల సమయంలో ఎలాంటి గందరగోళానికి తావు లేకుండా హార్మూజ్ జలసంధి భద్రతకు ప్రత్యేక కమ్యూనికేషన్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీని ప్రధాన లక్ష్యం హార్మూజ్ నుంచి వెళ్లే వాణిజ్య నౌకలను సురక్షితంగా గమ్యస్థానం చేర్చడం. అదేవిధంగా సముద్ర మార్గంలో ఎలాంటి ఉద్రిక్తతలు తలెత్తకుండా చూడటం. తొలి విడత చర్చల్లో ప్రధానంగా లెవనెత్తిన అంశం లెబనాన్‌లో కాల్పుల విరమణ. లెబనాన్‌లో సైనిక చర్యల విరమణను అమలు చేసేందుకు ప్రత్యేకంగా ఓ సెల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సెల్‌లో చర్చల్లో పాల్గొంటున్న ఇరుపక్షాలు, లెబనాన్ ప్రభుత్వం కూడా భాగస్వాములుగా ఉండనున్నాయి. దీనికి ఖతార్, పాకిస్థాన్ సమన్వయకర్తలుగా వ్యవహరిస్తాయి. అమెరికా – ఇరాన్ మొదటి విడత సమావేశాలు ముగిసినప్పటికీ చర్చలు ఇంకా కొనసాగనున్నాయి. ముఖ్యంగా అణు ఒప్పందం, ఆంక్షలు, భద్రతా అంశాలపై సాంకేతిక స్థాయి చర్చలు ఈ వారం మొత్తం బర్గెన్‌స్టాక్‌లో కొనసాగనున్నాయి. ఈ మేరకు ఇరు దేశాలు ఓ సంయుక్త ప్రకటనలో తెలిపాయి. ఈ చర్చల ప్రధాన ఉద్దేశం మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో శాంతిని నెలకొల్పడమే.

ఈ చర్చల్లో ఇజ్రాయెల్ కానీ, హిజ్బుల్లా కానీ లేదా లెబనాన్ ప్రభుత్వం కానీ నేరుగా భాగస్వాములు కానప్పటికీ, అమెరికా తన వ్యూహాన్ని మార్చి ఈ అంశాన్ని చర్చల అజెండాలో చేర్చింది. లెబనాన్ సరిహద్దుల్లో కొనసాగుతున్న దాడుల నేపథ్యంలో ఈ అంశాన్ని చర్చించడానికి ఇరుపక్షాల చర్చల ప్రతినిధులు అంగీకరించినట్లు తెలుస్తుంది. ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహ్మద్ బాఘేర్ గాలిబాఫ్ నేతృత్వంలోని ఈ బృందంలో విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీతో పాటు సెంట్రల్ బ్యాంక్, చమురు శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు.

యూఎస్ వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ నేతృత్వంలోని ఈ బృందంలో సీనియర్ ప్రతినిధులు జారెడ్ కుష్నర్, స్టీవ్ విట్‌కాఫ్ ఉన్నారు. స్విట్జర్లాండ్ బయలుదేరే ముందు వాన్స్ మాట్లాడుతూ.. ఇరాన్, పాకిస్తాన్, ఖతార్ ప్రతినిధులతో అణు సమస్య, లెబనాన్ కాల్పుల విరమణపై పురోగతి సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. పాక్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ కూడా ఈ సాంకేతిక స్థాయి చర్చల్లో పాల్గొనేందుకు స్విట్జర్లాండ్ చేరుకున్నారు.

మరోవైపు, అంతర్జాతీయంగా అత్యంత వ్యూహాత్మకమైన హోర్ముజ్ జలసంధి ( పై నెలకొన్న తీఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ విషయమై స్పందిస్తూ.. రాబోయే 60 రోజుల్లోగా తుది ఒప్పందం కుదరకపోతే, సముద్ర రవాణా మార్గమైన హోర్ముజ్ జలసంధి గుండా వెళ్లే నౌకలపై అమెరికా టోల్ ట్యాక్స్ ( విధిస్తుందని తీవ్రంగా హెచ్చరించారు. దీనికి ప్రతిగా ఇరాన్ స్పందిస్తూ, జలసంధిలో పరిస్థితులు అనేవి కాల్పుల విరమణ కట్టుబాట్లను అమలు చేయడంపైనే ఆధారపడి ఉంటాయని స్పష్టం చేసింది. ప్రస్తుతానికి హోర్ముజ్ జలసంధి ఇరాన్ నియంత్రణలో లేదని, వాణిజ్య నౌకల రాకపోకలు యథాతథంగా సాగుతున్నాయని యూఎస్ సెంట్రల్ కమాండ్ తెలిపింది.ప్ర వివాదం ఈ చర్చలపై ప్రభావం చూపుతోంది. లెబనాన్‌లో ఇజ్రాయెల్ జరుపుతున్న సైనిక చర్యలు కాల్పుల విరమణ ఒప్పందాన్ని పదే పదే ఉల్లంఘించడమేనని, అందుకే తాము హోర్ముజ్ జలసంధిపై నియంత్రణ సాధించామని ఇరాన్ ప్రకటించింది. అయితే అమెరికా ఈ వాదనను పూర్తిగా తోసిపుచ్చింది. ఈ చర్చల ప్రారంభానికి ముందు ఇరాన్ స్పీకర్ గాలిబాఫ్ ' స్పందిస్తూ, గతంలో జరిగిన 'మినాబ్ పాఠశాల ఘటన' బాధితులను స్మరించుకున్నారు. మినాబ్ అమాయక పిల్లలు, ఇరాన్ అమరవీరులు ప్రతి క్షణం తన ప్రతి చర్యను గమనిస్తూనే ఉంటారని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## 'హర్మ్మజ్ జలసంధి'పై అమెరికా టారిఫ్స్!

మొదటిపేజీ తరువాయి..

హామీ ఉంది. ఈ నేపథ్యంలోనే స్వదేశంలో వస్తున్న రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ట్రంప్ ఈ కఠిన నిర్ణయాన్ని ప్రకటించారు.

తాత్కాలిక సంధి కాలం ముగిసిన తర్వాత ఇరాన్ రవాణా రుసుములను వసూలు చేయడానికి అనుమతిస్తారా లేదా అనే దానిపై ప్రాంతీయంగా మరియు స్వదేశంలో పెరుగుతున్న ఆందోళనలను తగ్గించడానికి అధ్యక్షుడు ట్రంప్ క్యాంప్ డేవిడ్ నుండి సోషల్ మీడియా ద్వారా కీలక ప్రకటన చేశారు. ఈ 60 రోజుల వ్యవధిలో లేదా ఆ తర్వాత కూడా అమెరికా నేరుగా వసూలు చేస్తే తప్ప, ఎటువంటి సముద్రపు రుసుములను అనుమతించేది లేదని ట్రంప్ స్పష్టం చేశారు. పశ్చిమ ఆసియాలోని దేశాలకు అమెరికా సైన్యం ఒక "గార్డియన్ ఏంజిల్" (రక్షక దేవుడు) లాగా వ్యవహరిస్తోందని, అందువల్ల తాము విధించే ఫీజులు గత మరియు భవిష్యత్తు కార్యాచరణ ఖర్చులను రికవరీ చేయడానికి, సైన్యం అందించిన సేవలకు చట్టబద్ధమైన ప్రతిఫలమని ఆయన అభివర్ణించారు. ఈ ఊహించని టారిఫ్ హెచ్చరికలు స్విట్జర్లాండ్‌లో సాంకేతిక స్థాయి చర్చలు ప్రారంభమవుతున్న అత్యంత సున్నితమైన సమయంలో వచ్చాయి. సమగ్ర అణు ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి మరియు విస్తృత ప్రాంతీయ వివాదాన్ని పరిష్కరించడానికి జరుగుతున్న ఈ హై-స్టేక్స్ స్విస్ చర్చలలో పాకిస్తాన్, ఖతార్ దేశాలు కీలక మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్నాయి. ఈ దౌత్యపరమైన పురోగతిని కాపాడటానికి అమెరికా వైస్ ప్రెసిడెంట్ జెడి వాన్స్ మరియు ఇరాన్ పార్లమెంటు స్పీకర్ మహ్మద్ బాగెర్ ఖలీబాఫ్‌లతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందాలు ఐరోపాకు చేరుకుంటున్నాయి. అయితే, ఈ తాత్కాలిక ఏర్పాట్ల మనుగడ ఇప్పటికే తీవ్ర నిశిత పరిశీలనను ఎదుర్కొంటోంది. లెబనాన్‌పై ఇటీవల ఇజ్రాయెల్ జరిపిన సైనిక దాడులను ప్రస్తావిస్తూ, వాషింగ్టన్ తన భౌగోళిక రాజకీయ కట్టుబాట్లను స్పష్టంగా ఉల్లంఘించిందని ఇరాన్ అత్యున్నత సంయుక్త సైనిక కమాండ్ ఆరోపించింది. అంతేకాకుండా, హోర్ముజ్ జలసంధి గుండా నౌకల రాకపోకలను నిలిపివేస్తున్నట్లు ఇరాన్ తొలుత ప్రకటించింది. అన్ని రంగాలలో తక్షణమే శత్రుత్వాలను నిలిపివేయాలని ప్రాథమిక ఒప్పందం కోరుతోందని టెహ్రాన్ వాదిస్తోంది. టెహ్రాన్ నుండి వస్తున్న తీవ్రమైన ప్రకటనలను వాషింగ్టన్ పూర్తిగా తిరస్కరించింది. అంతర్జాతీయ షిప్పింగ్ లేన్‌పై ఇరాన్‌కు ఎలాంటి సార్వభౌమాధికారం లేదని కొట్టిపారేసింది. పాశ్చాత్య నౌకాదళాల కఠిన నిఘా నీడలో సముద్ర రవాణా సజావుగా సాగుతుందని యుఎస్ సెంట్రల్ కమాండ్ ధృవీకరించింది. వివాదం రేగిన వెంటనే మిలియన్ల కొద్దీ చమురు బారెళ్లను ప్రపంచ మార్కెట్లకు తీసుకెళ్లే డజన్ల కొద్దీ వాణిజ్య నౌకలు సురక్షితంగా జలసంధిని దాటాయని పేర్కొంది.

## దేశవ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసిన నీట్ యూజీ రీ ఎగ్జామ్

మొదటిపేజీ తరువాయి..

మన దేశంలోని 5,440 కేంద్రాలతో పాటు, విదేశాల్లోని 14 కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహించారు. హిందీ, ఇంగ్లీష్ తోపాటు మొత్తం 13 భాషల్లో ఈ పరీక్ష జరిగిందని ఎన్‌టీఏ పేర్కొంది. దేశవ్యాప్తంగా పలు ప్రభుత్వ సంస్థలు, విద్యాసంస్థలు, సిబ్బంది సమన్వయంతో చేసిన కృషి వల్లే ఈ పరీక్షను విజయవంతంగా నిర్వహించగలిగామని ఎన్‌టీఏ తెలిపింది. ఈ పరీక్షలో 10వేల మందికిపైగా దివ్యాంగులైన అభ్యర్థుల కోసం విస్తృతమైన ఏర్పాట్లు చేశామంది. అలాగే తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఉన్న సుమారు 81 మంది అభ్యర్థుల కోసం ప్రత్యేక నిబంధనలు అమలు చేసినట్లు వెల్లడించింది. వీరిలో రోడ్డు ప్రమాదం నుంచి కోలుకుంటున్న ఒక విద్యార్థి, అలాగే కీమోథెరపీ చికిత్స పొందుతున్న మరొక విద్యార్థి కూడా పరీక్షకు హాజరయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు పేర్కొంది.పరీక్షను పారదర్శకతను పెంచేందుకు, భద్రతను కట్టుదిట్టం చేసేందుకు ఆధార్ ఆధారిత బయోమెట్రిక్, ముఖ గుర్తింపు విధానాన్ని ఉపయోగించారు. పరీక్ష కేంద్రాల వద్ద సీసీటీవీ మానిటరింగ్, సిగ్నల్ జామర్లు, రాష్ట్ర పోలీసుల సహకారంతో రెండు అంచెల తనిఖీలను అమలు చేశారు. సీసీటీవీ విజువల్స్‌ను నిరంతరం పర్యవేక్షించేందుకు ఎన్‌టీఏ ప్రధాన కార్యాలయం, విద్యామంత్రిత్వశాఖ, ఉన్నత విద్యాశాఖ పరిధిలోని 34 కేంద్ర విద్యా సంస్థలు, అలాగే అన్ని రాష్ట్రాలు, జిల్లా కలెక్టరేట్లలో 'కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు' ఏర్పాటు చేశారు. నీట్ పేపర్ లీక్ తర్వాత రీ-ఎగ్జామ్‌ను కేవలం 37 రోజుల వ్యవధిలోనే ప్లాన్ చేసి నిర్వహించారు. ఇందుకోసం దేశవ్యాప్తంగా పోలీసులు, అబ్జర్వర్లు, పరీక్ష సిబ్బందితో కలిపి దాదాపు 7 లక్షల మంది అధికారులను రంగంలోకి దించినట్లు ఏజెన్సీ వెల్లడించింది. దాదాపు 20 లక్షలకు పైగా అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరయ్యారని పేర్కొంది. సాధారణ అభ్యర్థులకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15గంటల వరకు పరీక్ష జరగ్గా దివ్యాంగులకు సాయంత్రం 6.20గంటల వరకు పరీక్ష నిర్వహించామని తెలిపింది.

రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్ సహా 24 జిల్లాల్లో ఏర్పాటు చేసిన నీట్ కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. నాంపల్లిలోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన నీట్ కంట్రోల్ రూమ్‌ను మంత్రి దామోదర రాజనర్సింహ పరిశీలించారు.


## మధ్య ప్రదేశ్ నుంచే రాజకీయాలు చేస్తా

మొదటిపేజీ తరువాయి..

దాఖలు చేసిన నామినేషన్ తిరస్కరణకు గురికావడంపై తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ మరోసారి తీవ్రంగా స్పందించారు. ఈ వ్యవహారంలో బీజేపీ కావాలనే తనపై తప్పుడు ప్రచారం చేస్తోందని ఆమె మండిపడ్డారు. తనపై ప్రస్తుతం ఎలాంటి లీగల్ కేసులు లేవని, చట్టబద్ధంగా తాను అన్ని నిబంధనలను పాటించానని స్పష్టం చేశారు. ఇటీవల మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ స్థానానికి ఆమె వేసిన నామినేషన్‌ను ఎన్నికల సంఘం తిరస్కరించిన విషయం రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపింది. ఒక పాత కేసు అంశాన్ని ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొనలేదనే సాంకేతిక కారణాన్ని చూపుతూ ఈసీ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో మీనాక్షి నటరాజన్ మీడియాతో మాట్లాడుతూ బీజేపీ, ఎన్నికల సంఘంపై సంచలన ఆరోపణలు చేశారు. అధికార బీజేపీ, ఈసీ లాలూచీపడి, కుట్రపూరితంగా తన నామినేషన్‌ను తిరస్కరించాయని ఆమె ధ్వజమెత్తారు. తన రాజ్యసభ సీటు తీవ్రమైన కుట్రతో చోరీకి గురైందన్నారు. బీజేపీ ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా చేస్తున్న కుట్రలను, అక్రమాలను సమాజానికి విడమరిచి చెప్పడానికే తాము ఈ లీగల్ పోరాటాన్ని కొనసాగిస్తున్నామన్నారు. కొందరు ప్రచారం చేస్తున్నట్లు తనకోసం మరొకరితో బలవంతంగా రాజీనామా చేయించి, తెలంగాణ కోటాలో తాను రాజ్యసభ సీటును తీసుకోలేనని చెప్పారు. తాను పుట్టి పెరిగింది, రాజకీయాలు చేసింది మధ్యప్రదేశ్‌లోనే కాబట్టి ఆ రాష్ట్ర ప్రజల తరఫునే తాను రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించాలని కోరుకుంటానని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత శత్రువులే మీనాక్షి నటరాజన్ కేసుల వివరాలను ప్రత్యర్థి పార్టీకి అందించారంటూ వస్తున్న వార్తలను ఆమె తీవ్రంగా ఖండించారు. తన కేసుల సమాచారాన్ని కాంగ్రెస్ నేతలే ప్రత్యర్థులకు ఇచ్చారనే ప్రచారంలో ఎలాంటి నిజం లేదని, అది పచ్చి అబద్ధమని కొట్టిపారేశారు. బీజేపీ తన ఓటమి భయంతోనే ఇటువంటి అసత్య ప్రచారాలకు తెరలేపిందని విమర్శించారు. అఫిడవిట్‌లో చిన్న పొరపాటు జరిగినంత మాత్రాన నామినేషన్ తిరస్కరించాల్సిన అవసరం లేదని.. దీని వెనుక పెద్ద రాజకీయ హస్తం ఉందని ఆరోపించారు. స్క్రూటినీ జరుగుతున్న సమయంలో నిబంధనలకు విరుద్ధంగా బీజేపీ నేతలను నామినేషన్ రూమ్‌లోకి అధికారులు ఎందుకు అనుమతించారని ఆమె ఈసీని నిలదీశారు. కాగా, మీనాక్షి నటరాజన్ గతంలో రాహుల్ గాంధీ కోటరీలో అత్యంత కీలక నేతగా పనిచేశారు. మధ్యప్రదేశ్ మందసౌర్ లోక్‌సభ నియోజకవర్గం నుండి ఎంపీగా కూడా ప్రాతినిధ్యం వహించారు. ప్రస్తుతం ఆమె తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తుండటంతో.. ఈ నామినేషన్ తిరస్కరణ అంశం తెలంగాణ రాజకీయాల్లోనూ హాట్ టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ శ్రేణులు ఈ తిరస్కరణను కేంద్ర ప్రభుత్వ కక్షసాధింపు చర్యగా అభివర్ణిస్తుండగా.. నిబంధనల ప్రకారమే ఈసీ నిర్ణయం తీసుకుందని బీజేపీ వాదిస్తోంది. ఈ నామినేషన్ తిరస్కరణపై న్యాయపరంగా ముందుకు వెళ్లేందుకు కాంగ్రెస్ లీగల్ టీమ్ ఇప్పటికే కసరత్తు చేస్తోంది.

## మెట్రో రెండో దశ నిధుల కోసం ప్రయత్నాలు

మొదటిపేజీ తరువాయి..



వ్యయం రూ.38,595 కోట్లు. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును కేంద్రంతో 50:50 భాగస్వామ్యంలో చేపట్టాలని ఆశిస్తోంది. కేంద్రం సహకరించకపోతే 'నో అబ్జెక్షన్ సర్టిఫికేట్' ద్వారా తామే 100 శాతం ఈక్విటీతో పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో డీపీఆర్ సమర్పించిన ఈ ప్రాజెక్టు త్వరిత అనుమతుల కోసం ఇప్పుడు ఢిల్లీ చర్చలు కీలకంగా మారాయి.

ఫేజ్-1 టేకోవర్ విషయంలో కూడా పెండింగ్ సమస్యలు ఉన్నాయి. ఎల్ అండ్ టీ నుంచి మెట్రోను స్వాధీనం చేసుకోవడానికి రూ.15,000 కోట్ల ప్యాకేజీలో భాగంగా రూ.13,538.53 కోట్ల లోన్ మంజూరు చేసింది. రాష్ట్రం తన వాటా రూ.1,461.47 కోట్లు ఎస్క్రోలో జమ చేసి, ముందస్తు ఫీజు చెల్లించినా నిధుల విడుదల ఆలస్యం అవుతోంది. సీఎం ఈ అంశాలపై స్పష్టమైన చర్చ కోసం అన్ని డాక్యుమెంట్లూ తీసుకొస్తానని తన లేఖలో తెలిపారు. ఈ సమస్యలు త్వరితంగా పరిష్కరించాల్సిన అవసరం హైదరాబాద్ నగర అభివృద్ధికి ఉంది. వంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో మెట్రోతో పాటు ఇతర రైల్వే, అభివృద్ధి అంశాలపై కూడా దృష్టి సారించే అవకాశం ఉంది. హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం కావడంతో మెట్రో విస్తరణ ప్రజల రవాణా అవసరాలను తీర్చడంతో పాటు ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో మెట్రో ప్రారంభమైనా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దాని విస్తరణకు ప్రాధాన్యం ఇస్తోంది. కేంద్ర-రాష్ట్ర సమన్వయం ద్వారా ఈ ప్రాజెక్టులు ముందుకు సాగాలని రేవంత్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో రాజకీయ విమర్శలు కూడా ఉన్నాయి. రేవంత్ ప్రభుత్వం మెట్రో అనుమతులు పొందడంలో ఆలస్యం చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. అయితే, సీఎం ఈ అంశాలను కేంద్రంపై ఒత్తిడి చేసి పరిష్కరించాలని ప్రయత్నిస్తున్నారు. ఢిల్లీలో జరిగే సమావేశాలు ఈ పెండింగ్ సమస్యలకు పరిష్కారం చూపుతాయని ఆశిస్తున్నారు. లోన్ విడుదల, ఫేజ్-2 అనుమతులు త్వరగా వస్తే హైదరాబాద్ మెట్రో భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉంటుంది ఈ పర్యటన తెలంగాణ అభివృద్ధి కోసం ముఖ్యమైనది. సీఎం రేవంత్ రెడ్డి అన్ని డాక్యుమెంట్లతో సిద్ధంగా ఉండి, వాస్తవాలు రికార్డు చేసి సమస్యలు పరిష్కరించాలని భావిస్తున్నారు. హైదరాబాద్ నగరం రవాణా వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుంది. ప్రజలు ఈ అభివృద్ధి పనులను ఆశగా ఎదురుచూస్తున్నారు . మొత్తంమీద, జూన్ 22-23 ఢిల్లీ పర్యటన హైదరాబాద్ మెట్రో భవిష్యత్తుకు మైలురాయి కావాలనే ఆకాంక్ష ఉంది.

## గాంధీ పేరుతో రేవంత్‌రెడ్డి మూసీ విధ్వంసం

మొదటిపేజీ తరువాయి..

పాలన కొనసాగుతున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం శంషాబాద్ జేడీ కన్వెన్షన్‌లో రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. మూసీ పేరుతో కాంగ్రెస్ చేస్తున్న విధ్వంస రాజకీయాలకు బీజేపీ కూడా మద్దతు ఇస్తున్నదని కేటీఆర్ ఆరోపించారు. చోటే భాయ్.. బడే భాయ్ ఇద్దరూ కలిసి మూసీ భూములు కూలగొడుతున్నారని విమర్శించారు. నిజంగానే మోదీకి నిజాయితీ ఉంటే పేదల భూములు లాకోవద్దని, పేదలకు అన్యాయం చేయవద్దని ఎందుకు ప్రశ్నించరు అని నిలదీశారు. ఒకవైపు స్థానికంగా మూసీ ప్రజలను మోసం చేస్తున్నారని స్థానిక బీజేపీ నేతలు ఈటల రాజేందర్, కిషన్‌రెడ్డి మాట్లాడుతుంటే.. కేంద్రంలోని ఉన్న బీజేపీ ప్రభుత్వం మాత్రం ఇండ్లు కూలగొట్టమని అనుమతులు ఇస్తుందని కేటీఆర్ మండిపడ్డారు. రెండున్నరేండ్లు దాటినా ఒక హామీ కూడా నెరవేర్చేందుకు డబ్బులు లేవని చెబుతున్న రేవంత్‌రెడ్డి.. మూసీ కోసం మాత్రం లక్షన్నర కోట్ల ఖర్చు పెట్టేందుకు సిద్ధమవుతున్నారని దుయ్యబట్టారు. కేవలం రాహుల్‌గాంధీకి ప్రతినెలా కమీషన్లు పంపేందుకే రేవంత్‌రెడ్డి ఇన్ని అరాచకాలు చేస్తున్నారని, డబ్బు కట్టలు పంపి రెన్యువల్ చేసుకోకుంటే ముఖ్యమంత్రి పదవి పోతుందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం లేదని కేవలం ఒక మాఫియా రాజ్యం నడుస్తున్నదని కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దండుపాళ్యం ముఠాకు నాయకుడిలా రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తుంటే.. ఆయన ఆధ్వర్యంలో దోచుకో.. దాచుకో అన్నట్టుగా మంత్రులంతా కలిసి స్కామ్‌లు చేస్తున్నారని విమర్శించారు. సామాన్యుల భూములు లాకొని గూండాయిజం చేసే రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కొడుకు గూండాయిజాన్ని ప్రతి ఒకరూ చూశారని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ కనుసన్నల్లోనే శంషాబాద్‌లో 180 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు రాసిచ్చిన విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. రెండున్నరేండ్లుగా హైదరాబాద్‌లో ఒక ఇల్లు కూడా కట్టని కాంగ్రెస్ ప్రభుత్వం.. వేలాది ఇండ్లను కూల్చేందుకు మాత్రం సిద్ధమవుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఉన్న సిటీని వదిలిపెట్టి కేవలం తాను కబ్జా చేసిన వేలాది ఎకరాలను కాపాడుకునేందుకే ఫ్యూచర్ సిటీ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌పై కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అభివృద్ధి పేరుతో పార్టీ మారితే ఈ రెండున్నరేండ్లలో చేసిన ఒక్క అభివృద్ధి పని అయినా చెప్పగలరా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ రాజేంద్రనగర్ ప్రజలకు ద్రోహం చేశాడని విరుచుకుపడ్డారు.

## మా అంతర్గత విషయాల్లో జోక్యం ఎందుకు?

మొదటిపేజీ తరువాయి..

జలాల ఒప్పందం అంశాల్లో భారత్‌ను టార్గెట్ చేసి ఇండియా ప్రతినిధి నుంచి మొట్టికాయలు తిన్న పాకిస్థాన్ మరోసారి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసింది. అయితే, భారత విదేశాంగ శాఖ అదే స్థాయిలో సమాధానమిచ్చింది. ఇండియా అంతర్గత వ్యవహారాలపై పాక్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ చేసిన వ్యాఖ్యలపై విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) తీవ్రస్థాయిలో స్పందించింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ అధికారిక ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఒక ప్రకటనను విడుదల చేశారు. భారత్ సార్వభౌమాధికారానికి సంబంధించిన అంశాలపై పాక్ అనవసరంగా జోక్యం చేసుకుంటే సహించేది లేదని తేల్చి రణధీర్ జైస్వాల్ చెప్పారు. పాకిస్థాన్ అధ్యక్షుడు చేసిన సత్యదూరమైన భారత్ నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తోందన్నారు. భారత అంతర్గత వ్యవహారాలపై మాట్లాడానికి ఆయనకు ఎలాంటి హక్కు లేదన్నారు. దేశంలో ముస్లిం మతపరమైన స్థలాలకు, చారిత్రక కట్టడాలకు ముప్పు పొంచి ఉందంటూ జర్దారీ చేసిన ఆరోపణలను తప్పుబట్టారు. ఈ వ్యాఖ్యలు హాస్యాస్పదంగా, అనాలోచితంగా ఉన్నాయని పేర్కొంది. అంతేకాదు, భారత్ అంతర్గత విషయాలపై మాట్లాడే నైతిక అర్హత దాయాదికి లేదని ఖరాఖండిగా చెప్పారు. పాకిస్థాన్‌పై మైనార్టీలపై జరుగుతున్న దాడులపై రణధీర్ జైస్వాల్ ప్రశ్నించారు. సొంత దేశంలో మానవ హక్కులను కాలరాస్తూ, మైనారిటీలను అణచివేస్తున్న పాకిస్తాన్ భారత్‌కు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందని పేర్కొంది. పొరుగుదేశంలో దశాబ్దాలుగా హిందువులు, సిక్కులు, క్రైస్తవులు, ఇతర మైనారిటీ వర్గాలను లక్ష్యంగా చేసుకుని, వారిపై దాడులు చేస్తూ, వేధింపులకు గురిచేస్తున్న విషయం ప్రపంచానికి బాగా తెలుసు అని స్పష్టం చేసింది. అంతేకాకుండా, పాక్ అధ్యక్షుడి వ్యాఖ్యల వెనుక ఉన్న అసలు ఉద్దేశాన్ని కూడా భారత్ ప్రస్తావించింది. భారత్‌పై అంతర్జాతీయంగా బురదజల్లడానికి, పాకిస్థాన్ అనుసరిస్తున్న విద్వేషపూరిత విధానాలకు ఈ వ్యాఖ్యలు పరాకాష్ట అని విదేశాంగ శాఖ పేర్కొంది.'పాకిస్థాన్ అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలను భారత్ నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తోంది. భారత అంతర్గత విషయాలపై వ్యాఖ్యానించడానికి ఆయనకు ఎలాంటి హక్కు లేదు. సొంత దేశంలోనే మానవ హక్కుల విషయంలో పాకిస్థాన్‌కు ఉన్న రికార్డును బట్టి చూస్తే, ఈ వ్యాఖ్యలు మరీ హాస్యాస్పదంగా ఉన్నాయి. దీనిపై ప్రపంచవ్యాప్తంగా విమర్శలు ఉన్నాయి. వివిధ మతాలకు చెందిన మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని, వారిని వేధింపులకు గురిచేస్తున్న పాకిస్థాన్ చరిత్ర అందరికీ తెలిసిందే' అని రణధీర్ అన్నారు. పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ తన అధికారిక సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వేదికగా భారత్‌కు వ్యతిరేకంగా తీవ్రమైన ఆరోపణలు చేశారు. యూపీలోని వారణాసిలో సుమారు 1,000 సంవత్సరాల నాటి 'మస్జిద్ గంజ్ షహీదా' కూల్చివేతకు ముప్పు పొంచి ఉందని అందులో పేర్కొన్నారు. ఇటువంటి చర్యలను తక్షణమే నిలిపివేయాలని ఆయన భారత్‌ను కోరారు, లేనిపక్షంలో ఇవి భారత్ విచ్ఛిన్నానికి, దేశంలో అశాంతికి దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇలాంటి చర్యలను వెంటనే అడ్డుకోవాలని, మైనారిటీల హక్కులు, ఉమ్మడి సాంస్కృతిక వారసత్వాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ వేదికలపై భారత్‌కు వ్యతిరేకంగా దుష్ప్రచారం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న పాకిస్థాన్, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి చర్చల సందర్భంగా జమ్ముకశ్మీర్, భారత్‌లోని మైనారిటీల పరిస్థితిని ప్రస్తావిస్తూ ఆరోపణలు చేసింది. పాక్ వ్యాఖ్యలను భారతదేశం తీవ్రంగా ఖండించింది. ఉగ్రవాదానికి అడ్డాగా మారిన పాకిస్థాన్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌కు నీతులు చెప్పడం హాస్యాస్పదమని భారత్ ఎండగట్టింది.

## ఇళ్ల స్థలాల కోసం వామపక్షాల సమర శంఖం

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించనున్నారు. అలాగే జూలై 1న కలెక్టరేట్ల ముట్టడి, జూలై 6న ఇందిరాపార్కు వద్ద ధర్నా చేపట్టి, సేకరించిన దరఖాస్తులను నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమర్పించనున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రకటించారు. తెలంగాణలోని నిరుపేదలకు ఇళ్లు, నివాస స్థలాల హక్కులను సాధించడమే పరమావధిగా వామపక్ష పార్టీలు మరో చారిత్రాత్మక పోరాటానికి సిద్ధమయ్యాయి. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ఊపేసిన విద్యుత్ ఉద్యమం తరహాలోనే.. ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో ఇళ్ల స్థలాల కోసం పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని నిర్మించనున్నట్లు వామపక్ష నేతలు స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూం భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం యాదవ్‌తో కలిసి ఈ ఉద్యమ కార్యాచరణను ప్రకటించారు. హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం, గోపాల్‌పూర్‌లలో నిరుపేదలు వేసుకున్న గుడిసెలను అధికారులు, పోలీసులు అమానవీయంగా తొలగించడాన్ని వామపక్ష నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ ప్రాంతాల్లో దశాబ్దాలుగా ఇళ్లు లేక ఆశ్రయం పొందుతున్న పేదలకు తక్షణమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌ను బలంగా వినిపించేందుకు ఈ నెల 27వ తేదీన హనుమకొండ నగరంలో దాదాపు 10 వేల మంది నిరుపేదలతో కలిసి భారీ నిరసన ప్రదర్శనను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రదర్శన ద్వారా ప్రభుత్వానికి పేదల ఆగ్రహాన్ని రుచి చూపిస్తామని హెచ్చరించారు. జూలై 1వ తేదీన రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలు, కలెక్టర్ కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున ముట్టడి, నిరసన ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన నిరుపేదలందరి నుండి ఇళ్ల స్థలాల దరఖాస్తులను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపడతామన్నారు. ఆ విధంగా సేకరించిన వేలాది దరఖాస్తులతో జూలై 6వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద భారీ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా కలిసి ఈ దరఖాస్తులను నేరుగా అందజేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి స్పందన, ఇచ్చే హామీల ఆధారంగానే తమ తదుపరి ఉద్యమ కార్యాచరణ ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు.

## ఆదివాసి బిడ్డలకు భీమా కుసుమ్ పూర్ గ్రామంలో లేబర్ ఇన్సూరెన్స్



**ఖానాపూర్ జూన్ 21 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని గిరిజన ఆదివాసి బిడ్డలకు అనర్థాలు జరగకుండా ముందస్తుగా కార్మిక భీమా, లేబర్ ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేస్తున్నారు ఈ సందర్భంగా నిర్మల్ కు చెందిన ప్రముఖ డాక్టర్ రమేష్ రెడ్డి ఆర్థిక సాయంతో గతంలో ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ తో పాటు పలు గ్రామాల్లో సొంత ఖర్చులతో ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రారంభించిన అక్కడి సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి స్ఫూర్తి మేరకు పూర్తిస్థాయిలో ఆదివాసి గిరిజన బిడ్డలకు ఈ బీమా వర్తింపజేయాలను ఉద్దేశంతో మండలంలోని కోలం గూడా ఎస్టి గ్రామపంచాయతీలో గల మూడు గ్రామాల్లోని ప్రజలకు ఆదివారం ఇన్సూరెన్స్ అధికారులతో సర్పంచ్ అర్జున్ ఆధ్వర్యంలో కుసుంపూర్ గ్రామం వెళ్లి బీమా చేయించారు గ్రామపంచాయతీ పరిధిలోని మూడు గ్రామాల్లో సుమారు 200పై చిలుకు ప్రజలు ఉన్నారని వీరందరికీ కార్మిక ఇన్సూరెన్స్ ద్వారా లబ్ధి కలిగేందుకు డాక్టర్ రమేష్ రెడ్డి పూనుకున్నారని సర్పంచ్ అర్జున్ తెలిపారు ఈ కార్యక్రమంలో పాత ఎల్లాపూర్ సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి కొత్తపేట సర్పంచ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు ఆదివారం కుసుంపూర్ గ్రామాన్ని ముగించుకొని తదుపరి మిగతా గ్రామాల్లో ఇలాగే కొనసాగిస్తామని తెలిపారు ఇన్సూరెన్స్ పథకం అమలుపట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## యోగా దినోత్సవం సందర్భంగా వాకర్స్ గ్రూప్ చే పారిశుద్ధ సిబ్బందికి రైన్ కోట్ల పంపిణీ



**ఖానాపూర్ జూన్ 21 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ యోగ దినోత్సవ సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ వాకర్స్ గ్రూప్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ పార్కులో ఆదివారం ఉదయం రైన్ కోట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వాసవి క్లబ్ వాకర్స్ గ్రూప్ ఆధ్వర్యంలో యోగ సమావేశం జరిగింది యోగ వల్ల మానవ శరీరం పూర్తి ఆరోగ్యంగా కలిసి వస్తుందని ప్రతిరోజు ఎలాంటి ఆర్థిక ఖర్చు లేకుండా అరగంట పాటు యోగా చేసుకోవాలని తద్వారా అందరూ ఆరోగ్యంగా ఉండా లని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వాసవి క్లబ్ నాయకులు వాకర్స్ క్లబ్ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ మహాజన్ జితేందర్ వై భీమ్రావు తూమ్ చరణ్ బండారి రాజా కిషన్ మధుకర్ ప్రకాష్ సురేష్ రాజేశ్వర్ కొమురయ్య ఊషన్న పరిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలి

- యోగాతో ఒత్తిడికి ఉపశమనం.. ఆరోగ్యానికి భరోసా
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**మంచిర్యాల, 21, జూన్ (ప్రజాజ్యోతి):** నేటి జీవన విధానంలో మనిషి అనేక రకాల ఒత్తిళ్లకు గురవుతున్నాడని, యోగా ద్వారా వాటి నుంచి ఉపశమనం పొందవచ్చని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో పోలీస్ పరేడ్ మైదానంలో యోగా దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ అధికారులు, పోలీస్ సిబ్బందికి యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ, యోగా అనేది కేవలం ఒక రోజు నిర్వహించే కార్యక్రమం కాదని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాల్సిన ఆరోగ్య సాధనమని పేర్కొన్నారు. యోగా చేయడానికి ప్రత్యేక పరికరాలు లేదా ఇతరుల సహకారం అవసరం లేదని, వ్యక్తిగత నిబద్ధత, సంకల్పం ఉంటే సరిపోతుందని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, మంచి ఆరోగ్యం మనిషికి అత్యంత విలువైన ఆస్తి అని ఆయన పేర్కొన్నారు. జీవితంలో ఎంతటి ఉన్నత స్థానాలు సాధించినా, ఎంతటి సంపద సంపాదించినా వాటిని ఆనందించేందుకు ఆరోగ్యవంతమైన శరీరం అవసరమని తెలిపారు. అందుకే ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ యోగా సాధన చేయడంతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహచరులను కూడా యోగా చేయడానికి ప్రోత్సహించాలని సూచించారు. పోలీస్ సిబ్బంది సాధారణంగా శారీరక దృఢత్వానికి అధిక ప్రాధాన్యత ఇస్తారని, కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న యువ పోలీస్ సిబ్బందిని అభినందించారు. యువత తమ శారీరక, మానసిక ఆరోగ్యంపై మరింత శ్రద్ధ చూపాలని, ప్రస్తుతం ఉన్న ఫిట్‌నెస్ స్థాయిని భవిష్యత్తులో కూడా కొనసాగించా లని సూచించారు. యోగాను కేవలం యోగా దినోత్సవానికే పరిమితం చేయకుండా నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని, ప్రతి పదిహేను రోజులకు ఒకసారి శాఖల స్థాయిలో యోగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి సిబ్బందిలో అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు. యోగాతో ప్రశాంతమైన మనస్సు, ఆరోగ్యవంతమైన శరీరం లభిస్తాయని, మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి యోగా ఉత్తమ సాధనమని ఆయన పేర్కొన్నారు. నిత్య యోగా సాధన ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండవచ్చని తెలిపారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు చెందిన యోగా శిక్షకుల ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్‌తో పాటు అధికారులు, సిబ్బంది యోగా ఆసనాలను అభ్యసించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అఫ్జలోద్దీన్, రామగుండం సీఐ కృష్ణకు మార్, ఆర్ఐలు దామోదర్, మల్లేశం, శేఖర్, రమేష్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ యోగా శిక్షకులు రాధిక తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

### కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ, జూన్ 21 (ప్రజా జ్యోతి) :** బోథ్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని గుత్పల గ్రామానికి చెందిన దాదాపు 60 మంది పెద్దలు, యువకులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా పార్టీలో చేరిన ముఖ్యులు మాట్లాడుతూ... తెలంగాణ భవిష్యత్తు ఒక్క బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని నమ్మి తాము పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. తమ ప్రాంత ఎమ్మెల్యే అనిల్ అన్న అండతో గుత్పల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటామని వారు ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అద్భుత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రజలు తిరిగి బీఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతున్నారని అన్నారు. పార్టీ కార్యకర్తలే బీఆర్ఎస్‌కు అసలైన బలమని, ప్రజల సమస్యల పరిష్కారానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం అందరం సమిష్టిగా పనిచేస్తూ ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీ నమ్ముకుని వచ్చిన ప్రతి ఒక్కరికీ సముచిత గుర్తింపు, ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు.



ఉడుగుల సురేష్, బట్టు నర్సయ్య, ఒడ్డెపల్లి సురేష్, దావుల ఆడేళ్ళు, ఉడుగుల పెద్ద గంగయ్య, కొండ గంగయ్య, బోగి మల్లయ్య, దశకంటి రాములు, దావుల శివయ్య, సుధీర్, శ్రీకాంత్, సతీష్, నవీన్, ప్రవీణ్, నగేష్, సంజు, లక్ష్మణ్, భీంరావ్, భాస్కర్, సాగర్, కృష్ణ, సంతోష్, రాజు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, సోమేశ్, రాథోడ్ సురేందర్, సుజీల్, సాబ్లే సంతోష్, బాబులాల్, కైలాష్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన వారికి ఘన సన్మానం

- సిర్పూర్ (టి)లో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ తోపాటు
- నూతనంగా బాధ్యతలు.చేపట్టిన సిర్పూర్ (టి) ఎంపీడీఓ కోటప్రసాద్ కు శాలువా తో ఘనంగా సన్మానిం చిన సత్కరించిన
- సిర్పూర్(టి) మండల పంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు,ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు

**సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి జూన్ 20, ప్రజాజ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్(టి) మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ చింతల మానేపల్లి మండలానికి బదిలీపై వెళ్తున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. సత్యనారాయణ తోపాటు సిర్పూర్(టి) కు బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ కోట ప్రసాద్‌కు సిర్పూర్ (టి)మండల పంచాయతీ సెక్రటరీలు సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు, నాయకులు కార్యాలయాల సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించా రు.సర్పంచులు మాట్లాడుతూ.. ప్రతి అధికారికి బదిలీ సహజమని అన్నారు. ఎక్కడ ఉన్నా పారదర్శ కతతో జవాబుదారితనంతో విధులు నిర్వహించా లని కాంక్షించారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి నిస్వార్థంగా సేవలు అందించాలని కాంక్షించారు. ప్రభుత్వ కార్యాలయల్లో అధికారులు సమయం పాలన పాటించాలని సూచించారు. సిర్పూర్ (టి) నుండి ఇంతలా మానేపల్లికి బదిలీ బదిలీ



అయి బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ పి సత్యనారాయణకు, చింతల మానేపల్లి పంచాయతీ కార్యదర్శులు సన్మానించారు. సిర్పూర్ (టి)మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోట ప్రసాద్ కౌటాల మండలం ఎంపీడీఓ గా పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ జెడ్పిసిఈఓ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత సిర్పూర్(టి) ఎంపీడీఓ సత్యనారాయణ డిప్యూటేషన్ క్యాన్సల్ చేస్తూ రెగ్యులర్ పోస్టింగ్ ఉన్న చింతల మానేపల్లి మండలఎంపీడీవోగా బాధ్యతలు అప్పగిం చారు. సిర్పూర్(టి) లో డిప్యూటేషన్ పై వచ్చి ఎంపీడీఓ గా విధులు నిర్వహిస్తున్న పదవి కాలంలో సహకరించిన అధికారులకు ప్రజా ప్రతినిధులకు,నాయకులకు, సర్పంచ్ లకు, ఉప సర్పంచ్ లకు,వార్డ్ మెంబర్లకు, ఉపాధి హామీ సిబ్బందికి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బందికి, జర్నలిస్టులకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపిన చింతల మానేపల్లి మండల ఎంపీడీఓ,పి. సత్యనారాయణ.

# మెడికల్ కాలేజీ విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తా

### - ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

**మంచిర్యాల, 21, జూన్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల నియోజకవర్గ పరిధిలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధి గుడిపేటలో నూతనంగా ప్రారంభమైన మెడికల్ కాలేజీని మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజీ విద్యార్థులతో ఎమ్మెల్యే ప్రత్యేకంగా సమావేశమై వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని, ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచిస్తూ వారికి భరోసా కల్పించారు. అంతకుముందు కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్లా సత్యనారాయణ, కార్పొరేటర్లు, నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## యోగాతోనే మానసిక ఉల్లాసం - బీజేపీ గర్మిళ్ల జోన్ అధ్యక్షులు రాజ్‌కుమార్





**మంచిర్యాల, 21, జూన్ (ప్రజాజ్యోతి) :** అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ గర్మిళ్ల జోన్ అధ్యక్షులు అమిరిశెట్టి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం మంచిర్యాల పట్టణంలోని కాలేజీ రోడ్డులో గల డిగ్రీ కళాశాల మైదానంలో యోగ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, మానసిక ప్రశాంతతతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి, ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని సూచించారు.

నిత్యం యోగా సాధన చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని తెలిపారు. యోగా మనిషిలో సానుకూల దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు జీవన నాణ్యతను మెరుగుపరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కస్తూరి నాగరాజు, బీజేపీ నాయకులు, యోగా గురువులు, యోగా సాధకులు, ప్రముఖులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

# సామాజిక తెలంగాణ సాధన కోసం మరో ఉద్యమం అవసరం

### - గజెల్లి వెంకటయ్య - ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ 15వ వర్ధంతి

**మంచిర్యాల, 21, జూన్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, బీసీ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన తెలంగాణ జాతి పిత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 15వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముందు జయశంకర్ సార్ చిత్రపటానికి పలువురు ఉద్యమ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, బీసీ సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం విద్యార్థుల ఆత్మబలిదానాల పునాదులపై ఏర్పడిందని పేర్కొన్నారు. అయితే రాష్ట్ర ఏర్పాటుతో కేవలం భౌగోళిక తెలంగాణ మాత్రమే సాధ్యమైందని, సామాజిక తెలంగాణ లక్ష్యం ఇంకా పూర్తిస్థాయిలో నెరవేరలేదని అన్నారు. రాష్ట్రంలో మెజారిటీ వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు రాజ్యాధికారం ఇంకా అందని ద్రాక్షగానే మిగిలిందని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, అస్తిత్వం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసమే ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని, అయితే ఇప్పటికీ రాజకీయ, ఆర్థిక ఆధిపత్య ధోరణులు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ అమరవీరుల ఆశయాలను నెరవేర్చాలంటే సామాజిక తెలంగాణ సాధన కోసం మరో ఉద్యమం అవసరమని పిలుపునిచ్చారు. అలాగే 2023



ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని, ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాల కల్పన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, రూ.50 వేల పెన్షన్, ఉచిత రవాణా సౌకర్యాలు, గుర్తింపు కార్డులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పుదారి నర్సయ్య, నాయకులు సత్యనారాయణ, రాంరెడ్డి, రాజేశం, చందు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం "జై తెలంగాణ", "తెలంగాణ అమరవీరులకు జోహార్లు", "సామాజిక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడుదాం" అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.

## ఆదర్శలో అంతర్జాతీయ యోగ దినోత్సవం

ప్రిన్సిపాల్ ఎత్రాజ్ రాజు




**కుంటాల జూన్ 21( ప్రజాజ్యోతి) :** మండల కేంద్రమైన కుంటాలలో స్థానిక పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, విద్యార్థులు అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగ ఆసనాలు నిర్వహించరు ఈ సందర్భంగా విద్యార్థులకు యోగబ్యాసం పట్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి వివరించారు రోజు యోగా చేయడం వలన ఒత్తిళ్లు తక్కువై ఆరోగ్యం మెరుగుపడుతుందని మానవ శరీరంలో ప్రతిరోజు యోగ వలన చక్కటి మార్పులు వస్తాయని ఆలోచన శక్తి చురుగ్గా పనిచేస్తూ మంచి విజయాలు పొందే దిశగా ఉపయోగపడుతుందని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎత్రాజ్ రాజు, కుంటాల గ్రామ కార్యదర్శి రాజాబాపు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్తులు యోగ టీచర్లు పాల్గొన్నారు.

## ఘనంగా తాత ఆయీా పండగ



**సోనాల, జూన్ 21 (ప్రజాజ్యోతి) :** సోనాల మండలకేంద్రంలో తాత ఆయీా ఆలయం వద్ద శాలివాహన సంఘం సభ్యులు, మహిళలు బోనాలను సమర్పించారు. మేక పోతులను భళి ఇచ్చారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రకృతి విపత్తుల నుండి పంటలను పాడి పశువులను కాపాడాలని, ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. అడవి జంతువుల నుండి పంటలను కాపాడాలని ఊరి పొలిమేరలో ఉన్న తాతఆయీా దేవుళ్ళకు పూజలు నిర్వహించారు.

## బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం



**సోన్, జూన్ 21,(ప్రజా జ్యోతి):** మండలం కేంద్రంలోని ఆదివారం రోజున బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు యోగ ఆసనాలు వేశారు. సోన్ మండల బిజెపి అధ్యక్షులు మారా గంగారెడ్డి మాట్లాడుతూ భారతీయ సనాతన ధర్మంలో యోగాకు ఎంతో విశిష్టత ఉందని, అన్ని రోగాలకు నివారణతో పాటు మానసిక ప్రశాంతతకు యోగా ఆసనాలు అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పలువురు పాల్గొన్నారు.

## గ్రామ దేవతలకు ఘనంగా ప్రత్యేక పూజలు



**సోన్, జూన్ 21,(ప్రజా జ్యోతి) :** మండలంలోని న్యూ వెల్మల్, కద్తాల్, మాదాపూర్, పాక్ పట్ల గ్రామాలలో ఆదివారం రోజున భక్తులు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు గోదావరి నది తీరాన నుండి పవిత్రమైన గంగా జలాలను బాజా భజంత్రీలు నడుమ మంగళ హారతులతో ఊరేగింపుగా గ్రామ దేవతలకు గోదావరి జలలతో అభిషేకం నిర్వహించారు. ప్రజలు సుఖ సంతోషాలతో, సకాలంలో వర్షాలు పడి, పాడి పంటలు సమృద్ధిగా చెంది రైతులు సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, వీడిసి మెంబర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ గారి వర్ధంతి



**సోన్, జూన్ 21(ప్రజా జ్యోతి) :** మండలంలోని న్యూ వెల్మల్ గ్రామంలో సర్పంచ్ రాచకొండ సాగర్ ప్రొఫెసర్ జయశంకర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాచకొండ సాగర్ మాట్లాడుతూ పుట్టుక నీది చావు నీది బతుకంతా తెలంగాణది అని నినాదించి తన జీవితాన్ని తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం అంకితం చేసిన మహనీయుడు తెలంగాణ సిద్ధాంతకర్త మన అందరి ఆరాధ్య దైవం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ వారి వర్ధంతి, ఆయన 1934లో ఆగస్టు 6న హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేటలో జన్మించిన జయశంకర్ సార్ 1952లో తొలిసారిగా ప్రత్యేక తెలంగాణ ఉద్యమం గలాన్ని ఎత్తారు. ఆయన తన జీవితాంతం ఒక ప్రొఫెసర్‌గా, విద్యావేత్తగా ఎన్నో ఉన్నత చదువులు అలంకరించినప్పటికీ వాటిని కాదని తెలంగాణ ప్రజల హక్కుల కోసం తన కలం గళం వినిపించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను మన ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మేధావి జయశంకర్ సార్, నీళ్లు నిధులు నియామ కాలలో జరుగుతున్న దోపిడీని వివక్షను శాస్త్రీయంగా విశ్లేషించి ప్రజలకు అర్థమయ్యేలా చెప్పారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ జన సభ ద్వారా ఉద్యమ భావజాలాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్లారు. బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వామ్యం కావడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

## రుకన్నపల్లిలో మెగా రక్తదాన శిబిరం - 30 యూనిట్ల రక్తం సేకరణ

- యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

వనపర్తి, జూన్ 20 (ప్రజాజ్యోతి): ఖిల్లా గణపురం మండలం రుకన్నపల్లి గ్రామంలో వాల్మీకి బోయ యువజన సంఘం ఆధ్వర్యంలో, యువశక్తి ఫౌండేషన్ సహకారంతో శనివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వాల్మీకి చైర్మన్ గట్టు తిమప్ప, వైస్ చైర్మన్ నాగేష్, ఎస్సై వెంకటేష్



ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గట్టు తిమప్ప మాట్లాడుతూ రక్తదానం మహాదానం అని, ప్రతి రోజు అనేక మంది రక్తం కోసం ఎదురుచూస్తుంటారని అన్నారు. సమాజానికి ఉపయోగపడే ఇటువంటి సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన రుకన్నపల్లి వాల్మీకి బోయ యువజన సంఘాన్ని అభినందించారు. ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చని చెప్పారు. యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షుడు కాగితాల మధు మాట్లాడుతూ అన్ని దానాల్లో రక్తదానం గొప్పదని, ఆరోగ్యవంతులైన యువతీ యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని సూచించారు. కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించిన కుర్మయ్యను ప్రత్యేకంగా అభినందించారు. శిబిరంలో సేకరించిన 30 యూనిట్ల రక్తాన్ని వనపర్తి ప్రభుత్వ రక్తనిధికి తరలించారు. కార్యక్రమంలో సర్పంచ్ కేతావత్ నరేష్, వాల్మీకి సంఘం అధ్యక్షుడు కుమార్, యువశక్తి ఫౌండేషన్ సభ్యులు, వాల్మీకి యువత, గ్రామస్తులు, వనపర్తి ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మనిషికి యోగాసనాలు తప్పనిసరి

- అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు

నాగర్ కర్నూల్ జూన్ 21( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) సమాజంలో ప్రతి మనిషికి యోగాసనాలు తప్పనిసరి అని వాకర్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని అదివారం అచ్చంపేటలోని ఎన్టీఆర్ స్టేడియంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలను





ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగ సాధకులు వేణుగోపాల్, పోల శ్రీనివాసులు సామూహిక యోగాసనాలు నిర్వహించి యోగా ప్రాముఖ్యతను వివరించారు.

అనంతరం ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్, వాకర్స్ అసోసియేషన్ ఫౌండర్ చందునాయక్, రుప్లనాయక్, బషీర్, గుజ్జరి నరసింహ, గణపతి, రమేష్, ప్రకాష్, సాయిరాం, నిరంజన్, జైపాల్ రెడ్డి, డాక్టర్ లింగాచారి, మాధవాచారి, బసవయ్య, శ్రీనివాసచారి, పరమేశ్వర్, బిచ్చనాయక్, సత్యం, హుస్సేన్, శ్రీనివాస్, సుమిత్ర, కిషన్, లక్ష్మణ్, హనుమ తదితరులు పాల్గొన్నారు.

## 48 గంటల్లోనే చోరీకి గురైన బొలెరో వాహనం స్వాధీనం-నిందితుల కోసం గాలింపు ముమ్మరం

వడ్డేపల్లి జూన్ 21(ప్రజా జ్యోతి): శాంతినగర్ పట్టణంలో చోరీకి గురైన బొలెరో వాహనాన్ని పోలీసులు కేవలం 48 గంటల్లోనే గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనకు సంబంధించి నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.పోలీసుల వివరాల ప్రకారం,జూన్ 19,2026న తెల్లవారుజామున శాంతినగర్ పట్టణంలోని మంజుల చికెన్ షాప్ సమీపంలో నిలిపి ఉంచిన బొలెరో వాహనాన్ని గుర్తుతెలియని దుండగులు అపహరించారు.బాధితుడి ఫిర్యాదు మేరకు శాంతినగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.దర్యాప్తులో భాగంగా సాంకేతిక ఆధారాలను సేకరిస్తూ గాలింపు చేపట్టిన




పోలీసులు,ఆదివారం ఉదయం కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు జిల్లా పరిధిలోని బాగల్‌కోట్ ప్రధాన రహదారిపై అనుమానాస్పదంగా నిలిపి ఉంచిన వాహనాన్ని గుర్తించారు.వాహనం వివరాలను పరిశీలించగా అది శాంతినగర్‌లో చోరీకి గురైన బొలెరోగా నిర్ధారణ అయింది.వెంటనే వాహనాన్ని స్వాధీనం చేసుకుని శాంతినగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా శాంతినగర్ ఎస్ఐ మాట్లాడుతూ,"చోరీకి గురైన బొలెరో వాహనాన్ని రికవరీ చేశాం.అయితే నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్నారు.వారి ఆచూకీ కోసం సాంకేతిక ఆధారాలతో పాటు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి గాలింపు చర్యలు ముమ్మరం చేశాం.త్వరలోనే వారిని అరెస్టు చేస్తాం"అని తెలిపారు. ప్రజలు తమ వాహనాల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని,జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థ, స్టీరింగ్ లాక్ వంటి భద్రతా పరికరాలను తప్పనిసరిగా వినియోగించాలని పోలీసులు సూచించారు.స్వాధీనం చేసుకున్న వాహనాన్ని చట్టపరమైన ప్రక్రియ పూర్తయిన అనంతరం బాధితుడికి అప్పగిస్తామని తెలిపారు.

## జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- తెలంగాణ ఉద్యమకారుల పిలుపు

వనపర్తి, జూన్ 21 (ప్రజాజ్యోతి): తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమకారుడు ప్రొఫెసర్ కోతపల్లి జయశంకర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన వర్ధంతి సందర్భంగా మెడికల్ కళాశాల సమీపంలో ఏర్పాటు చేసిన జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జయశంకర్ సార్ ఆశయాలైన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, నీళ్లు–నిధుల విషయంలో కొంత మేరకు లక్ష్యాలు నెరవేరినా, ఉద్యోగ నియామకాల విషయంలో మాత్రం ఆశించిన పురోగతి కనిపించడం లేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి దాదాపు పదమూడు సంవత్సరాలు గడిచినా నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల ఇంకా సాకారం కాలేదని పేర్కొన్నారు. తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన జయశంకర్ సార్ ఉద్యమంలో ఎన్నో ఒత్తిళ్లు, ప్రలోభాలు ఎదురైనా వెనుదిరగలేదని కొనియాడారు. విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు సామాజిక చైతన్యాన్ని కల్పించిన మహనీయుడిగా ఆయనను గుర్తు చేసుకున్నారు. ఆయన స్ఫూర్తితో రాష్ట్ర, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో నిస్వార్థంగా



పోరాడిన ఉద్యమకారులను గత ప్రభుత్వం విస్మరించిందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ఉద్యమకారులను గుర్తించి తగిన గౌరవం కల్పించాలని కోరారు. కమిటీల పేరుతో కాలయాపన కాకుండా పారదర్శక విధానంలో ఉద్యమకారులను గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ పాషా, యాదగిరి, సత్యం సాగర్, రమేష్, లతీఫ్, యోగానంద రెడ్డి, తిరుపతయ్య యాదవ్, నిరంజన్ వలి, రాము, ఆనంద్ శర్మ, రామాంజనేయులు, బండలయ్య, గువ్వల చెన్నయ్య, చీర్ల జనార్ధన్, టప్ప మురళి, కిరణ్ కుమార్, షఫీ, గోపాలకృష్ణ, మురళి, రతన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్య జీవితంలో యోగా భాగం చేసుకోవాలి: కలెక్టర్ ఆదర్శ్ సురభి

- వనపర్తిలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం – నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ

వనపర్తి ప్రతినిధి, జూన్ 21 (ప్రజాజ్యోతి): యోగాతో శారీరక, మానసిక దృఢత్వం



సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగా సాధనను అలవాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం వనపర్తి జిల్లా మర్రికుంటలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల మైదానంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం యోగా శిక్షకురాలు సుగుణ విద్యార్థులు, అధికారులతో కలిసి సుమారు 40 నిమిషాల పాటు యోగా సాధన చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగాకు అంతర్జాతీయ గుర్తింపు రావడం దేశానికి గర్వకారణమన్నారు. యోగా ఒక్కరోజు నిర్వహించి మానేసే కార్యక్రమం కాదని, ప్రతి ఒక్కరూ యోగా లేదా ఇతర శారీరక వ్యాయామాలను తమ దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణకు యోగా కీలకమని, ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులను కలెక్టర్ అభినందించారు.నషా ముక్త్ భారత్‌కు ప్రతిజ్ఞ కార్యక్రమంలో భాగంగా "నషా ముక్త్ భారత్ అభియాన్" కింద మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా విద్యార్థులు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో ఉమాదేవి, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, డీఎస్పీ గిరి ప్రసాద్, ఆయుష్ శాఖ అధికారులు వసుంధర, విశ్వశాంతి ప్రతినిధులు, గిరిజన పాఠశాల ప్రిన్సిపాల్ సరస్వతి, ఇతర అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగతో సంపూర్ణ ఆరోగ్యం: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS

- యోగా వల్ల మానసిక, శారీరక ప్రశాంతత లభిస్తుంది.
- యోగ సాధనతో – వృత్తిలో వచ్చే ఒత్తిడిని తగ్గిస్తుంది
- కొండారెడ్డిపల్లి చెరువు వద్ద సిబ్బందితో కలిసి యోగా చేసిన జిల్లా ఎస్పీ.

నారాయణపేట ప్రతినిధి జూన్ 21 (ప్రజా జ్యోతి) అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొండారెడ్డిపల్లి చెరువు సమీపంలో ప్రకృతి ఒడిలో ఏర్పాటు చేసిన యోగా దినోత్సవ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి యోగా సాధన నిర్వహించి యోగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమ ప్రారంభంలో యోగా శిక్షకుడు కుమ్మరి నర్సింలు పోలీసు అధికారులు, సిబ్బందికి యోగాసనాలు, సూర్య నమస్కారాలు, ప్రాణాయామ విధానాలను వివరించి ప్రదర్శించారు. అనంతరం జిల్లా ఎస్పీతో పాటు అధికారులు, సిబ్బంది వివిధ రకాల యోగాసనాలు, ప్రాణాయామాలు నిర్వహించి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా ప్రజలకు, పోలీసులకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. యోగా భారతదేశంలో పుట్టిన గొప్ప ఆధ్యాత్మిక, ఆరోగ్య సంపద అని, నేడు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది యోగాను ఆచరిస్తూ ఆరోగ్యకర జీవన విధానాన్ని అలవర్చుకుంటున్నారని పేర్కొన్నారు. యోగా అనేది వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ చేయగలిగే సమగ్ర ఆరోగ్య సాధన అని భద్రత కోసం విధులు నిర్వర్తిస్తూ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటారని, అలాంటి పరిస్థితుల్లో యోగా మరియు ధ్యానం ఎంతో ఉపశమనం కలిగిస్తాయని ఎస్పీ తెలిపారు. రోజూ కొంత సమయాన్ని యోగా సాధనకు కేటాయించడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని సూచించారు. యోగాసనాలు, ప్రాణాయామాలు శరీరంలోని ప్రతి అవయవానికి మేలు చేయడమే కాకుండా మనసుకు ప్రశాంతతను అందిస్తాయని, గుండె ఆరోగ్యం మెరుగుపడటానికి కూడా యోగా ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఒక ఉత్తమమైన మార్గమని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా





తెలిపారు. ప్రతిరోజూ యోగాసనాలు, ప్రాణాయామాలు చేయడం ద్వారా శారీరక దృఢత్వం పెరగడంతో పాటు అనేక అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చని చెప్పారు. మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ముఖ్యంగా పోలీసు శాఖలో పనిచేసే సిబ్బంది రేయింబవళ్లు ప్రజల చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ఎన్.లింగయ్య, మహేష్, సీఐలు శివశంకర్, రామ్‌లాల్, భగవంత్ రెడ్డి, ఆర్ఐ విజయభాస్కర్, ఎస్సైలు వెంకటేశ్వర్లు, విక్రమ్, రమేష్, విజయ్ భాస్కర్, సునీత, శివశంకర్, శిరీష, పేట సర్కిల్ పోలీసు సిబ్బంది, ఆర్మడ్ రిజర్వ్ పోలీసులు మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలసదనంలో యోగ సంబరాలు ముఖ్య అతిథులుగా జడ్జిలు..

### యోగ బాల్యం నుంచి అలవాటు చేసుకోవాలి.
### ఏకాగ్రతకు యోగానే మార్గం- సీనియర్ సివిల్ జడ్జ్ వింధ్య నాయక్

నారాయణపేట ప్రతినిధి జూన్ 21 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ






ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా బోరం బావి దగ్గర చిల్డ్రన్ హోమ్ లో ఆదివారం 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, కే.అవినాష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జడ్జి వింధ్య నాయక్ గారు చిన్నారులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జడ్జి మేడమ్ మాట్లాడుతూ, యోగ అనేది క్రమశిక్షణను నేర్పుతుందినీ, ప్రతిరోజు కూడా యోగా, ప్రాణాయామం చేయడం వల్ల చదువు మీద ఏకాగ్రత పెరుగుతుందని, యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతుంది. చిన్న వయసు నుండే యోగాను అలవాటు చేసుకుంటే భవిష్యత్తులో ఒత్తిడిని జయించి ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చు అని పిల్లలకు సూచించారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ అవినాష్ మాట్లాడుతూ యోగా అనేది ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో భాగం కావాలి అని పేర్కొన్నారు. యోగా శిక్షకురాలు నర్మద చిన్నారులతో తాడాసనం, వృక్షాసనం, పద్మాసనం, భుజంగాసనం, శవాసనం వంటి సులభమైన ఆసనాలు వేయించారు. ప్రతి ఆసనం వల్ల కలిగే ప్రయోజనాలను పిల్లలకు వివరించారు."

ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే.లక్ష్మిపతి గౌడ్, చిల్డ్రన్ హోమ్ సూపరింటెండెంట్ శివలీల, మరియు సిబ్బంది, 40 మంది చిన్నారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. పిల్లలకు బిస్కెట్స్, పాలు పంపిణీ చేశారు.

## వీధి దీపాల బిగింపు... పరిశీలించిన సర్పంచ్, జయమ్మ

చిన్నంబావి,జూన్ 21 (ప్రజాజ్యోతి) చిన్నంబావి మండలం పెద్దమారూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీ లో వీధి దీపాలను ఆదివారం బిగించారు.మొహరం పండుగ నేపథ్యంలో ఈ పనులను స్థానిక సర్పంచ్ కేతపాగ జయమ్మ లక్ష్మయ్య పరిశీలించారు. 18 వాట్స్ దీపాలను విద్యుత్ స్తంభాలకు అమర్చారు. మిగతా వాడలలో త్వరలో వీధి దీపాలను బిగిస్తామని సర్పంచ్ జయమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాజీ ఎంపిటిసి చంద్రయ్య వార్డు సభ్యులు వాటర్ మాన్ ఎల్లయ్య, వంశి, శివకుమార్, కోటి, బక్కన్న,తదితరులు ఉన్నారు పాల్గొన్నారు.



## మానసిక ప్రశాంతతకు యోగా దివ్య ఔషధం

-కొప్పునూర్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహణ

చిన్నంబావి, జూన్ 21 (ప్రజాజ్యోతి) మానసిక ప్రశాంతతకు యోగా దివ్య ఔషధమని కొప్పునూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుకలి శివరాముడు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం యోగా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వడ్డెమాన్ బిచ్చన్న ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అనుకలి శివరాముడు మాట్లాడుతూ, యోగా భారతదేశానికి చెందిన ప్రాచీన సంప్రదాయమని, ఇది శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్య వికాసానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. 2014లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఐక్యరాజ్యసమితి వేదికగా యోగా ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటిచెప్పారని, అనంతరం అదే ఏడాది డిసెంబర్ 11న ఐక్యరాజ్యసమితి జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా



ప్రకటించిందని గుర్తు చేశారు. ఈ నిర్ణయానికి ప్రపంచవ్యాప్తంగా 170కు పైగా దేశాలు మద్దతు తెలిపాయని వివరించారు.విద్యార్థులకు సూర్యనమస్కారాలతో పాటు వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. తాడాసనం, కటిచక్రాసనం, భుజంగాసనం, పవనముక్తాసనం, వజ్రాసనం వంటి వివిధ యోగా ఆసనాలను నేర్పించి వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. యోగా సాధన వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని, నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

అనంతరం ఉపాధ్యాయులు జి. మధు, అనూష మాట్లాడుతూ యోగా శారీరక, మానసిక వికాసానికి ఔషధంలాంటిదని పేర్కొన్నారు. యోగ సాధన సర్వాంగీణ వికాసానికి తోడ్పడటమే కాకుండా అనేక రోగాలను దూరం చేయగలదని చెప్పారు. ప్రపంచానికి భారతదేశం అందించిన అమూల్యమైన వరం యోగ అని కొనియాడారు. యోగాలో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ యోగా ఆసనాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. గ్రామ సర్పంచ్ వడ్డెమాన్ బిచ్చన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి యోగా ఆసనాలు నిర్వహించారు. కార్యక్రమం ముగింపులో ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకొని యోగాను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని ప్రతిజ్ఞ చేశారు.

## యోగతో ఆరోగ్యం - ఏకాగ్రత మానసిక ప్రశాంతత సాధ్యం.

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.మండల పరిధిలోని తూముకుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం రోజు అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు విద్యాశాఖ పిలుపుమేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు యోగ ప్రాముఖ్యత వివరించి గంట పాటు వివిధ యోగసనాలు చేయించారు ఈ



సందర్భంగా ఉపాధ్యాయులు మురళి, క్రాంతి మాట్లాడుతూ యోగ వల్ల శారీరక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు యోగ సాధన తో ఏకాగ్రత పెరగడం రక్తప్రసరణ మెరుగుపడటం శ్వాసకోశ వ్యవస్థ పనితీరు మెరుగుపడడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు ప్రతిరోజు వ్యాయామం యోగం అలవాటు చేసుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పారిజాత, విద్యార్థులు పాల్గొని యోగాసనాలను నిర్వహించారు యోగ ద్వారా ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

## యోగాతో ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యం: ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

జడ్చర్ల, జూన్ 21 ( ప్రజా జ్యోతి ) అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని బీఆర్ఆర్ డిగ్రీ కళాశాల స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప జీవన విధానమని అన్నారు. ప్రతిరోజూ యోగా సాధన చేయడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయని పేర్కొన్నారు. నేటి వేగవంతమైన జీవనశైలిలో ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత, ప్రజలు పాల్గొని యోగా సాధన చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కళాశాల




యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పలువురు ప్రజలు పాల్గొన్నారు.

## యోగ మాస్టర్ మల్లేశంను సన్మానించిన గ్రామ సర్పంచ్




**బచ్చన్నపేట జూన్ 21 (ప్రజా జ్యోతి) :** అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగ మాస్టర్ బొల్లు మల్లేశంను ఘనంగా సన్మానించిన గ్రామ సర్పంచ్ అల్వాల నర్సింగరావు, ఉప సర్పంచ్ బైరి రజిత, నేడు ప్రపంచ వ్యాప్తంగా యోగ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి, అందులో భాగంగా బచ్చన్నపేట హైస్కూల్లో ఉదయం 5 గంటల నుండి 7 గంటల వరకు కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకులు రాపెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో సర్పంచ్ ఆల్వాల నర్సింగారావు మాట్లాడుతూ నేడు ప్రపంచవ్యాప్తంగా యోగ నిర్వహిస్తున్నారని,యోగ అనేది భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన సంపద. శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో యోగ కీలక పాత్ర పోషిస్తుంది.

ఈ సందర్భంగా నిర్వహించిన యోగాభ్యాస కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువత, మహిళలు మరియు ప్రజలు పాల్గొని వివిధ యోగాసనాలు, ప్రాణాయామాలు చేశారు. యోగ ద్వారా ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత పెరిగి, ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవచ్చని పేర్కొన్నారు. ఈ సంవత్సరం అంతర్జాతీయ యోగ దినోత్సవ సందేశానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ రోజూ కనీసం 30 నిమిషాల పాటు యోగాభ్యాసం చేయాలని సూచించారు. ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న అనారోగ్య సమస్యలను నివారించడంలో యోగ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ అంతర్జాతీయ యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యోగను ప్రతి ఇంటికి చేరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెండెం నగేష్, వెల్దుర్తి శ్రీనివాస్, ఎక్కడదేవి సిద్దులు,గంగరబోయిన సుభాష్, వెంకటేశం పంతులు,బొమ్మ నర్సింలు, కుసుమాకర్, తదితరులు యోగ అభ్యసకులు పాల్గొన్నారు.

## గిరిజనుల నిధులతో చేపడుతున్న అనవసర రోడ్డు పనులను వెంటనే నిలిపివేయాలి

– వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదకి పిర్యాదు

– రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్



**రాయపర్తి జూన్ 21 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సూర్యతండా గ్రామంలోగిరిజనుల అభివృద్ధి కోసం కేటాయించిన సుమారు రూ 40 లక్షల నిధులతో చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులపై సమగ్ర విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది .గ్రామంలో తాగునీరు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ, విద్య, వైద్య సదుపాయాలు వంటి అత్యవసర సమస్యలు పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న సమయంలో ప్రజలకు అవసరం లేని పనులపై గిరిజన నిధులను ఖర్చు చేయడం సమంజసం కాదు అని కొనసాగుతున్న రోడ్డు పనులను వెంటనే నిలిపివేయాలిఅని నిధుల మంజూరు, సాంకేతిక అనుమతులు, వ్యయంపై సమగ్ర విచారణ జరపాలి అనీ అవసరమైతే విజిలెన్స్ లేదా స్వతంత్ర కమిటీతో దర్యాప్తు నిర్వహించాలని, బాధ్యులైన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలిగిరిజన నిధులను గిరిజనుల అభివృద్ధికే వినియోగించాలి అని భూక్య సురేందర్ రాథోడ్ నాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు కలెక్టర్ కు వినతి పత్రం అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు ఇస్లావత్ సంతోష్, గుగులోత్ రమేష్, లావుడ్యా నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## విజ్ డమ్ హైస్కూల్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు





**నర్సంపేట జూన్ 21 (ప్రజా జ్యోతి) :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా 10 తెలంగాణ బెటాలియన్,ఎన్‌సీసీ వరంగల్ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని విజ్ డమ్ హైస్కూల్ లో వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన సుమారు 320 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొని యోగా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురువు ప్రసాద్ యోగా వల్ల కలిగే శారీరక, మానసిక ప్రయోజనాలను వివరిస్తూ పలు రకాల ఆసనాలను విద్యార్థులచే చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం శివజ్యోతి మాట్లాడుతూ ధ్యానం (మెడిటేషన్) యొక్క ప్రాముఖ్యతను, దాని ద్వారా లభించే మానసిక ప్రశాంతతను వివరించి అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో విజ్ డమ్ హై స్కూల్ డైరెక్టర్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ యోగాను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని, ప్రతి రోజూ యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడి ఆరోగ్యవంతమైన జీవనం అలవడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హవల్దార్ కమలాకర్ విజ్ డమ్ హై స్కూల్ ఎన్‌సీసీ సెకండ్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్,బాలాజీ టెక్నో స్కూల్ సెకండ్ ఆఫీసర్ రియాజుద్దీన్, శివానీ పబ్లిక్ స్కూల్ సెకండ్ ఆఫీసర్ రాజు,సైనిక్ స్కూల్ లెఫ్టినెంట్ కిరణ్,డఫోడిల్స్ హై స్కూల్ సీటీఓ వెంకటరత్నం, గీతాంజలి హై స్కూల్ వెంకన్న, విజ్ డమ్ హై స్కూల్ వీరభద్రయ్య,పిఈటి లు రియాజ్, రాజేష్ ,మధు,అనూప తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం ముగింపులో వక్తలు మాట్లాడుతూ,యోగ ఆరోగ్యకరమైన జీవనానికి మూలాధారం. ప్రతి ఒక్కరూ యోగాను తమ నిత్య జీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం ఉత్సాహ భరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# శరీరం-మనస్సు సమతుల్యతకు యోగానే మార్గం






అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న పర్వతగిరి, ఏనుగల్ విద్యార్థులు

**పర్వతగిరి, జూన్ 21 (ప్రజాజ్యోతి) :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జడ్పీహెచ్‌ఎస్ పర్వతగిరి–ఏనుగల్లు పాఠశాలలో శనివారం యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ యోగా ఆసనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుకూరి నవీన్ కుమార్, గాయపు లింగారెడ్డి మాట్లాడుతూ యోగా అనేది శరీరం, మనస్సును ఏకం చేసే గొప్ప సాధనమని తెలిపారు. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడి సంపూర్ణ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని పేర్కొన్నారు. భారతదేశానికి చెందిన యోగా సంప్రదాయం ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందుతూ కోట్లాది మంది జీవితాల్లో భాగమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాక రమేష్ బాబు, ఏ. మనోహర్, వి. పరశురాములు, డా. ఎం. భాస్కర్, ఆర్. అశోక్ కుమార్, బి. తిరుపతి, ఎస్. వెంకన్న, ఐ. రమేష్, జి. ప్రశాంత్, జి. కిషన్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ యోగా ఆసనాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.

## కేటీఆర్ హాజరుకానున్న బీఆర్ఎస్ అవగాహన సదస్సును విజయవంతం చేయాలి

మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు



**పర్వతగిరి, జూన్ 21(ప్రజాజ్యోతి) :** వర్ధన్నపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియ, బీఎల్ఏల సమావేశం, పార్టీ సభ్యత్వ నమోదు మరియు శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పర్వతగిరి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు జూన్ 22 (సోమవారం) న మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. టి. రామారావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రావు మాట్లాడుతూ, రాష్ట్రంలో పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడం, సభ్యత్వ నమోదును విస్తృత స్థాయిలో చేపట్టడం లక్ష్యంగా ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై పార్టీ నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తలకు అవగాహన కల్పించడంతో పాటు, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేయనున్నట్లు చెప్పారు. అలాగే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. పార్టీ విధానాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు సోషల్ మీడియా బృందాల పాత్రపై కూడా ప్రత్యేకంగా చర్చించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి పర్వతగిరి మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ బీఎల్ఏలు, సభ్యత్వ నమోదు ప్రతినిధులు, సోషల్ మీడియా సభ్యులు, తాజా మరియు మాజీ ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ స్థాయి నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాబోయే రోజుల్లో పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలకు ఈ సమావేశం మార్గదర్శకంగా నిలుస్తుందని, నియోజకవర్గ స్థాయిలో పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం పెంపొందించేందుకు ఇది కీలక వేదిక కానుందని ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు పేర్కొన్నారు. కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సమయానికి హాజరై పార్టీ విజయానికి తమ వంతు సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్‌కు వర్ధంతి

నివాళులర్పించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూన్ 21, (ప్రజాజ్యోతి) :** హనుమకొండ బాలసముద్రంలోని ఏకశిలా పార్కులో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి పూలమాల వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, తెలుగు అకాడమీ చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ, యువ నాయకులు విష్ణు రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం అహర్నిశలు కృషి చేశారని అన్నారు. ప్రాంతం, వర్గం, కులం, మత భేదాలకు అతీతంగా ప్రజలను ఏకం చేసి తెలంగాణ ఆకాంక్షను ఉద్యమంగా మలిచిన మహనీయుడిగా ఆయనను కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వయంపాలన, సమాన అభివృద్ధి కోసం జయశంకర్ చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలోనే రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.ప్రజా సంక్షేమం, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, విద్యా, ఉపాధి రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, జయశంకర్ కలలు కన్న సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా నాయకులు జయశంకర్ సేవలను స్మరించుకుని, ఆయన ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, మాధవి రెడ్డి, బంక సరళ సంపత్, అంకుస్, నాగరాజు, రాజ్‌కుమార్, సారంగం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి భారత్ అందించిన అమూల్య ఆరోగ్య సంపద యోగా

అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయి





**హన్మకొండ జిల్లా ప్రతినిధి, జూన్ 21, (ప్రజా జ్యోతి) :** ప్రపంచానికి భారతదేశం అందించిన అమూల్యమైన ఆరోగ్య సంపద యోగా అని జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయి పేర్కొన్నారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం--2026 సందర్భంగా ఆదివారం హన్మకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యోగ నిపుణులతో కలిసి ఆసనాలు, ప్రాణాయామం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచి ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది జీవితాల్లో భాగమైందన్నారు. మారుతున్న జీవనశైలి కారణంగా పెరుగుతున్న వెన్నునొప్పి, మెడనొప్పి, మోకాళ్ల నొప్పులు, రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలను నియంత్రించడంలో యోగా, ప్రాణాయామం, ధ్యానం కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. యోగ సాధనకు ప్రత్యేక పరికరాలు లేదా ఖరీదైన జిమ్‌లు అవసరం లేదని, ఇంట్లోనే కొద్దిపాటి స్థలంలో ప్రతిరోజూ కొంత సమయం కేటాయించి సాధన చేయవచ్చన్నారు. ముఖ్యంగా మహిళలు, కుటుంబ సభ్యులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థులు యోగా, ప్రాణాయామం, ధ్యానాన్ని దినచర్యలో భాగం చేసుకోవాలని, అనులోమ-విలోమ, భ్రమరి వంటి ప్రాణాయామాలు ఏకాగ్రత పెంపొందించి చదువులో మెరుగైన ఫలితాలు సాధించేందుకు దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ దుర్గా రామ్‌కుమార్, డీవైఎస్‌వో ప్రశాంత్, డీపీఆర్‌వో ఆయూబ్ అలీ, సీనియర్ మెడికల్ అధికారి డాక్టర్ మహేందర్ కుమార్, వైద్య ఆరోగ్యశాఖ, ఆయుష్, జిల్లా క్రీడా శాఖ అధికారులు, సిబ్బంది, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి వేడుకలు



**నర్సంపేట జూన్ 21 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా నర్సంపేట పట్టణంలోని అమర వీరుల స్థూపం వద్ద జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ స్ఫూర్తి సిద్ధాంతకర్తగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడంలో సజీవంగా నిలబడంలో జీవితకాలం కృషి చేసినటువంటి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పించడం జరిగింది. ప్రొఫెసర్ జయశంకర్ చరిత్రను నవతరం యువ తరం ఎవరు మరువలేనిది. ప్రజా, పోరాటాలను, శాంతీ యుతంగా,గాంధీ మార్గంలో కోట్లాది మంది ప్రజానీకం ఏకం చేసి జయశంకర్ ఇచ్చిన సందేశం వలన కేసీఆర్ నాయకత్వంలో ఆనాడు తెలంగాణ రాష్ట్ర సమితి గా ప్రారంబించి ఆ తరువాత భారత రాష్ట్ర సమితి గా అద్భుతమైన పాలన 10సంవత్సరాలు అందించడం జరిగింది.రాష్ట్ర సాధనలో భాగంగా సాధించిన రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో తక్కువ కాలంలో రాష్ట్రాన్ని పునర్నిర్మానం చేసి న వ్యూహ కర్త కేసీఆర్ కి సలహా సూచన ఇచ్చినటువంటి ప్రొఫెసర్ జయశంకర్ ,కిదక్కుతుంది.జయశంకర్ ఇచ్చిన స్ఫూర్తితో మరో పోరాటానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగాఉండాలి,సాధించినటువంటి తెలంగాణ రాష్ట్రంలో రెండు పర్యాయాల కెసిఆర్ పాలన చేసిన తర్వాత మార్పులో భాగంగా కొత్త పాలన రావాలని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తీర్పునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి పథంలో నచ్చిన తెలంగాణను మళ్లీ పునాదుల్లోనే అణిచివేసే కుట్ర రేవంత్ రెడ్డి కి దక్కుతుంది.కెసిఆర్ ఆనాడు వ్యూహ రచన చేసి సంక్షేమ పథకాలు అమలు చేసి 90% తెలంగాణ పునర్నిర్మాన్ని తక్కువ కాలంలోనే సాధన జరిగిందో కేసీఆర్ అన్న వాళ్ళు లేకుండా చేస్తామంటే ప్రొఫెసర్ జయశంకర్ అనవాళ్లు లేకుండా చేస్తామని చెప్పడమే.ఈ కార్యక్రమంలోనియోజకవర్గ కోఆర్డినేటర్,పట్టణ పార్టీ అధ్యక్షుడు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ,ఖనిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్,కౌన్సిలర్లు ,క్లస్టర్ బాధ్యులు,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి,బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు పట్టణ పార్టీ ముఖ్య నాయకులు,యూత్ నాయకులు, మహిళా నాయకులు,అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## యోగాసనాలతో ఆకట్టుకున్న విద్యార్థులు

యోగా దినోత్సవ వేడుకల్లో ఆర్బిట్ విద్యాలయ విద్యార్థుల ప్రతిభ



**హసన్‌పర్తి, జూన్ 21 (ప్రజాజ్యోతి) :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ పరేడ్ మైదానంలో నిర్వహించిన యోగా ఉత్సవంలో ఆర్బిట్ ఈ-టెక్నో విద్యాలయ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని విశేష ప్రతిభ కనబరిచారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ యోగాసనాలు, శ్వాసాభ్యాసాలు, మానసిక సమతుల్యతకు దోహదపడే సాధనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. నిత్యజీవితంలో యోగా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను తమ ప్రదర్శనల ద్వారా విద్యార్థులు చాటిచెప్పారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ విద్యార్థులతో ప్రత్యేకంగా చిత్రాలు దిగారు. విద్యార్థుల క్రమశిక్షణ, ప్రతిభను ఆయన అభినందించారు. వేడుకలో సెంట్రల్ జోన్ డిసిపీ దార కవిత, కాజీపేట ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి, హసన్‌పర్తి సీఐ ఎం. మహేందర్, విద్యాలయ యాజమాన్యం, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జడ్.పి.హెచ్.ఎస్ రాయపర్తి పాఠశాలలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

– యోగ వల్ల కలిగే అపారమైన ఆరోగ్య ప్రయోజనాలపై విద్యార్థులలో అవగాహన పెంచడం,

– రోజువారి జీవితంలో యోగను ఒక భాగంగా చేసుకునేలా ప్రోత్సహించడము





**రాయపర్తి జూన్ 21 ప్రజా జ్యోతి :** యోగా విద్య అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని,ఇందులో శారీరక ఆసనాలు (శ్వాస క్రియలు,) ప్రాణాయామం, ధ్యానం, మైండ్ ఫుల్ నెస్ (ఏకాగ్రత) కలిసి ఉంటాయని నిత్యం యోగ సాధనం చేయడం వలన శరీరంలో సరళత, బలం పెరుగుతాయని అన్నిటికంటే ముఖ్యంగా ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో మానసిక ఒత్తిడి ఆందోళన తగ్గించి ఏకాగ్రతను మానసిక స్పష్టతను, పెంపొందించడంలో యోగ అద్భుతంగా పనిచేస్తుందని శారీరక మానసిక ఆరోగ్యానికి యోగ సంజీవన లాంటిదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి అన్నారు. తదనంతరం పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమ్ము శ్రీనివాస్ విద్యార్థుల చేత సూర్య నమస్కారం,శవాసనం,ధనురాసనం, ధ్యానం వంటి మొదలగు ఆసనాలు వేయించి, వాటి ఉపయోగాలను తెలియజేశారు. విద్యార్థులందరూ ఎంతో అద్భుతంగా ఆసనాలు వేశారు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి, వీరభద్ర శర్మ, ఉప్పలయ్య,ప్రవీణ్ రెడ్డి,రోజా రాణి,రాధ,సురేందర్, నరసింహులు, సంధ్య, స్వప్న, దేవేందర్, శోభారాణి, వీరస్వామి అరుణ,విక్రమ్,సి ఆర్ పి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## సంగెం వెంకటాపురంలో 'కప్పతల్లి' ఆట..వర్షాల కోసం వనదేవతకు ప్రత్యేక పూజలు..!



**సంగెం, జూన్ 21 (ప్రజాజ్యోతి) :** సంగెం మండల కేంద్రంతో పాటు వెంకటాపురం గ్రామాల్లో సాంప్రదాయ 'కప్పతల్లి' ఆట వేడుకలను గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో, వరుణ దేవుడిని శాంతింపజేసేందుకు స్థానిక మహిళలు, యువకులు, పెద్దలు అంతా కలిసి ఈ ప్రాచీన జానపద ఉత్సవాన్ని చేపట్టారు.

**ఘనంగా ఊరేగింపు-నీటి అభిషేకాలు :** గ్రామంలోని పురాతన సాంప్రదాయం ప్రకారం.. ఒక పెద్ద కప్పను సేకరించి, దానికి పసుపు, కుంకుమలతో ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం ఒక చేటలో ఉంచి డప్పు చప్పుళ్లు, మంగళ వాయిద్యాల నడుమ గ్రామ వీధుల్లో ఘనంగా ఊరేగించారు. కప్పతల్లి ఊరేగింపు ప్రతి ఇంటి ముందుకు సాగుతుండగా, ఇల్లాళ్లు కప్పపై, ఊరేగింపులో పాల్గొన్న వారిపై బకెట్లతో నీళ్లు చల్లుతూ 'కప్పతల్లి'కి ఘన స్వాగతం పలికారు.

**వాన దేవుడా వానలు కురవాలి.. :** "వానల్లమ్మ వానలు.. వానదేవుడా" అంటూ మహిళలు పాడుతున్న జానపద పాటలు, పిల్లల కేరింతలతో గ్రామ వీధులన్నీ కోలాహలంగా మారాయి. ప్రకృతి కరుణించి, సమృద్ధిగా వర్షాలు కురిసి, చెరువులు, కుంటలు జలకళలాడాలని గ్రామస్థులు ఈ సందర్భంగా ప్రకృతిని వేడుకున్నారు. ఈ వేడుకల్లో గ్రామ ప్రముఖులు, యువకులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాల సిరికొండలో గణితం బోధకుల నియామకం

**సిరికొండ ( ప్రజా జ్యోతి)జూన్ 21**

పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల & కళాశాల సిరికొండలో 6, 7 మరియు 8వ తరగతుల విద్యార్థులకు గణితం బోధించేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడమైనది.

**అర్హతలు:**
సంబంధిత సబ్జెక్టుతో డిగ్రీ మరియు బి.ఎడ్. ఉత్తీర్ణులై ఉండాలి. పీజీ పూర్తి చేసిన వారికి మరియు ఇంగ్లీష్ మీడియంలో బోధించగల సామర్థ్యం ఉన్నవారికి అదనపు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

**ఎంపిక ప్రక్రియ:**
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను జూన్ 24, 2026 (బుధవారం) లోపు సమర్పించవలెను. జూన్ 25, 2026 (గురువారం) నాడు నిర్వహించే డెమో మరియు సర్టిఫికెట్ల పరిశీలన ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుంది.

**వేతన వివరాలు:**
ఎంపికైన అభ్యర్థులకు బోధించిన ప్రతి గంటకు రూ. 182/- చొప్పున, నెలకు గరిష్ఠంగా రూ. 18,200/- గౌరవ వేతనంగా చెల్లించబడుతుంది.

**సంప్రదించవలసిన చిరునామా:**
మరిన్ని పూర్తి వివరాల కోసం అభ్యర్థులు పాఠశాల ప్రిన్సిపాల్‌ను 9490771237 నంబర్‌లో సంప్రదించగలరు.

## సిరికొండ నూతన గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక



**సిరికొండ (ప్రజా జ్యోతి )జూన్ 21**

సిరికొండ మండల కేంద్రంలో నూతన గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నుకోవడం జరిగింది గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా దేగాం సాయిలు, ఉపాధ్యక్షులుగా పారుపల్లి శివ, క్యాషరుగా ఆ శీగూరి రాజ గణేష్ గౌడ్ , కార్యదర్శుల చిట్యాల రాజన్న , రైటర్ గా నరసింహారావు, సలహాదారులుగా తాళ్ల శ్రీనివాస్, దాసు, కమిటీ సభ్యులుగా ప్రవీణ్, గంగాధర్, చింతకింది రాజన్న, రవి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బీబీపేటలో ఘనంగా యోగా దినోత్సవం




**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 21**

బీబీపేట మండల కేంద్రంలో గల జడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ఆవరణలో ఆదివారం రోజున ప్రపంచం యోగా దినోత్సవంను పురస్కరించుకుని యియాగా గురువులకు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యోగా గురువులు మాట్లాడుతూ మన భారతదేశం ప్రపంచానికి అందించిన అత్యుత్తమ మరియు అమూల్యమైన కానుక యోగా. ఇది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదు. మనస్సు, శరీరం మరియు ఆత్మల మధ్య సమతుల్యతను సాధించే ఒక అద్భుతమైన మార్గం. నేటి ఆధునిక, వేగవంతమైన జీవితంలో మనం చాలా ఒత్తిడిని ఎదుర్కొంటున్నాము. ఈ ఒత్తిడిని జయించడానికి, మనల్ని మనం ఆరోగ్యంగా ఉంచుకోవడానికి యోగా ఎంతో దోహదపడుతుంది. క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతాయి. అలాగే రోగనిరోధక శక్తి కూడా బలపడుతుంది. యోగాను మన నిత్య జీవితంలో భాగంగా చేసుకుందాం. శారీరక దృఢత్వాన్ని, మానసిక ప్రశాంతతను పెంపొందించుకుందాం. యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి. అని వివరించారు. ఇట్టి కార్యక్రమంలో పంపరి శివరాజు, ఉప్పుల అనంత్ కుమార్, భాశెట్టి నాగేశ్వర్, మురికి శ్రీనివాస్, చందుపట్ల శ్రీహరి, ఏంబరి స్వామి, దోమల సిద్ధరాములు, వడ్ల భూమయ్య, పెంటప్ప, కుర్ల రాజయ్య, దడిగే నర్సింలు, మామిడాల రమేష్, వడ్నాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో ముమ్మరంగా ఓవర్ లోడ్ వాహనాల తనిఖీలు

– మూడు వాహనాలు సీజ్






**కామారెడ్డి ప్రతినిధి జూన్ 21. (ప్రజాజ్యోతి)**

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ మరియు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఉప రవాణా శాఖ కమిషనర్ దుర్గ ప్రమీల మార్గదర్శకాల ప్రకారం కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఓవర్‌లోడ్‌తో తిరుగుతున్న వాహనాలపై రవాణా శాఖ ముమ్మర తనిఖీలు చేపట్టింది. ఈ తనిఖీలలో భాగంగా కామారెడ్డి జిల్లా రవాణా శాఖ అధికారి (డిటిఓ) టి.సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. నిబంధనలను ఉల్లంఘించి పరిమితికి మించి లోడ్‌తో వెళ్తున్న మూడు భారీ వాహనాలను సీజ్ చేసినట్లు వెల్లడించారు. క్వారీ నిర్వాహకులు, భారీ వాహనాల యజమానులు ఎవరూ కూడా వాహనాలలో ఓవర్‌లోడ్ రవాణా చేయకూడదని ఆయన హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమాల్లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (ఎంవిఐ) శంకర్ నారాయణ, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (ఏఎంవి ఐ) రఫీ, కృష్ణ తేజ, రవాణా శాఖ కానిస్టేబుళ్లు మరియు హోంగార్డులు పాల్గొన్నారు.

## యూరియా కొరతపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం: దుద్దాల అంజిరెడ్డి



**బాన్సువాడ ఆర్ సి/బీర్కూర్, జూన్ 21 (ప్రజా జ్యోతి)**

రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండలాల వారీగా నిర్వహిస్తున్న ప్రెస్‌మీట్లలో భాగంగా బీర్కూర్ మండల కేంద్రంలో ఆదివారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీర్కూర్ గ్రామ సర్పంచ్ ధర్మతేజ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు దుద్దాల అంజిరెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అవసరమైన యూరియా ఎరువులను సకాలంలో అందించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రస్తుతం రైతులు యూరియా కోసం పడిగాపులు కాచే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా, కాంప్లెక్స్ ఎరువులను సమృద్ధిగా సరఫరా చేశామని గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ పాలనలో ఎరువుల పంపిణీలో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు క్యాబినెట్ హోదాలో ఉన్నప్పటికీ నియోజకవర్గ రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని విమర్శించారు. రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్న యూరియా పంపిణీ యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, గతంలో మాదిరిగానే రైతులకు సులభంగా ఎరువులు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంక్షేమం విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి యూరియా కొరతను నివారించాలని, లేకుంటే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండల అడహాక్ కమిటీ అనిల్ బోడ రామచందర్ వసంతరావు రాములు సంతోష్ ఖాజా ఖాన్ ఎల్లప్ప రైతు ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహణ

– సమాజంలో యోగా సంస్కృతి పెరిగితే నేరాల శాతం కూడా తగ్గుతుంది

– యోగ సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 21. (ప్రజాజ్యోతి)**

జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి పాల్గొని యోగా సాధన చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప జీవన విధానమని పేర్కొన్నారు. ప్రతిరోజూ యోగా సాధన చేయడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయని, ఒత్తిడి తగ్గి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందని తెలిపారు. ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్న ఆయన, ముఖ్యంగా పోలీసు సిబ్బంది శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు యోగా ఎంతో అవసరమని అన్నారు.





సమాజంలో ప్రతి ఒక్కరూ యోగాను అలవాటు చేసుకుంటే క్రమశిక్షణ, ఆత్మనిగ్రహం, మానసిక సమతుల్యత పెరిగి నేరాల శాతం కూడా తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం 30 నిమిషాలు యోగా సాధనకు కేటాయించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రామన్, ఆర్ఐ నవీన్, ఆర్ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## యోగా ఆరోగ్యకరమైన జీవన విధానానికి పునాది

– అదనపు కలెక్టర్ ఎన్వి గిరి

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 21. (ప్రజాజ్యోతి)**





యోగాను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వి. గిరి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం కామారెడ్డి ఖేలో ఇండియా కేంద్రంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వారసత్వమని, ఇది శరీరం, మనస్సు, ఆత్మల మధ్య సమతుల్యతను నెలకొల్పుతుందని తెలిపారు. నేటి వేగవంతమైన జీవన విధానంలో ఒత్తిడిని అధిగమించేందుకు యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువత, క్రీడాకారులు, ఆయుష్ శాఖ సిబ్బందితో కలిసి యోగాసనాలు నిర్వహించారు. యోగా ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు, యువత, క్రీడాకారులు, ఆయుష్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. డా. వెంకటేశ్వర్లు (ఆయుష్ నోడల్ అధికారి, అదనపు డీఎంహెచ్ఓ), జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాజా గౌడ్, జిల్లా యువజన సేవల సిబ్బంది, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో యోగా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి వివిధ యోగాసనాలను ప్రదర్శించారు. జిల్లా ప్రజలు యోగాను నిత్యజీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని అదనపు కలెక్టర్ ఎన్.వి. గిరి కోరారు.

## ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశం



**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 21**

బీబీపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు వివిధ నాయకులతో జులై 7 న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాలని వివిధ గ్రామాల నాయకులతో సమావేశం నిర్వహించి చర్చించడం జరిగినది. అదేవిధంగా గో టు విలేజ్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బట్ట వెంకట రాములు కోరారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని పెద్ద ఎత్తున జండాల ఆవిష్కరించాలని జండా గద్దె లేనిచోట కొత్త గద్దెలు నిర్మించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో బీబీపేట ఎమ్మార్పీఎస్ నాయకులు పోశయ్య, మల్కాపూర్ నర్సింలు,రాజు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**నాగిరెడ్డిపేట్,జూన్21(ప్రజాజ్యోతి);**

వారంతా ఒక్కచోట కలిసి చదువుకున్నారు. ఇప్పుడు వారంతా వివిధ వృత్తులు, ఉద్యోగాలు, పనులతో బిజీగా మారిపోయారు. చాలా కాలం తర్వాత ఆ పూర్వ విద్యార్థులంతా ఒక్కచోట చేరి సందడి చేశారు. దనాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97 బ్యాచ్‌కి చెందిన పదో తరగతి విద్యార్థుల ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వారంతా ఒకచోటకు చేరి గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. తమ స్థితిగతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు. 30 ఏళ్ల తర్వాత వారంతా పాఠశాల జీవితంలో జరిగిన తమ అనుభవాలు, అనుభూతులను గుర్తు చేసుకున్నారు. అందరూ ఇలా కలుసుకోవడం వల్ల స్నేహం బలోపేతమవుతుందని వారు తెలిపారు. పూర్వ విద్యార్థులు రమేష్, అశోక్, దత్తురాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్, అసిఫ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## బిచ్కుందలో రహదారులపై మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే నిరసన







**జుక్కల్ ఆర్సి ప్రజాజ్యోతి జూన్ 21**

జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మున్సిపాలిటీ కేంద్రంలో రహదారుల దుస్థితిపై మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన సెంట్రల్ లైటింగ్, రోడ్డు అభివృద్ధి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపిస్తూ, గుంతలతో నిండిపోయిన రోడ్డుపై వర్షపు నీటిలో కూర్చొని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. బిచ్కుంద పట్టణంలోని పలు ప్రాంతాల్లో రహదారులు పూర్తిగా దెబ్బతినడంతో వర్షపు నీరు నిల్వ ఉండి, ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. దుమ్ము, బురద, నీటి నిల్వల కారణంగా స్థానికులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంభించి, ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించాలని హన్మంత్ షిండే డిమాండ్ చేశారు. రోడ్డు పనులు పూర్తయ్యే వరకు ప్రజా సమస్యలపై తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మాజీ ఎమ్మెల్యేకు మద్దతు తెలిపారు. స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ప్రపంచానికే గొప్ప అత్యంత సంపద యోగ

యోగా గురువులకు సన్మాన కార్యక్రమం




**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 21**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ సర్వదేవత పరంజ్యోతి భగవతి ఆలయంలో ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్,కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో యోగా గురువులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ లు మాట్లాడుతూ యోగాతో శారీరక ఆరోగ్యమే కాక మానసిక ఆరోగ్యం సమకూరుతుందని పాఠశాల స్థాయిలోనే యోగాను ఒక సబ్జెక్టుగా తీసుకొని విద్యార్థులకు నేర్పించాల్సిన అవసరం ఉన్నదని, ఎన్నో సంవత్సరాల నుండి నిస్వార్థంగా యోగ పై అవగాహన కల్పిస్తూ వేలాది మందికి యోగ ప్రాధాన్యతను తెలియజేసిన గురువులు గరిపల్లి అంజయ్య, తిమ్మారెడ్డిగారి అంతి రెడ్డి,బండి రాములు,అర్వపల్లి రమేష్, ఎల్లంకి సుదర్శన్ లను సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కస్వ వెంకన్న, ఉపాధ్యక్షులు రాజూరి మనోహర్, కొత్త భీమ్ రాజ్,ఆధ్యాత్మిక విభాగం కోశాధికారి నంగునూరి కాశీనాథం లు పాల్గొనడం

# 25 న చలో హైదరాబాద్

ఉప సర్పంచ్ల న్యాయం కోసం ధర్నా చౌక్ ఇందిరా పార్క్






**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 21:** ఈ నెల 25న హైదరాబాద్ ధర్నా చౌక్ ఇంద్ర పార్క్ వద్ద తలపెట్టిన ఉప సర్పంచుల న్యాయం కోసం జిల్లాలోని ఉపసర్పంచ్ లందరూ తరలిరావాలని ఉప సర్పంచ్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బాపట్ల కార్తీక్ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు మెదక్ జిల్లా ఉప సర్పంచ్ల సమావేశం మెదక్ పట్టణంలోని సాయి బాలాజీ గార్డెన్ లో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు పాల్గొనగా అయన నేతృత్వంలో మెదక్ జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం కమిటీని ఎన్నుకోన్నారు.ఈ కార్యక్రమం చలో హైదరాబాద్ ఉప సర్పంచ్ల న్యాయం కోసం ధర్నా కార్యక్రమం హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించడానికి పిలుపునిచ్చారు. ఉ ప సర్పంచ్ల గౌరవ వేతనం 5000, వార్డు మెంబర్ గౌరవ వేతనం 3000., అలాగే ఉప సర్పంచ్ కి సరైన న్యాయం సరైన హోదా సరైన గౌరవం ఇవ్వాలని పిలుపు నీచ్చారు . కొల్చారం మండలం నుండి ఉ ప సర్పంచ్లు రాంశశిధర్ గౌడ్ , ఆరే రవీందర్ ,నిర్మలా నాగరాజు, శివ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతోనే మానసిక ప్రశాంతత



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** ప్రతి ఒక్కరూ నిత్యం యోగాసనాలను అలవర్చుకుని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని న్యాయమూర్తి హేమలత సూచించారు. ఆదివారం కోర్టు ఆవరణలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఆధునిక కాలంలో నిత్య జీవితంలో ఎదురయ్యే ఒత్తిళ్లను జయించేందుకు, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకునేందుకు యోగా ఒక అద్భుత సాధనమని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. నిత్యం యోగా, ప్రాణాయామం చేయడం వల్ల ఏకాగ్రతతో పాటు పనితీరు మెరుగవుతుందని పేర్కొన్నారు. అనంతరం న్యాయమూర్తితో పాటు కోర్టు సిబ్బంది, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు కలిసి యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో మండల న్యాయ సేవా అధికార కమిటీ సభ్యులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ప్రశాంతంగా

## ముగిసిన నీట్ పరీక్ష







**సిద్ధిపేట,జూన్ 21,(ప్రజాజ్యోతి):** సిద్దిపేట జిల్లాలో నీట్–2026 పరీక్ష ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించబడిందని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ,ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5:15 గంటల వరకు పరీక్ష నిర్వహించారు. మొత్తం 939 మంది అభ్యర్థులకు గాను 812 మంది పరీక్షకు హాజరుకాగా, 127 మంది గైర్హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ పరీక్ష కేంద్రాలను సందర్శించి నిర్వహణను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి నియమావళి ప్రకారం పరీక్షను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. రెండు పరీక్ష కేంద్రాల్లో నోడల్ అధికారుల పర్యవేక్షణలో సీఆర్పీఎఫ్, పోలీసు భద్రతను పటిష్టంగా ఏర్పాటు చేశామని తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరీక్ష విజయవంతంగా ముగియడంపై పరీక్ష నిర్వహణలో పాల్గొన్న అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- ఆరోగ్యవంతమైన వృద్ధాప్యం కోసం యోగ" అనే థీమ్
- మానవ శక్తులన్నింటినీ ఏకం చేసే ఏకాగ్రత సాధించడం యోగాకే సాధ్యం.
- భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద యోగ
- వయో, లింగ భేదం లేకుండా అందరూ యోగాను సాధన. చేయాలి
- యోగా గురువు రవి అధికారులతో ఆసనాలు చేయించారు
- యోగాసనాలు వేసి అందర్నీ ఉత్తేజపరిచిన
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్













**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 21:** మెదక్ పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియం ప్రాంగణంలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం 12 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం -- 2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించ బడింది.ఈ కార్యక్రమానికి ఇన్చార్జి అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్, మెదక్ ఆర్డీవో రమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భూక్య జ్ఞానేశ్వర్ , డిసిహెచ్ఎస్ డాక్టర్ శివదయాల్ , ఆయుష్ విభాగం మోహన్ రెడ్డి , జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్ ,విశిష్ట యోగ గురువు ఆకుల రవి తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా కలెక్టర్ ప్రతిమాసింగ్ జ్యోతి ప్రజ్వలనచేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు.“ఆరోగ్యవంతమైన వృద్ధాప్యం కోసం యోగ” అనే థీమ్తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో,జిల్లా కలెక్టర్ , ప్రతి మాసింగ్ ఇన్చార్జి.అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్ , మెదక్ ఆర్డీవో రమాదేవిలు స్వయంగా యోగా ఆసనాలు చేస్తూ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సొంతమవు తుందనిఆరోగ్యవంతమైన వృద్ధాప్యం కోసం యోగ” అనే థీమ్ తో ముందుకు సాగాలన్నారు మా నవ శక్తులన్నింటినీ ఏకం చేసే ఏకాగ్రత సాధించడం యోగాకే సాధ్యం అన్నారు. భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద యోగ అని పిలుపు నిచ్చారు.“యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదు... శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, క్రమశిక్షణతో కూడిన జీవన విధానం. ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకుని ఆరోగ్యవంత మైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలి. భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద యోగ” అని పేర్కొన్నారు. అనంతరం యోగాలో పాల్గొన్న ఆయుష్ అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు , క్రీడాకారులు క్రీడాభిమా నులతో కలెక్టర్ ఫోటో సెషన్ లో కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, విశిష్ట యోగ ఇన్స్ట్రక్టర్ దేవేందర్ రెడ్డి , పిడి ఆనందం , నరసింహులు , కొండల్ రెడ్డి ప్రజా ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, మండల అధికారులు , వైద్య సిబ్బంది, విద్యార్థులు, యువత, మహిళాలు, స్వచ్ఛంద సంస్థలు, యోగా సాధకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడలు వంచుతాం

- ఖరీఫ్ ధాన్యం ప్రతి గింజ కొనాల్సిందే
- కేంద్రాన్ని సాకుగా చూపితే వదిలేది లేదు - బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠరెడ్డి




**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 21:** ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిందేనని, కేంద్ర ప్రభుత్వాన్ని సాకుగా చూపి బాధ్యతల నుంచి తప్పించుకోవాలని చూస్తే బీఆర్ఎస్ పార్టీ తీవ్ర స్థాయిలో ఉ ద్యమిస్తుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి హెచ్చరించారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ..గత రెండేళ్లుగా ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈసారి పూర్తిగా చేతులెత్తివేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు అన్యాయం జరిగితే ప్రభుత్వ యంత్రాంగాన్ని స్తంభింపజేసేలా ఆందోళనలు చేపడతామని, ప్రతి గింజ కొనుగోలు అయ్యే వరకు తెలంగాణ రైతాంగానికి అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. అవసరమైతే తెలంగాణను స్తంభింపజేసి ప్రభుత్వ మెడలు వంచి ధాన్యం కొనుగోలు చేయించేలా ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఎన్నికల ముందు రైతుబంధు ఎకరాకు రూ.12 వేలుగా పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఆ హామీని అమలు చేయలేదని ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కేంద్రం కొనకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే ధాన్యం కొనాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్ నాయకులు, నేడు కేంద్రాన్ని సాకుగా చూపడం వారి దివాళాకోరుతనానికి నిదర్శనమన్నారు. సన్నధాన్యానికి క్వింటాల్కు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి రైతులను మోసం చేశారని విమర్శించారు. రైతులు పండించిన పంటను పూర్తిగా కొనుగోలు చేసే దమ్ము లేకపోయినా, కొన్ని రకాల వరి ధాన్యాలనే పండించాలని సూచించడం రైతులకు నష్టం కలిగించే చర్య అని పేర్కొన్నారు. తక్కువ దిగుబడి వచ్చే రకాల వైపు రైతులను మళ్లించడం ద్వారా కొనుగోలు భారం తగ్గించుకోవాలనే ప్రయత్నం జరుగుతోందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ కాకతీయ, కాళేశ్వరం వంటి పథకాల ద్వారా వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశామని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమంపై దృష్టి సారించి తన వైఖరిని మార్చుకోవాలని,లేకపోతే రైతుల నుంచి భారీ వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని తిరుపతిరెడ్డి హెచ్చరించారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

- యోగాతో శరీరక, మానసిక ప్రశాంతత



**అల్లాదుర్గం జూన్ 21 (ప్రజాజ్యోతి)**
అల్లాదుర్గం.. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రామా) ముస్లాపూర్ లో యోగ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో యోగ మాస్టర్ సంతోష్ కుమార్ , యోగ ట్రైనర్ శ్రీమతి ఉజ్వల శ్రీభారతి లు మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం ద్వారా ఎటువంటి అనారోగ్య సమస్యలు రావని అన్నారు. 30 నిమిషాలు యోగాకు సమయం కేటాయించడం ద్వారా వందేళ్లు ఆరోగ్యంగా జీవించే ఆస్కారం ఉందని పేర్కొన్నారు. మనిషి శరీరక మానసిక ప్రశాంతతకు యోగ తప్పనిసరి అవసరమని ఈ సందర్భంగా విద్యార్థులకు యోగ యొక్క ప్రత్యేకత, వివిధ ఆసనాలు చేసే విధానం, యోగ వల్ల కలిగే శారీరక మరియు మానసిక ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్లాదుర్గం సబ్-ఇన్స్పెక్టర్ శంకర్ గారు మాట్లాడుతూ, యోగ చేయడం వల్ల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని, విద్యార్థులు ప్రతిరోజూ యోగ సాధన చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. రమేష్, కరాటే మాస్టర్ మల్లేశం గారు, జనార్దన్, దేవానంద్, సంతోష్, గురుచరణం, యాదయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూ జే నాయకుడిని పరామర్శించిన మంత్రి దామోదర్ రాజానర్సింహా



**అల్లాదుర్గం జూన్ 21 (ప్రజాజ్యోతి)**
అల్లాదుర్గం..ఆందోల్ నియోజకవర్గ సీనియర్ పాత్రికేయుడు, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టిఖఔజే) మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కే. భూమయ్య కొద్ది రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ కు గురై బోయిన్ పల్లిలోని హెకా రిహబ్ హాస్పిటల్ లో చేరారు. ఈ సమాచారం తెలుసుకున్న రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహా ఆదివారం ఉదయం ఆసుపత్రికి చేరుకొని భూమయ్యను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. ప్రతిరోజు నివేదిక ఇవ్వాలన్నారు. ధైర్యం కోల్పోవద్దని అన్నివిధాలుగా అండగా ఉంటానని మంత్రి భరోసా ఇచ్చారు. మంత్రి వెంట టీయూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి, ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ తదితరులున్నారు.

## ప్రజలను గోస పెడుతున్న కాంగ్రెస్

- రాబోయేది బిఆర్ఎస్ సర్కారే
- మాజీ ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి





**చిన్నకోదూరు, జూన్21, (ప్రజాజ్యోతి):-**
రైతులకు సకాలంలో ఎరువులు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని, పండిన పంటలను సక్రమంగా కొనుగోలు చేయక రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని మాజీ ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి విమర్శించారు. ఎన్నికల సమయంలో మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ సర్కార్ ఆ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. మండల పరిధి కమ్మర్లపల్లి, మైలారం గ్రామాలలో జరుగుతున్న పోచమ్మ తల్లి ఉత్సవాలలో పాల్గొన్నారు. అనంతరం పార్టీ మాజీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య తో కలిసి మాట్లాడారు. కల్యాణలక్ష్మి పథకానికి తులం బంగారం ఇస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు కాంగ్రెస్ ప్రభుత్వం మంగళం పాడిందని ఎద్దేవా చేశారు.హరీష్ రావు కృషితో చిన్నకోదూరు మండలంలో రిజర్వాయర్ నిర్మాణం జరిగి సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. తాగునీటి ఇబ్బందులు తొలగిపోయాయనిత్వరలోనే చిన్నకోదూరు రైల్వే స్టేషన్ పనులు ప్రారంభం కానుండటంతో ప్రజల రైలు కల కూడా నెరవేరబోతుందన్నారు. మండల అభివృద్ధికి హరీష్ రావు చేసిన అభివృద్ధి పనులు చరిత్ర పుటల్లో నిలిచిపోతాయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని,మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాష్ట్రానికి మంచి రోజులు తీసుకురానుందని ధీమా వ్యక్తం చేశారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ములకల కనకరాజు, నాయకులు ఉమేష్ చంద్ర, కొండం రవీందర్ రెడ్డి, కాల్వ ఎల్లయ్య, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, చెట్టుపల్లి భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భార్య భర్తలు మృతి

**కొండపాక : జూన్ 21 (ప్రజా జ్యోతి):-** రోడ్డు ప్రమాదం లో భార్య భర్తలు మృతి చెందిన విషాదకర సంఘటన కుకునూర్ పల్లి మండల లకుడారం గ్రామంలో చోటు చేసుకుంది. పోలిసులు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా దండుపల్లి మండలం కొండపూర్ గ్రామానికి చెందిన చందనగిరి మహేందర్ (29) అతని భార్య చందనగిరి దీక్ష (23) లు హైదరాబాద్ నుంచి స్వగ్రామం కొండపూర్ కు తన ద్వీచక్ర వాహనం పైన వేళ్తుండగా మార్గమధ్యలో సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి మండల లకుడారం గ్రామ శివారులోని మల్లన్న వనం వద్ద రాగనే ముందు వెళ్తున్న టాక్టర్ అజాగ్రత్త నిర్లక్ష్యంగా సడన్ బ్రేక్ వేయ్యడంతో వేనుక ద్విచక్ర వాహనం టాక్టర్ ను ను ఢీకోట్టడంతో ద్విచక్ర వాహనం పైన ఉన్న మహేందర్ కి తలకి తీవ్ర గాయాలై అక్కడిక్కడే మృతి చెందగా తీవ్రంగా గాయపడ్డ దీక్ష ను స్థానికులు 108 సహాయంతో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందినది . ప్రమాదానికి కారణం అయిన టాక్టర్ డ్రైవర్ నాగపూరి స్వామి పై మృతుల కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దార్యాప్తు చేస్తున్నారు.

## రూప్ ఖాన్‌పేట్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం..

- యోగతో ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యం
- అనసూయ శ్యాంసుందర్





**పరిగి, జూన్ 21 (ప్రజాజ్యోతి) :** అంతర్జాతీయ యోగా దినో త్సవాన్ని పురస్కరించుకుని పరిగి మండలంలోని రూఫ్ ఖాన్‌పేట్ గ్రామంలో శనివారం ఉదయం యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ప్రాం గణంలో బీజేపీ పరిగి మండల రూరల్ అధ్యక్షురాలు అనసూయ శ్యాంసుందర్, ఆధ్వర్యంలో జరి గిన ఈ కార్యక్రమంలో గ్రామ స్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల యోగాసనాలు చేశారు. ప్రతిరోజూ కనీసం గంటసేపు యోగా సాధన చేయడం ద్వారా అనేక రోగాలకు దూరంగా ఉండటంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని యోగ గురువులు వివరించారు. ప్రపంచానికి యోగాను పరిచయం చేసిన భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని కొని యాడుతూ భారతీయ సనాతన ధర్మ విలువలను యోగా ద్వారా ఆచరించాలని పిలుపునిచ్చారు. ఉదయం 6 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ఉగ్ర నరసింహ, బీజేపీ నాయకులు పాండురంగం, నరసింహ, వెంకటేష్, నరేష్, భీమయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై యోగా దినోత్సవాన్ని విజయవంతం చేశారు.

## ఆరోగ్య ప్రదాయిని యోగా

- తాండూరులో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు
- ప్రజలతో కలిసి యోగాసనాలు చేస్తున్న ఎమ్మెల్యే
- నిత్యం యోగాతో ఆరోగ్యం పదిలం
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి





**తాండూరు జూన్ 20 ప్రజా జ్యోతి :** తాండూరు పట్టణంలోని విలియమూన్ హై స్కూల్ ప్రాం గణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోజు పతంజలి యోగా సమితి ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన సామూ హిక యోగా సాధన కార్యక్రమం లో తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ముఖ్య అతిథు లుగా పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికా రులతో కలిసి యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం యోగా చేస్తే మన ఆరోగ్యం పదిలంగా ఉంటుందని సూచించారు. మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వానికి యోగా సానాలు అద్భుతమైన ఫలితాలు ఇస్తుందని చెప్పారు. మానసిక ఒత్తిడిని జయించడం కోసం నిత్యం యోగా చేయడం అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. యోగా అనేది కేవలం ఒక రోజు చేసే ప్రక్రియ కాదని అది నిరంతర సాధనగా మార్చుకోవాలని సూచించారు. తాండూరు నియోజకవర్గ ప్రజలందరూ ఆరోగ్యకరమైన జీవనాన్ని సాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజా బాల్ రెడ్డి, పతంజలి యోగా సమితి ప్రతినిధులు ప్రవీణ్ కుమార్, లక్ష్మణ్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, పట్టణ ప్రముఖులు, మహిళలు తదితరులు ఉన్నారు.

## యోగ మానసిక ప్రశాంతతనిస్తుంది

- సర్పంచ్ నాగరాజు యాదవ్




**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూన్ 21 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని మందిపాల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ నాగరాజ్ యాదవ్,మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు రామచందర్ ఆధ్వర్యంలో యోగ డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. యోగ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి రామచందర్, గ్రామ సర్పంచ్ నాగరాజ్ యాదవ్ మాట్లాడుతూ.యోగ భారతీయ జీవన విధానంలో శారీరక,మానసిక మరియు ఆధ్యాత్మిక సమతుల్యతను సాధించడానికి ఉపయోగపడుతుందని, ఎస్‌టిఏవై ద్వారా మానసిక ప్రశాంతత, ఒత్తిడి, ఆందోళనలను తగ్గించి మానసిక స్థితిని, శారీరక దృఢత్వాన్ని మెరుగుపరుస్తుందని అన్నారు. అంతేకాకుండా రక్తపోటును అదుపులో ఉంచుతూ గుండెను కాపాడుతూ రోగనిరోధక శక్తిని పెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రామంతపూర్ డివిజన్‌లో ఘనంగా యోగా కార్యక్రమాలు







**ఉప్పల్, జూన్ 21, (ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ఈరోజు రామంతపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ కమిటీ హాల్ మరియు రామ్ శంకర్ నగర్ ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా యోగా ద్వారా ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, జీవనశైలిలో క్రమశిక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా రామంతపూర్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు, వేదాంతరామం, తిండేరు హనుమంతరావు, జగన్ యాదవ్, తుటు నరసింహ, సురేష్, ఇటికల వెంకటేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కనుమరుగు కానున్న తాండూరు జిల్లా ఆసుపత్రి

- నియామకాలు నిధులు అన్ని కట్ ! - తాండూర్ ప్రజలకు దూరం కానున్న వైద్య సేవలు
- చాప కింద నీరులా మూసివేసే ప్రణాళిక - కోడంగల్‌కు తరలిపోనున్న జిల్లా ఆస్పత్రి?



**తాండూరు జూన్ 21 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లాలోని అత్యంత ఆదరణ పొందిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి మూత పడే గండం పొంచి ఉందని చెప్పక తప్పదు. ఎంతోమంది పేదలకు వైద్య సేవలు అందిం చిన జిల్లా ఆసుపత్రి ఇక రానున్న మూడేళ్ల కాలంలో పూర్తిగా కనుమరుగు కానున్నదనే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటైన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి 1999లో 200 పడకల సామ ర్థ్యంతో ఇన్ పేషెంట్ (24 గంటల పాటు వైద్య సేవలు పొందే విధంగా) సౌకర్యం కలిగిన వైద్య సేవలు అందించేందుకు అప్పట్లో ప్రారంభమైంది. కానీ ఇదంతా ఒకప్పటి మాట మాత్రమే అనేది చరిత్రలో నిలిచిపోనున్నది. అత్యధికంగా కార్మికులు ఉన్న తాండూరు ప్రాంతానికి మంజూరైన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వేలాది మందికి వైద్య సేవలు అందించింది. ఇప్పుడు అది కేవలం తెరమీద మాత్రమే కనిపిస్తుంది ఆసుపత్రి ఉన్నట్లు మొత్తం ఒక ప్రణాళిక బద్ధంగా ఏమాత్రం బయటపడకుండానే కనుమరుగు కావడం ఖాయంగా కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశబ్దకాలం గడిచిన తదనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో కొడంగల్ ప్రాంతానికి మెడికల్ కాలేజీ మంజూరు కావడంతోనే ఇదంతా వ్యవహారం తాండూరు జిల్లా ఆసుపత్రికి చుట్టుకుంది. అక్కడ మెడికల్ కాలేజీ అన్ని అనుమతులు పొందాలంటే అవుట్ పేషెంట్ ఇన్ పేసెంటు నమోదు అత్యధికంగా కావలసి ఉండడంతో జిల్లాస్పత్రిలో నమోదవుతున్న పేషంట్ల వివరాలన్నీ కోడంగల్ మెడికల్ కళాశాలలో నమోదు అవుతుండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. లేనిది ఉన్నట్లు ఉన్నది లేనట్లు తెర వెనక సాగుతున్న ఈ వ్యవహారం తాండూరు జిల్లా ఆసుపత్రి నీ మూసివేసే స్థాయికి తీసుకెళుతుంది. ఎన్నో నాపరాతి గనులు, పరిశ్రమలు పెద్ద పెద్ద సిమెంటు కర్మాగారాలు ఉన్న ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగపడే జిల్లా ఆసుపత్రికి గండం పొంచి ఉందని చెప్పక తప్పదు. మరోవైపు కోడంగల్ ప్రాంతంలో మెడికల్ కళాశాల మంజూరు కావడంతో జిల్లా ఆసుపత్రి సేవలు కూడా అక్కడికే తరలిపోతాయని సంకేతాలు కూడా కనిపిస్తున్నాయి. తాండూరు జిల్లా ఆసుపత్రిలో వైద్య సేవలు పొందిన కొందరి రోగులకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్కు తరలించేవారు. ఇప్పుడు అది ఉల్టా పల్టా కానున్నది. తాండూరు కు వచ్చే అత్యవసర వైద్య సేవల కోసం కోడంగల్ కు వెళ్లిన తదుపరి హైదరాబాద్కు రెఫర్ చేసే ప్రక్రియ మొదలుకానుందని తెలుస్తుంది. ప్రస్తుతం జిల్లా ఆసుపత్రి కి రావలసిన నిధులు నియామకలను కూడ ప్రభుత్వం పూర్తిగా నిలిపివేశారనే సమాచారం కనిపిస్తుంది.

## వీరశైవ సమాజం పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవం

- నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు చెప్పిన ఎమ్మెల్యే
- సంఘం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించాలి
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి





**తాండూర్ జూన్ 21 ప్రజా జ్యోతి :** తాండూరు పట్టణంలోని వీరశైవ సమాజం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం పట్టణ శివారులోని వీరశైవ సమాజ్యం కళ్యాణమంట పంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం వారు మాట్లాడుతూ వీరశైవ సమాజ అభివృద్ధి కోసం నూతన పాలకమండలి సభ్యులు నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కుల, మతాలకతీతంగా సమాజంలోని పేద, వెనుకబడిన వర్గాల అభ్యున్న తికి నూతన కార్యవర్గం సహాయ సహకారాలు అందించాలని కోరారు. సంఘం చేపట్టే సేవా కార్యక్రమాలకు మా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. నాయకత్వం అంటే కేవలం పదవి కాదు అనే విదంగా నూతన కార్యవర్గం ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది అన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వీరశైవ సమాజ అధ్యక్షుడు తంబాకు చంద్రశేఖర్, కార్యదర్శి వాలి శాంత్ కుమార్ లు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని చెప్పారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో ముందుకు వెళ్తామని చెప్పారు. తదుపరి వచ్చిన అతిథులకు శాలువాతో సన్మానించి మెమోటోలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజా బాల్రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ నర్సిములు, బిఆర్ఎస్ పార్టీ తాండూరు నియోజకవర్గం ఇంచార్జి శ్రీశైల్ రెడ్డి,కౌన్సిలర్లు రూప రుద్ర పాటిల్, సుప్రీత కరుణాకర్, అంతారం కిరణ్, వాలి వినోద్ కుమార్,దినేష్ కుమార్,గౌరవ అతిథులు మఠం నీలకంఠయ్య, మడపతి చంద్రశేఖర్, కిరణ్ కుమార్, చంద్రకాంత్, శివశంకర్, బసన్న,ఆర్ బస్వ రాజ్, జొన్నల బస్వరాజ్, గాజుల సిద్దేశ్వర్,కిరణ్ కుమార్, కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నాయకులు వీరసేవ సమాజం ప్రముఖులు, ఉపాధ్యక్షులు శెట్టి భాస్కర్, సహాయ కార్యదర్శి అడ్కి శశాంక్, కోశాధికారి కందనెల్లి ప్రకాష్, కార్యవర్గ సభ్యులు ఘనపూర్ శంకర్, వాలి శాంత్ కుమార్, లింగదల్లి రవికుమార్, చంద్రకాంత్, డాక్టర్ సంపత్ కుమార్, కిరణ్ కుమార్, భద్రప్ప, ఆర్ బస్వరాజ్, బొబ్బిలి గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్ చెరువులో దూకి వివాహిత ఆత్మహత్య

అనారోగ్య సమస్యలతో మనస్తాపం.. అంజయ్య నగర్‌లో విషాదం





**బోయిన్ పల్లి, జూన్ 21 (ప్రజాజ్యోతి) :** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హాస్మత్‌పేట్ బోయిన్ చెరువులో దూకి ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. అంజయ్యనగర్‌కు చెందిన కవిత (35) తన భర్తతో కలిసి బోయిన్‌పల్లి కూరగాయల మార్కెట్‌లో వ్యాపారం చేస్తూ జీవనం సాగించేది. పోలీసుల వివరాల ప్రకారం, గత రెండేళ్లుగా కవిత అనారోగ్య సమస్యలతో బాధపడుతుండగా, ఆరోగ్య పరిస్థితి కారణంగా మానసికంగా కుంగిపోయి కుటుంబంలో తరచూ విభేదాలు చోటుచేసుకున్నట్లు తెలిసింది. ఇటీవల అనారోగ్య సమస్యలు మరింత తీవ్రం కావడంతో జీవితంపై విరక్తి చెంది హాస్మత్‌పేట్‌లోని బోయిన్ చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న అల్వాల్ పోలీసులు విపత్తు నిర్వహణ విభాగం సిబ్బంది సహాయంతో చెరువులో ఉన్న మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కవిత మృతితో అంజయ్యనగర్ పరిసర ప్రాంతాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## రాష్ట్రంలో రైతు బంధు బంద్కై, రాహుల్ బందు పెరిగింది

- మహిళలను కోటీశ్వరులుగా చేయడం కాదు, మొదట లక్షాధికారులను చెయ్
- రాష్ట్రంలో ఉన్న 1 కోటి 65 లక్షల మంది మహిళల ఖాతాలలో, ఒక్కొక్కరికి 1.50 లక్షలు వేస్తే నేను శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటా
- ఎస్ఐఆర్ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని ప్రభుత్వంగా ఉండాలి
- రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం
- శంషాబాద్‌లో ఎస్ఐఆర్ పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రులు కేసీఆర్,సబితా రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**రాజేంద్రనగర్, జూన్ 21 (ప్రజా జ్యోతి) :** రాష్ట్రంలో రైతు బంధు బంద్కై, రాహుల్ బందు పెరిగిందని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. శంషాబాద్ లో కేటీఆర్ పర్యటన సందర్భంగా కొత్వాల్ గూడ, శంషాబాద్ డివిజన్ల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొనమొల శ్రీనివాస్, కొలను ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీ ఔటర్ రింగ్ రోడ్డు నుండి బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి కేటీఆర్ హాజరై బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం శంషాబాద్‌లోని కన్వెన్షన్‌లో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ పై శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రులు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి, మాజీ శాసన మండలి చైర్మన్ స్వామి గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మాజీ స్పోర్ట్స్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి ఎస్ఐఆర్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పార్టీలు మారిన ఎంతమంది గోడలు దూకిన బిఆర్ఎస్ కార్యకర్తలు మాత్రం ఎక్కడ పోలేదన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా రాజేంద్రనగర్ లో ఎగిరేది గులాబీ జెండే అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, 100 రోజుల్లోనే అమలు చేస్తామని చెప్పి ఇప్పటికీ రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే ఎదురు దాడులు చేస్తూ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం లేదని మాఫియా నడుస్తుందన్నారు. భూమాపియా, ఇసుక మాఫీయా, మైనింగ్ మాఫీయా మంత్రులే మాఫియా కు ఎడ్డుగా మారారు అన్నారు. దండుపాలెం బ్యాచ్ ముఠాకు హెడ్గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారన్నారు. హైడ్రాన్ తీసుకువచ్చి పేదల ఇండ్లను కూల్చ డం ఏ లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రి ఉన్న సమయంలో లక్షలాది ఇల్లు కట్టి పేద ప్రజలకు ఇచ్చిన రోజులు ఉన్నాయన్నారు కానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే ఎక్కడ ఒక ఇల్లు కూడా కట్టలేదు కానీ, మూసి ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లను మాత్రం కూల్చివేసి వారి బతుకులు రోడ్డు పడేసారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఇది ఒక ఆమెను కూడా అమలు చేయడానికి నిధులు లేవని చెప్పుకునే ముఖ్యమంత్రి తన కూర్చుని కాపాడుకోవడానికి మాత్రం రాహుల్ గాంధీకి కోట్లాది రూపాల మూటలు పంపుతున్నారన్నారు. రాష్ట్రంలో రైతుబంధు మాయమై రాహుల్ బందు మొదలైంది అన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు కోటీశ్వరులు చేస్తామని చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజేంద్రనగర్ వేదికగా సవాలు విసురుతున్నానని కోటీశ్వరుడు చేయడం పక్కనపెట్టి, మహిళలకు నెలకు ఇస్తాన్న ?2500 రూపాయలు చొప్పున ఐదు సంవత్సరాలకు ?1,50,000 అవుతుందని, రేవంత్ రెడ్డికి దమ్ముంటే నన్ను కేసీఆర్‌ను తిట్టడం కాకుండా రాష్ట్రంలో ఉన్న కోటి 65 లక్షల మంది మహిళల ఖాతాలలో 1.50 లక్షలు వేస్తే నేను శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటాను అన్నారు.ఎస్ఐఆర్ అనేది కొత్త కాదని ఇంతతో 2002 సంవత్సరంలో కూడా జరిగిందన్నారు. దీనిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలన్నారు. ఏజెంట్లు ఓటర్ లిస్ట్ లో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు పోకుండా బిఎల్ఓ లతో సమన్వయం చేసుకొని, చనిపోయిన వాళ్ళు ఓట్లను తొలగించి అర్హులైన ఓటర్ల ఓటును నమోదు చేయించాలన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేస్తే రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్ పార్టీ గెలిచి,తిరిగి ముఖ్యమంత్రిగా కేసీఆర్ అవ్వడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, తదితరులు పెద్ద సంఖ్య పాల్గొన్నారు.





## పరిగి కోర్టు ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవం..



**పరిగి, జూన్ 21 (ప్రజా జ్యోతి) :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని పరిగి కోర్టు ఆవరణలో హైకోర్టు ఆదేశాల మేరకు జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప ఆధ్వర్యంలో యోగా డే కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ యోగాసనాలు చేసి యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన జడ్జి నాగుల శిల్ప, యోగా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని కొనసాగించవచ్చని సూచించారు. కార్యక్రమంలో అడ్వకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భక్త కుమార్, జనరల్ సెక్రటరీ ఈ. రాజేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు రవీందర్, యోగా గురువు కిష్టయ్య, పరిగి ఎస్ఐ మోహన కృష్ణ, స్పోర్ట్స్ సెక్రటరీ అలీమొద్దీన్, ఆనంద్ గౌడ్, వెంకటరా ములు, నరేందర్ యాదవ్, శ్రీశైలం, గౌస్ పాషా, కోర్టు సిబ్బంది, కోర్టు పీసీలు తదితరులు పాల్గొన్నారు. యోగా ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## తెలంగాణ రాష్ట్ర మార్గదర్శకుడు ప్రొఫెసర్ జయశంకర్

- జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రముఖులు
- తెలంగాణ ముద్దుబిడ్డ జయశంకర్ సార్
- చేవెళ్ళ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**తాండూరు జూన్21 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర మార్గ దర్శకుడు అందరి మననాలు పొందిన ప్రొఫెసర్ జయశంకర్ అందరికీ ఆదర్శనీయుడని చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండ విశ్వేశ్వర రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రోజు తాండూర్ పట్టణంలోని తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పలువురు ప్రముఖులు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో కలలు కన్నా మహనీయుడు మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్రములోని యావత్తు ప్రజల ఆదరణ పొందిన మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,తెలంగాణ ఉద్యమకారులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు రమేష్ కుమార్ , తాండూరు పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్,జిల్లా ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి దోమ కృష్ణ, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ స్ఫూర్తిని కొనసాగిస్తాం

- ఎమ్మెల్యే కాలె యాదయ్య
- చేవెళ్లలో ఘనంగా జయశంకర్ సార్ వర్ధంతి



**చేవెళ్ల జూన్ 21(ప్రజా జ్యోతి) :** తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య సీఎం కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలను చేవెళ్ల మండల విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు పార్టీల నేతలు చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జయశంకర్ తన జీవితాన్ని రాష్ట్ర సాధన కోసం పూర్తిగా అంకితం చేశార న్నారు. ఆయన జీవితమంతా తెలంగాణ కోసం కలలు కంటూ, ఉద్యమానికి మార్గదర్శనం చేశారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను, స్ఫూర్తిని కొనసాగిస్తామని, అందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్, కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, మంగలి కల్యాణి యాదగిరి, బక్కారెడ్డి మాధవి యాదిరెడ్డి, కె.మంగమ్మ మల్లేష్, మద్దెల శ్రీనివాస్, డి.గోపాల్ రెడ్డి, కృష్ణా నాయక్, తాళ్లపల్లి నర్సింలు, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, పిఎసిఎస్ చైర్మన్లు, దేవర వెంకటరెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ లొంక శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా, డిసిసి ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరిధర్ రెడ్డి, ఎర్రోని గూడ మల్లేష్, రామన్నగూడ, ప్రభాకర్, ఖదీర్, సీనియర్ జర్నలిస్ట్ వి, శ్రీనివాస చారి,విశ్వకర్మ సంఘం నాయకులు శ్రీనివాస చారి,ఆనంద్ చారి, శేఖర్ చారి తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్‌లో ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సు దగ్ధం

- కాలిన వాసనతో అప్రమత్తమైన డ్రైవర్
- భారీ ప్రమాదం నుంచి ప్రయాణికుల రక్షణ
- ఎలక్ట్రిక్ బస్సులు సురక్షితమేనా?
- భద్రతా ప్రమాణాలపై చర్చ

కరీంనగర్ క్రైం,జూన్ 21,ప్రజాజ్యోతి: కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగిన ఘటన ఆదివారం ఉదయం తిమ్మాపూర్ మండలం అలుగునూరు వద్ద చోటుచేసుకుంది.అయితే డ్రైవర్ అప్రమత్తతతో వ్యవహరించడంతో బస్సులో ఉన్న సుమారు 41 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పింది. కరీంనగర్ 2 డిపోకు చెందిన ఎలక్ట్రానిక్ బస్సు ఆదివారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో కరీంనగర్ బస్టాండ్ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన ఎలక్ట్రిక్ బస్సు అలుగునూరు సమీపానికి చేరుకున్న సమయంలో ప్రయాణికులకు కాలిన వాసన రావడం ప్రారంభమైంది.దీనిని గమనించిన డ్రైవర్ వెంటనే బస్సును రోడ్డు పక్కకు నిలిపి, ప్రయాణికులందరినీ అత్యవసరంగా కిందకు దించాడు.ప్రయాణికులు దిగిన కొద్ది సేపటికే బస్సు కింది భాగం నుంచి పొగలు రావడం మొదలై,అనంతరం భారీ మంటలు చెలరేగాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో బస్సు పూర్తిగా అగ్నికి ఆహుతైంది.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 41 మంది





ప్రయాణికులు ఉన్నట్లు డ్రైవర్ తెలిపారు. అందరూ సురక్షితంగా బయటపడటంతో ఆర్టీసీ అధికారులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

ఎలక్ట్రిక్ బస్సులు సురక్షితమేనా?

ఈ ఘటనతో ఎలక్ట్రిక్ బస్సుల భద్రతపై మళ్లీ చర్చ మొదలైంది.అయితే నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇలాంటి ఘటనలు అరుదుగా జరుగుతాయని,ఎలక్ట్రిక్ వాహనాలు సాధారణంగా కఠిన భద్రతా ప్రమాణాలతోనే తయారవుతాయని చెబుతున్నారు.బ్యాటరీల్లో సాంకేతిక లోపాలు,విద్యుత్ వ్యవస్థలో షార్ట్ సర్క్యూట్,నిర్వహణలో నిర్లక్ష్యం లేదా యాంత్రిక సమస్యల వల్ల అప్పుడప్పుడు మంటలు చెలరేగే అవకాశం ఉన్నప్పటికీ,వాటి ఆధారంగా మొత్తం ఎలక్ట్రిక్ వాహనాల భద్రతను ప్రశ్నించడం సరైంది కాదని నిపుణులు పేర్కొంటున్నారు.అయితే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు బస్సుల బ్యాటరీ వ్యవస్థలు,వైరింగ్, అగ్నిమాపక భద్రతా పరికరాలను తరచూ తనిఖీ చేయాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. కరీంనగర్ ఘటనలో డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని,ఇది భద్రతా ప్రమాణాల అమలుకు ఒక హెచ్చరికగా భావించాలని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు.

బస్సులో ఏదో కాలిన వాసన వచ్చినట్లు గుర్తించాను.... డ్రైవర్ గోవింద్ ప్రశాంత్ కరీంనగర్ బస్టాండ్ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన తర్వాత సుమారు 15 నిమిషాలకే బస్సులో ఏదో కాలిన వాసన వచ్చినట్లు గుర్తించాను.అదే సమయంలో కొంతమంది ప్రయాణికులు కూడా వాసన గురించి చెప్పారు. వెంటనే అప్రమత్తమై బస్సును అలుగునూరు వద్ద రోడ్డు పక్కకు నిలిపి,అందరినీ కిందికి దించాను. ప్రయాణికులు దిగిన కొద్దిసేపటికే బస్సు కింది భాగం నుంచి పొగలు రావడం ప్రారంభమైంది. వెంటనే అధికారులకు సమాచారం ఇచ్చా,కొద్ది నిమిషాల్లోనే మంటలు భారీగా వ్యాపించాయి. అయితే ప్రయాణికులందరినీ ముందుగానే కిందికి దించడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. బస్సులో మొత్తం సుమారు 41 మంది ప్రయాణికులు ఉన్నారు.వారి భద్రతే మొదటి ప్రాధాన్యతగా భావించి వెంటనే చర్యలు తీసుకున్నా,అందరూ సురక్షితంగా బయటపడటం సంతోషంగా ఉంది.

## మెడికవర్ ఆస్పత్రిలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

కరీంనగర్ టౌన్, జూన్ 21( ప్రజాజ్యోతి ) అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రిలో ఆదివారం యోగా డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని యోగా ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా




ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ... ఆరోగ్యకరమైన జీవన విధానానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రత్యేకతను వివరిస్తూ, ప్రస్తుత కాలంలో ఒత్తిడి, అనారోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు. యోగా ద్వారా మనసుకు ప్రశాంతత, శరీరానికి దృఢత్వం లభిస్తాయని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది అందరూ క్రమం తప్పకుండా యోగా చేయాలని, ప్రజల్లో కూడా ఆరోగ్యంపై అవగాహన పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రవి కుమార్, డాక్టర్ లోకేష్ (ఫిజీషియన్), ఆచార్య బి. రామకృష్ణ గౌడ్, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, హెచ్ఆర్ ఈశ్వర్ ,దాసరి చంద్రశేఖర్ ,నర్సింగ్ సిబ్బంది మరియు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## అనంతారంలో యోగాడే కార్యక్రమం

ఇల్లంతకుంట జూన్ 21(ప్రజాజ్యోతి) యోగ డే సందర్భంగా అమృత సరోవర్ చిట్టి వానికుంట వద్ద రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామ సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం ఆధ్వర్యంలో ఆదివారం రోజు యోగా



కార్యక్రమం నిర్వహించినరూ ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి మనిషి తన జీవితంలో యోగ చేయడం తప్పనిసరిగా చేసుకోవాలని యోగ చేయడం వల్ల మనిషి ఆరోగ్యంగా ఉంటాడని ఎలాంటి వ్యాధులు సంభవించవని యోగ ప్రతిమనిషి జీవితంలో భాగం కావాలని కోరారు ఈ కార్యక్రమంలో మచ్చ పారిశ్రామిక సంఘం చైర్మన్ చొప్పరి రామచంద్రం ఉప సర్పంచ్ కదం జయంత్ కుమార్ వార్డు సభ్యులు మాజీ సర్పంచ్ చల్ల నారాయణ కుల సంఘాల అధ్యక్షులు అంగన్వాడి టీచర్ సీఏలు ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ పెద్దలు అందరూ పాల్గొని యోగ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇల్లంతకుంట పోలీసుల ఆధ్వర్యంలో యోగాదినోత్సవం

ఇల్లంతకుంట జూన్ 21(ప్రజాజ్యోతి) యోగా శారీరక,మానసిక,ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పెంపొందించే సమగ్ర జీవన విధానమని ఎస్సెలు అశోక్,లక్పతి అన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో యోగా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు,సిబ్బంది,విద్యార్థులతో కలిసి



యోగాసనాలు వేశారు ఈ సందర్భంగా ఎస్సై సిరిసిల్ల అశోక్ మాట్లాడుతూ భారతీయ తత్వం ప్రతిపాదించే సార్వత్రిక విలువల మాదిరిగానే యోగ కూడా విశ్వవ్యాప్త భావనలను,ప్రాపంచిక దృక్పథాన్ని బోధిస్తుందన్నారు.యోగాలోని శక్తి,ప్రాముఖ్యత,రోగనిరోధక సామర్థ్యాన్ని గుర్తించిన ప్రపంచ దేశాల ప్రజలు దానిని తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకుంటున్నారని తెలిపారు.యోగా ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఏఎస్ఐలు,హెడ్ కానిస్టేబుళ్లు,కానిస్టేబుళ్లు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ,జూన్,21:ప్రజాజ్యోతి. విజయవాడలో కొలువై ఉన్న ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని ఆదివారం వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, దర్శించుకున్నారు. వారితో పాటు వేములవాడ మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు కూడా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు



మాట్లాడుతూ మాట్లాడుతూ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారిపై కనకదుర్గమ్మ ఆశీస్సులు ఉండాలని అలాగే వేములవాడ పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు, రైతంగం ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని తాము ప్రత్యేకంగా ప్రార్థించామని ఆయన పేర్కొన్నారు. దర్శనానంతరం ఆలయ అధికారులు మున్సిపల్ చైర్‌పర్సన్ పుల్కం రాజుకు, ప్రజాప్రతినిధులకు అమ్మవారి శేష వస్త్రంతో వారిని సత్కరించి, వేద ఆశీర్వచనాలతో పాటు స్వామివారి లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

## యోగా జీవన విధానం.. జీవన శైలి వ్యాధులకు పరిష్కారం

- ప్రపంచ శ్రేయస్సుకు యోగాను అనుసంధానం చేసిన ఘనత ప్రధాని మోదీదే
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్ బ్యూరో,జూన్ 21 (ప్రజాజ్యోతి): భారతదేశాన్ని ప్రపంచం "యోగ భూమి"గా గుర్తించిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. నేటి ప్రపంచం ఒత్తిడి, ఆందోళన, జీవన శైలి వ్యాధులతో సతమతమవుతోందని, వాటికి సహజమైన మరియు సమర్థవంతమైన పరిష్కారం యోగానేనని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ దినచర్యలో యోగాను భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్‌లో ఆదివారం నిర్వహించిన యోగా కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, పలువురు కార్పొరేటర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదని, శరీరం, మనస్సు, ఆత్మలను ఏకం చేసే జీవన విధానమని తెలిపారు. శరీరం, మనస్సు, ఆలోచనలు, ఆత్మ మధ్య సమన్వయం సాధించడమే యోగా ప్రధాన లక్ష్యమని చెప్పారు.భారతీయ ఋషులు వేల సంవత్సరాల క్రితమే యోగాను ప్రపంచానికి అందించారని, అది భారతీయ సంస్కృతి అందించిన అమూల్యమైన కానుక అని పేర్కొన్నారు. ప్రపంచంలోని అనేక దేశాలు సాంకేతికత, ఆర్థికాభివృద్ధికి గుర్తింపు పొందినా, భారతదేశం మాత్రం యోగాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు.ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్, జీవన శైలి వ్యాధులకు యోగా సహజ పరిష్కారంగా నిలుస్తోందని చెప్పారు. యోగా కోసం ఖరీదైన పరికరాలు లేదా పెట్టుబడులు అవసరం లేదని, కేవలం సంకల్పం ఉంటే సరిపోతుందని అన్నారు.ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయిస్తే శరీరం దృఢంగా ఉండటంతో పాటు మనస్సు ప్రశాంతంగా మారుతుందని, ఆలోచనా శక్తి, పనితీరు మెరుగుపడతాయని, రోగనిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. కరోనా మహమ్మారి సమయంలో యోగా, ప్రాణాయామం ప్రాముఖ్యతను ప్రపంచం గుర్తించిందని గుర్తుచేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో యోగా ప్రపంచవ్యాప్త ఉద్యమంగా మారిందన్నారు. 2014లో ఐక్యరాజ్య సమితి వేదికగా మోదీ చేసిన ప్రతిపాదనకు 177 దేశాలు మద్దతు తెలపడంతో జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించారని చెప్పారు. ప్రస్తుతం 190కు పైగా దేశాల్లో కోట్లాది మంది యోగా చేస్తున్నారని తెలిపారు.యోగ చేస్తే రోగం దూరం" అనే సందేశాన్ని ప్రతి కుటుంబం ఆచరణలో పెట్టాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా దోహదపడుతుందని బండి సంజయ్ అన్నారు.అనంతరం నేడు నిర్వహిస్తున్న నీట్ రీ-ఎగ్జామ్‌కు హాజరవుతున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షలకు ఎలాంటి అంతరాయం కలగకుండా యోగా కార్యక్రమాలను ఉదయాన్నే పూర్తి చేశామని, విద్యార్థుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.







## నాగారం కోదండరామస్వామి ఆలయ అభివృద్ధిపై మాజీ గవర్నర్‌తో చర్చ

కోనరావుపేట, జూన్ .21(ప్రజాజ్యోతి) కొనరావుపేట మండలం, నాగారం గ్రామంలోని ప్రసిద్ధ కోదండరామస్వామి ఆలయ అభివృద్ధి కోసం ఆలయ కమిటీ సభ్యులు ఈరోజు మాజీ గవర్నర్, కేంద్ర మాజీ మంత్రివర్యులు చేన్నమనేని విద్యాసాగర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీ కోదండరామస్వామి ఆలయ ప్రస్తుత పరిస్థితులు, ఆలయ అభివృద్ధి పనులు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, అలాగే ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న హనుమాన్ విగ్రహానికి సంబంధించిన వివరాలను విద్యాసాగర్ రావు కు వివరించారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సహకారం అందించాలని కోరారు.

ఆలయ అభివృద్ధికి సంబంధించిన అంశాలను శ్రద్ధగా విన్న విద్యాసాగర్ రావు, నాగారం గ్రామ ప్రజల ఆధ్యాత్మిక భావాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. గ్రామంలోని ఆలయాలు సామాజిక ఐక్యతకు, సాంస్కృతిక పరిరక్షణకు కేంద్ర బిందువులుగా నిలుస్తాయని పేర్కొన్నారు.



అనంతరం ఆలయ కమిటీ సభ్యులు విద్యాసాగర్ రావు ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీ కోదండరామస్వామి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యకర జీవనం సాధ్యం : ప్రభుత్వ విప్ విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 21 ప్రజా జ్యోతి; యోగా ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, ప్రతి ఒక్కరి జీవితంలో



యోగా భాగం కావాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ఆయుష్ విభాగం, జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో "ఆరోగ్యకర వృద్ధాప్యం కోసం యోగా" అనే అంశంతో నిర్వహించిన యోగా శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులతో కలిసి యోగా ఆసనాలు వేసి యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రభుత్వ విప్‌కు అధికారులు మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి యోగా శిబిరాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ, యోగాకు భారతదేశమే పుట్టినిల్లని, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా యోగా విస్తరించడం దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. ప్రాచీన కాలం నుంచే యోగా మన జీవన విధానంలో భాగమైందని, దీని ద్వారా ఒత్తిడి లేని ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకోవచ్చని తెలిపారు. యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాకుండా మానసిక స్థిరత్వాన్ని పెంపొందించే జీవన విధానమని అన్నారు. నేటి సమాజంలో పెరుగుతున్న ఒత్తిళ్లు, అశాంతి, అస్థిరతలను అధిగమించేందుకు యోగా ఎంతో ఉపయోగపడుతుందని, "మందులు వద్దు... ఆసనాలు ముద్దు" అనే భావనతో ప్రతి ఒక్కరూ యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, డీసీపీ, పోలీసు అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఆయుష్ శాఖ అధికారులు, యోగా శిక్షకులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, యోగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు ముస్తాబాద్ పోలీసుల ప్రత్యేక తనిఖీలు

ముస్తాబాద్, జూన్ 21 ( ప్రజా జ్యోతి ): మాదకద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత స్థాయిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. కిరాణా షాపులు, పాన్ షాపులు, బస్టాండ్లు, హాస్టళ్లు, పాఠశాలలు, కళాశాలల్లో నార్కోటిక్ డ్రగ్స్‌కు సంబంధించిన ఆకస్మిక తనిఖీలు చేపట్టి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలతో పాటు కఠిన చర్యలు కూడా చేపడుతున్నామని పేర్కొన్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా



మాదకద్రవ్యాలకు సంబంధించిన కార్యకలాపాలు ఎక్కడైనా గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, సమాజాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

## పదో తరగతిలో 556 మార్కులతో ప్రతిభ చాటిన కాసనగొట్టు నాగచైతన్యకు ప్రతిభ పురస్కార్ అవార్డు

ముస్తాబాద్, జూన్ 21 ( ప్రజా జ్యోతి ): ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన కాసనగొట్టు నాగచైతన్య పదో తరగతి పరీక్షల్లో 600 మార్కులకు గాను 556 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా



ఆవోపా ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కార్ అవార్డు అందజేశారు.

ఈ సందర్భంగా నాగచైతన్యను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కష్టపడి చదివితే విజయాలు సాధించడం సాధ్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు సంతోష్, సంఘ సభ్యులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని నాగచైతన్యను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యా రంగంలో అతను మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

సుల్తానాబాద్, జూన్ 21 (ప్రజా జ్యోతి) అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్, యువత, విద్యార్థులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక యోగా సాధన చేపట్టారు. యోగా శిక్షకులు మురళీధర్, దేవరకొండ ప్రకాష్, కోడెం అజయ్ వివిధ యోగా ఆసనాలను ప్రదర్శించి వాటి ప్రయోజనాలను వివరించారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఒత్తిడి తగ్గి ప్రశాంత జీవనం సాధ్యమవుతుందని తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరమని, ప్రతి ఒక్కరూ యోగాను నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థులు యోగాను అలవాటు చేసుకుంటే ఏకాగ్రత పెరిగి విద్యారంగంలో మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. అనంతరం సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించి ఆరోగ్య పరిరక్షణ, ఫిట్‌నెస్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, వాకర్స్ అసోసియేషన్ పదాధికారులు, సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## యోగా గురువు అప్పారావుకి ఘన సత్కారం

– మూడు దశాబ్దాల యోగా సేవలలో చల్లగుళ్ల అప్పారావు



**సత్తుపల్లి జూన్21(ప్రజా జ్యోతి)**
ప్రపంచానికి యోగ విద్యను అందించిన ఘనత భారతదేశానిదే. అలాంటి ప్రాచీన యోగ సంప్రదాయాన్ని గత మూడు దశాబ్దాలుగా నిరంతరంగా ప్రజలకు బోధిస్తూ,ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందిస్తున్న విశ్రాంత ఉపాధ్యాయుడు చల్లగుళ్ల అప్పారావు ను ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం ఘనంగా సన్మానించారు. సత్తుపల్లిలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉ ద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో యోగా రంగంలో అప్పారావు అందిస్తున్న విశిష్ట సేవలను కొనియాడుతూ పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించారు.సంఘ అధ్యక్షులు కేశవరెడ్డి అధ్యక్షతన జరిగిన,ఈ కార్యక్రమంలో పలువురు విశ్రాంత ఉద్యోగులు పాల్గొని, యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణకు అప్పారావు గారు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా యోగాను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఎంతో అవసరమని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ప్రకాశరావు, సాంబశివరెడ్డి, డి.కృష్ణయ్య, నర్సయ్య, కమలకుమారి, యోగానంద్, మధుసూదనరాజు ,బూరుగు దాసు,పూర్ణ చంద్రరావు, ఎవర్ ట్రస్ట్ సొల్యూషన్స్ సంస్థ నిర్వాహకులు రాఘవాచారి, దిలీప్ ,సభ్యులు, విశ్రాంత ఉద్యోగులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## న్యూ స్టార్ హాస్పిటల్‌ను పరిశీలించిన మంత్రి తుమ్మల

**సత్తుపల్లి జూన్21(ప్రజా జ్యోతి)**
పట్టణంలోని యు.పి.ఎస్ రోడ్ లో గల న్యూ స్టార్ చిల్డ్రన్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ గత నాలుగు రోజుల క్రితం ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వరావు, స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదివారం హాస్పిటల్ సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ రామాల దంపతులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణం ఇంకా అభివృద్ధి చెందాలని, మంచి సౌకర్యాలు కలిగే విధంగా ఉండాలని, దూరం పోయి వైద్యం చేయించుకునే దానికంటే,దగ్గర్లో తెలిసిన వారితో వైద్యం చేపించుకుంటే కొంత ఆదా అవుతుందని ,మంచి వైద్యం అందించి,గొప్ప పేరు తెచ్చుకోవాలని అన్నారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత,కాంగ్రెస్ నాయకులు, పట్టణ ప్రముఖులు ఉన్నారు.





## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల సమీక్ష నేపథ్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
ఈ నెల 30 న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జిల్లాకు విచ్చేస్తున్న నేపథ్యంలో సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలన, సమీక్ష కు ఉ ప ముఖ్యమంత్రి సోమవారం జిల్లా పర్యటన చేపడుతున్నారని,ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం మొత్తం ఏర్పాట్లలో నిమగ్నమై ఉ ఒడనున్నందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ సోమవారం మాత్రమే రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని, తమ సమస్యలు, వినతిపత్రాలను సమర్పించడానికి సోమవారం కలెక్టరెట్ కు రావద్దని, ఇట్టి విషయమై ప్రజలు సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నరు.



## జయశంకర్ సేవలు మరవలేనివి

**నేలకొండపల్లి, జూన్ 21 ప్రజా జ్యోతి:**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం త్యాగాలు చేసిన జయశంకర్ సారూ సేవలు మరవలేనివి బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కోన్నారు. మండల కేంద్రంలో ఆదివారం జయశంకర్ వర్ధంతి ని నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...రాష్ట్ర సాధన కోసం తన జీవితాంతం పరితపించారని పేర్కోన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్తగా అనేక సేవలు అందించారని అన్నారు. జయశంకర్ చరిత్ర ను ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లెబోయిన గోవిందరావు, సయ్యద్ మోహినుద్దీన్, ఎలిగేటి గిరి, పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి, దేశబోయిన వేణుబాబు తదితరులు పాల్గొన్నారు. మోడీ చిత్ర పటం కు పాలాభిషేకం... పీఎం కిసాన్ నిధులు విడుదల పట్ల బీజేపీ ఆధ్వర్యంలో మోడీ చిత్ర పటం కు పాలాభిషేకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ భీమా పథకం ను అమలు చేసి రైతులను వివత్తు పరిస్థితుల నుంచి కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.





## ఘనంగా యోగా వేడుకలు

**నేలకొండపల్లి, జూన్ 21 ప్రజా జ్యోతి :**
ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో వైద్యాధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ డే లో పలువురు పాల్గొన్నారు.యోగా విన్యాసాలను ప్రదర్శించారు. యోగా వలన ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులతో పాటు బీజేపీ పార్టీ నాయకులు పాగర్తి సుధాకర్, మల్లెబోయిన గోవిందరావు, కొండా హర్షవర్ధన్, కందరబోయిన గోపి, పిట్టల సూరిబాబు, రామకృష్ణ, దివాకర్ తదితరులు పాల్గొన్నారు. మండలం లోని పలు ప్రవేట్ సంస్థలలో యోగా డే ను నిర్వహించారు. మండలం లోని నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం తదితర గ్రామాలలో పలు చోట్ల యోగా దినోత్సవం ను నిర్వహించారు.



## అర్హులైన కూలీలందరికీ కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయాలి

- మంగళవారం ఖమ్మం కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధినేని కర్ణకుమార్ డిమాండ్

**నేలకొండపల్లి, జూన్ 21 ప్రజాజ్యోతి:**
గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాలకు ఉపాధి హామీ పథకం కింద వెంటనే కొత్త జాబ్ కార్డులను మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధినేని కర్ణకుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం నేలకొండపల్లి మండలం భైరవునిపల్లి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ శాఖ సమావేశం చుట్టూ వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిద్ధినేని కర్ణకుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ పేదల జీవనోపాధికి భద్రత కల్పించాల్సిన ఉపాధి హామీ పథకాన్ని అధికారులు, ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. కొత్త జాబ్ కార్డుల కోసం పేదలు నాలుగేళ్లుగా దరఖాస్తులు పట్టుకుని ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు. ఒకవైపు అర్హులకు కొత్త కార్డులు ఇవ్వడం లేదు సరే, మరోవైపు ఇప్పటికే పాత కార్డులు ఉన్నవారికి కూడా నాలుగేళ్లుగా సరిగ్గా పనులు చూపించకుండా కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 14 వారాలుగా కూలీలు చేసిన పనికి రావాల్సిన ఉపాధి బకాయి డబ్బులను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తీవ్రమైన ఎండల్లో పనిచేస్తున్న కూలీలకు పని ప్రదేశాల్లో కనీసం ఓఆర్ఎస్ (ఠాజా) ప్యాకెట్లు, తాగునీరు, నీడ సదుపాయం కల్పించడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. అలాగే, ఏళ్లుగా ఆశగా ఎదురుచూస్తున్న అర్హులైన వితంతు మహిళలకు వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాటి వేంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పేదల సమయాన్ని వృథా చేస్తూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అధికారుల మొండి వైఖరి నశించాలన్నా, మన హక్కులు సాధించుకోవాలన్నా పోరాటమే శరణ్యమని స్పష్టం చేశారు. మంగళవారం ఉ దయం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జరిగే మహా ముట్టడి కార్యక్రమానికి భైరవునిపల్లి గ్రామం నుండే కాకుండా మండలంలోని ప్రతి గ్రామం నుండి ఉపాధి కూలీలు, వితంతువులు, వ్యవసాయ కార్మికులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు, గ్రామ సహాయ కార్యదర్శి బాలేబోయిన వేంకటేశ్వర్లు, శాఖ సభ్యులు కుంచం బిక్షం, ముత్యాల వేంకటేశ్వరరావు, బాలిన పెద్ద నారాయణ, బాలిన చిన్న నారాయణ మరియు ఉపాధి కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఒకే గ్రామ పంచాయతీ.. రెండు బొడ్రాయిలా..?

- ఒకే గ్రామానికి రెండు బొడ్రాయిల ఏర్పాటు కలకలం
- రోడ్డుకు ఇటు ఒకటి... అటు మరొకటి..!
- రాజకీయ విభేదాలే కారణమా..?
- గ్రామ ఐక్యతకు విఘాతం అంటున్న పెద్దలు
- సంప్రదాయాలను స్వార్థ రాజకీయాలకు బలిచేస్తున్నారా..?
- పండితులు, మేధావుల్లో ఆందోళన
- ఎవరి స్వార్థం కోసమే ఈ తంతు?
- పార్టీలకు అతీతంగా ఒకే బొడ్రాయి ప్రతిష్ఠిస్తేనే మేలు అంటున్న జనం



**ఇల్లందు, జూన్ 21 (ప్రజా జ్యోతి)**
గ్రామ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా భావించే బొడ్రాయి ప్రతిష్ఠ విషయంలో ఒక గ్రామంలో నెలకొన్న పరిస్థితి చర్చనీయాంశంగా మారింది. మండలంలోని సుభాష్ నగర్ గ్రామ పంచాయతీ పరిధిలో రెండు వర్గాలు విడివిడిగా బొడ్రాయిలను ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతుండటంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజలందరినీ ఒకే తాటిపై నడిపించాల్సిన బొడ్రాయి ప్రతిష్ట.. ఇప్పుడు రాజకీయాలు, వర్గ విభేదాల మధ్య చిక్కుకుపోవడం బాధాకరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.
గ్రామ ప్రధాన రహదారికి ఒక వైపున ఒక వర్గం, మరో వైపున మరో వర్గం బొడ్రాయిలను ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు చేస్తుండటంతో గ్రామంలో చర్చ జోరందుకుంది. గ్రామ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకే పంచాయతీలో రెండు బొడ్రాయిలు ఏర్పడడం పట్ల పెద్దలు, మేధావులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**బొడ్రాయి గ్రామ ఆత్మ**
తెలంగాణ గ్రామీణ సంస్కృతిలో బొడ్రాయి ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటుంది. గ్రామానికి రక్షణగా, ఐక్యతకు ప్రతీకగా, గ్రామ దేవతల ఆవాసంగా భావించే బొడ్రాయి వద్ద అన్ని వర్గాల ప్రజలు కలిసి పూజలు నిర్వహించడం ఆనవాయితీ. అలాంటి పవిత్ర సంప్రదాయాన్ని రెండు వర్గాలుగా విడగొట్టడం ద్వారా గ్రామ ఆత్మనే విభజిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.
గ్రామ ప్రజలందరూ కలిసికట్టుగా ఉండాలనే ఉద్దేశంతో ఏర్పడిన బొడ్రాయి ఇప్పుడు రాజకీయ శక్తి ప్రదర్శనకు వేదికగా మారడం దురదృష్టకరమని పలువురు పేర్కొంటున్నారు.

**రాజకీయ ఆధిపత్యం కోసమేనా..?**
గ్రామంలో రెండు ప్రధాన వర్గాల మధ్య నెలకొన్న రాజకీయ విభేదాలే ఈ పరిస్థితికి కారణమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎవరి ఆధిపత్యం ఎక్కువగా కనిపించాలనే ఉద్దేశంతోనే విడివిడిగా బొడ్రాయిలు ఏర్పాటు చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఒక వర్గం చేపట్టిన కార్యక్రమానికి మరో వర్గం సహకరించకపోవడం, పరస్పర ఆరోపణలు చేసుకోవడం వల్ల పరిస్థితి మరింత క్లిష్టంగా మారినట్లు తెలుస్తుంది. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన నాయకులు గ్రామాన్ని రెండు ముక్కలుగా చీల్చే పరిస్థితి తీసుకురావడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఆందోళనలో గ్రామ పెద్దలు..!**
రెండు బొడ్రాయిల ఏర్పాటుతో గ్రామంలో సామాజిక సామరస్యం దెబ్బతినే ప్రమాదం ఉందని గ్రామ పెద్దలు హెచ్చరిస్తున్నారు. నేడు బొడ్రాయి విషయంలో ఏర్పడిన విభేదాలు.. రేపు ఇతర సంప్రదాయాలు, ఉత్సవాలు, అభివృద్ధి కార్యక్రమాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.
గ్రామంలో చిన్న చిన్న విభేదాలు సహజమే అయినప్పటికీ, వాటిని సంప్రదాయాలపై ప్రభావం చూపే స్థాయికి తీసుకెళ్లడం మంచిది కాదని సూచిస్తున్నారు. అంతేకాకుండా ధార్మిక, సాంప్రదాయ విషయాల్లో అవగాహన ఉన్న పండితులు కూడా ఒకే గ్రామానికి ఒకే బొడ్రాయి ఉండటం శ్రేయస్కరమని చెబుతున్నారు. గ్రామ శాంతి, ఐక్యత, అభివృద్ధి కోసం అందరూ కలిసి ఒకే చోట పూజలు నిర్వహించడం సంప్రదాయమని, రెండు బొడ్రాయిలు ఏర్పాటు చేయడం వల్ల ప్రజల్లో అయోమయం ఏర్పడే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు.
గ్రామ దేవతల ఆరాధనలో రాజకీయాలు, వర్గ విభేదాలకు తావు ఇవ్వకూడదని సూచిస్తున్నారు.

**ప్రజల ప్రశ్నలకు సమాధానం ఎవరు చెబుతారు..?**
ఒకే గ్రామంలో రెండు బొడ్రాయిలు ఎందుకు అవసరమయ్యాయని,
ఎవరి నిర్ణయంతో ఈ ఏర్పాట్లు జరుగుతున్నాయో స్పష్టత రావాల్సి ఉంది. గ్రామసభలో దీనిపై చర్చ జరిగిందా.. ప్రజలందరి అభిప్రాయాలు తీసుకున్నారా అనే ప్రశ్నలు ఇప్పుడు గ్రామంలో వినిపిస్తున్నాయి. దీనిపై బాధ్యులు స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై జోక్యం చేసుకోవాల్సిన అధికారులు
పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారకముందే ప్రజాప్రతినిధులు, అధికారులు జోక్యం చేసుకుని ఇరు వర్గాల మధ్య సామరస్య వాతావరణం నెలకొల్పాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామ ప్రజలందరూ కలిసి చర్చించి ఒకే బొడ్రాయి ప్రతిష్ఠించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**కొందరి స్వార్థం కోసమే ఈ తంతు**
మండలంలోని సుభాష్ నగర్ గ్రామపంచాయతీలో కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం ఒక బొడ్రాయి ఉన్నదానివి.. రెండుగా చీల్చి ఆనందం పొందుతున్నారనే విమర్శలు ఉ న్నాయి. ఎవరి కోసం ఎలా చేస్తున్నారు తమకే అర్థం కావటం లేదని ఆ గ్రామ పంచాయతీ ప్రజలు పేర్కొంటున్నారు. గ్రామపంచాయతీలో రెండు బొడ్రాయిలు ప్రతిష్ఠించడం మంచిది కాదని, అన్ని వర్గాల ప్రజలు ఆలోచించి ఒకే బొడ్రాయిని ప్రతిష్ఠించాలని కోరుతున్నారు.

**ఐక్యతే గ్రామాభివృద్ధికి పునాది!**
గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేది రాజకీయ విభేదాలు కాదు... ప్రజల ఐక్యత. బొడ్రాయి అనేది కేవలం ఒక ఆధ్యాత్మిక చిహ్నం మాత్రమే కాదని, గ్రామ సమైక్యతకు ప్రతీక. అలాంటి అంశాన్ని వివాదాలకు కేంద్రంగా మార్చకుండా అందరూ కలిసి ఒకే నిర్ణయంతో ముందుకు రావాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఒకే బొడ్రాయి గ్రామానికి గౌరవం తెస్తుందని, రెండు బొడ్రాయిలు మాత్రం విభేదాలను మాత్రమే పెంచుతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## రెండు స్కూటీలలో తరలిస్తున్న 9.7 కేజీల ఎండు గంజాయి పట్టివేత

**భద్రాచలం టౌన్ , జూన్ 21 , ప్రజాజ్యోతి**
భద్రాచలంలో ఆదివారం ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ పోలీసులు రూ.6.60 లక్షలు విలువ చేసే 9.7 కేజీల గంజాయిని పట్టుకున్నారు. ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఎస్ఐ సి.హెచ్. శ్రీహరి రావు, సిబ్బంది కలిసి పాత ఆర్టిఏ కార్యాలయం సమీపంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వస్తున్న ఒక సుజుకి బర్గ్ మ్యాన్ స్ట్రీట్ స్కూటీ (నెంబర్ ప్లేట్ లేదు)ని ఆపి తనిఖీ చేయగా దానిలో 5.2 కేజీల ఎండు గంజాయి లభ్యమైంది. ఇట్టి గంజాయి ని హైదరాబాద్ కు చెందిన మహమ్మద్ ఖాన్ , షేక్ షోయబ్ వా/రా రసూల్ లు ఒడిస్సా రాష్ట్రం కలిమెల నుండి హైదరాబాద్ కు తరలిస్తూ పట్టుబడినారు. అలాగే వారి వెనకనే వచ్చిన ఇంకొక టీవీఎస్ జుపిటర్ స్కూటీని పరిశీలించి చూడగా అందులో 4.5 కేజీల ఎండు గంజాయి లభ్యమైంది ఇట్టి గంజాయిని హైదరాబాద్ కు చెందిన )మోహిత్ కుమార్ యాదవ్, ఆనంద్ కుమార్ మిశ్రాలు ఒడిస్సా రాష్ట్రం మోటు నుంచి హైదరాబాద్ కు తరలిస్తూ పట్టుబడినారు. ఈ మొత్తం రెండు స్కూటీలలో లభ్యమైన 9.7 కేజీల ఎండు గంజాయిని, రెండు స్కూటీలను మరియు రెండు సెల్ ఫోన్ల ను స్వాధీనం చేసుకుని ఎక్సైజు పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఇట్టి తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ అహ్మద్, కానిస్టేబుల్స్ శివకుమార్, వీరబాబు ,తిరుపతి,ఉపేందర్ డ్రైవర్ సాయి కుమార్ లు పాల్గొన్నారు.



## శ్రీ సరస్వతీ విద్యానికేతన్‌లో యోగా వేడుకలు

**చర్ల , జూన్ 21:(ప్రజా జ్యోతి ):**
చర్ల మండలంలోని తేగడలో శ్రీ సరస్వతీ విద్యానికేతన్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులకు యోగా ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.పాఠశాల ఆవరణలో విద్యార్థులతో క్రమశిక్షణతో కూడిన సూర్యనమస్కారాలు వివిధ యోగాసనాలు చేయించగా వాటి ప్రయోజనాలను ఉపాధ్యాయులు అరుణ, రాజేశ్వరి, శ్రావణి, శైలజ వివరించారు. "మన దేశం -- మన కుటుంబం -- మన యోగ" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. పాఠశాలలో నేర్చుకున్న యోగాసనాలను విద్యార్థులు తమ ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులకు నేర్పించారు. అనంతరం తల్లిదండ్రులతో కలిసి ఇళ్లలోనే యోగాసనాలు చేస్తూ తీసుకున్న ఫోటోలను పాఠశాల యాజమాన్యానికి పంపించారు. ఈ వినూత్న కార్యక్రమం అందరి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ లిఖిత మాట్లాడుతూ భారతదేశంలో పుట్టిన యోగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. సనాతన భారతీయ సంస్కృతికి ప్రతీక అయిన యోగాను ప్రతి ఇంటికి చేర్చాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి యోగా చేస్తున్న చిత్రాలు ఆకట్టుకుంటుండగా, పాఠశాల పరిధిని దాటి ఇళ్లలోనూ యోగా సంస్కృతిని విస్తరింపజేసిన ఈ కార్యక్రమాన్ని పలువురు తల్లిదండ్రులు అభినందించారు.యోగా పట్ల ఆసక్తి పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని కోరారు.



## చిన్నారులను ఆశీర్వదించిన నాయకులు



**నేలకొండపల్లి, జూన్ 21 ప్రజా జ్యోతి :**
మండల పరిధిలోని భైరవునిపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన నూతన పట్టువస్త్రాల వేడుక నయనానందకరంగా సాగింది. సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు – నందిని దంపతుల కుమారుడు, కుమార్తెల నూతన పట్టువస్త్రాల వేడుకలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత రావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, కాంగ్రెస్ మండల నాయకులు నల్లని మల్లికార్జున్ రావు, ఉప సర్పంచ్ ఆలేటీ ఉమామహేష్ ప్రజాప్రతినిధులు మరియు బంధుమిత్రులు పాల్గొని చిన్నారులకు దీవెనలు అందించారు.

# ఏపీ నుండి తెలంగాణకు రావాలనుకుంటున్న 891 మంది ఉద్యోగుల విషయంలో పునరాలోచించాలి



హైదరాబాద్, ప్రజాజ్యోతి:
రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించబడిన ఉద్యోగులను తిరిగి తెలంగాణకు పంపేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేఖ సంఖ్య GAD 01-APSR0BIF(INST)/26, తేదీ 17.06.2026 ద్వారా (891) మంది ఉద్యోగులను వివిధ కారణాలతో తెలంగాణకు పంపడానికి రాష్ట్ర ప్రభుత్వ సమ్మతిని కోరిన విషయం తెలిసింది. ఈ అంశంపై TNGOs' యూనియన్ హైదరాబాద్ సిటీ బ్రాంచ్ సమీక్షించి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచన చేయాలని కోరుతోంది. ప్రత్యేకంగా, రాష్ట్ర విభజనకు ముందు (2014కు ముందు) నియమించబడిన ఉద్యోగులకే ఈ ఆప్షన్ వర్తింపజేయాలని యూనియన్ అభిప్రాయపడుతోంది. విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో నియమించబడిన ఉద్యోగులు తెలంగాణకు రావడానికి అర్హులు కారని స్పష్టం చేసింది. అయితే, సానుభూతి నియామకాల (Compassionate Appointments) విషయంలో, వారి తల్లిదండ్రులు తెలంగాణకు చెందినవారైతే, అలాంటి ఉద్యోగులకు తెలంగాణకు వచ్చే అవకాశం కల్పించాలని యూనియన్ సూచించింది. అలాగే, తెలంగాణ స్థానికులకు మరియు ఫీడర్ కేడర్ ఉద్యోగులకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చి సమ్మతి తెలపాలని TNGOs' యూనియన్ హైదరాబాద్ సిటీ బ్రాంచ్ అధ్యక్షులు కె. శ్రీకాంత్ గారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఘన్నగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

హైదరాబాద్, ప్రజాజ్యోతి:
12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (LIC), దక్షిణ మధ్య జోన్, హైదరాబాద్‌లోని జోనల్ ట్రైనింగ్ సెంటర్ సమీపంలోని ఆఫీసర్స్ క్వార్టర్స్‌లో యోగా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సంవత్సరం ఈ కార్యక్రమం యొక్క ఇతివృత్తం (Theme) "ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా".ఈ ఇతివృత్తం కేవలం ఆయుష్షును





పెంచడమే కాకుండా, 'ఆరోగ్యకరమైన ఆయుష్షు'ను (మంచి ఆరోగ్యంతో గడిపే సమయం) పెంపొందించాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతుంది. ఈ సందర్భంగా దక్షిణ మధ్య జోన్ జోనల్ మేనేజర్ శ్రీ శరవణ రమేష్ ఎస్. మాట్లాడుతూ, చురుకైన మరియు అద్భుతమైన జీవితాన్ని గడపడానికి ప్రతిరోజూ యోగాను అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. వయస్సు సంబంధిత క్షీణతకు కారణమయ్యే మూలాలను యోగా లక్ష్యంగా చేసుకుంటుంది కాబట్టి, దీర్ఘకాలిక జీవితానికి యోగా ఒక సరైన తోడుగా ఉద్భవించిందని ఆయన పేర్కొన్నారు.జోనల్ ట్రైనింగ్ సెంటర్ (ZTC) డైరెక్టర్ శ్రీ ఎమ్. రవి కుమార్ మాట్లాడుతూ, యోగా శరీరం మరియు మనస్సు యొక్క ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ద్వారా ఆరోగ్యకరమైన వృద్ధాప్యాన్ని ప్రోత్సహిస్తుందని తెలిపారు. రీజినల్ మేనేజర్ (మార్కెటింగ్) శ్రీ జి.కె.ఆర్.వి. రవికుమార్ ప్రతిరోజూ యోగా సాధన చేయడం ద్వారా వ్యక్తిగత స్వీయ సంరక్షణ అవసరమని నొక్కి చెప్పారు. యోగా గురువు శ్రీ కరుణాకర్, ప్రతి ఒక్కరూ సులభంగా ఆచరించగలిగే సాధారణ యోగాసనాలను ప్రదర్శించారు.ఈ యోగా సెషన్‌లో జోనల్ ఆఫీస్, హైదరాబాద్ డివిజన్, సికింద్రాబాద్ డివిజన్, జోనల్ ట్రైనింగ్ సెంటర్ అధికారులు మరియు ఉద్యోగులతో పాటు ఆఫీసర్స్ క్వార్టర్స్ నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సీనియర్ అధికారులు శ్రీ ఆర్. శరవణన్ (రీజినల్ మేనేజర్ – లీగల్), శ్రీ ప్రభాత్ కుమార్ సాహు (SDM సికింద్రాబాద్), శ్రీమతి కె. సంధ్యా రాణి (SDM హైదరాబాద్), శ్రీ డి.జె. శ్రీనివాస్ (రీజినల్ మేనేజర్ – కార్పొరేట్ కమ్యూనికేషన్స్) మరియు ఇతర సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా మిన్నంటిన యోగా సంబరాలు..

మొదటిపేజీ తరువాయి..

దృఢత్వానికి, మానసిక ప్రశాంతతకు యోగా ఎంత అవసరమో వీరంతా చాటిచెప్పారు.అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా సాగుతున్న యోగా ఉద్యమంలో భాగంగా ఆయన ఒక ప్రత్యేక వేదికపై సామూహిక యోగా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను చేకూర్చే యోగాను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన చాటిచెప్పారు.కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఢిల్లీలో జరిగిన సామూహిక యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. తెల్లటి టీషర్ట్ ధరించి, పద్మాసనంలో కూర్చుని, కళ్లు మూసుకుని ఎంతో ప్రశాంతమైన వాతావరణంలో ఆయన ధ్యానం చేశారు.

# పేద కుటుంబానికి అండగా నిలిచి సొంతింటి కల నెరవేర్చిన ముఖ్యమంత్రి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**సీఎం ఆదేశాలతో 24 గంటల్లో స్పందించిన జిల్లా యంత్రాంగం**

**చదువుల తల్లి దేవీప్రసన్నకి భరోసా.. కుటుంబానికి వరంగా మారిన సీఎం స్పందన**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
పేదల సంక్షేమం, అర్హులైన ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మానవతా దృక్పథంతో పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం నగరానికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కేవలం 24 గంటల్లో స్పందించి డబుల్ బెడ్‌రూమ్ ఇంటిని కేటాయించడం ప్రజా సంక్షేమానికి నిదర్శనమని తెలిపారు. ఖమ్మం నగరానికి చెందిన విద్యార్థిని తురక దేవీప్రసన్న ఏఎస్ఆర్ ప్రభుత్వ కాలేజీలో చదువుతూ ఇంటర్ బైపీసీ ప్రథమ సంవత్సరంలో 434 మార్కులు రావడంతో పాటు జాతీయస్థాయి రెడ్ రిబ్బన్ క్విజ్ పోటీల్లో ప్రథమస్థానం సాధించగా,హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో శుక్రవారం గవర్నర్ శివప్రతాప్ శుక్లా సమక్షంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా దేవీప్రసన్న రూ.50వేల నగదు, జ్ఞాపికను అందుకుందని అన్నారు. అట్టి సందర్భంలో



ముఖ్యమంత్రి విద్యార్థిని పలకరించి, కుటుంబ పరిస్థితి తెలుసుకోగా, తన తండ్రి లేరని, తల్లి జ్యోతి ఎన్నో కష్టాలుపడి ఇద్దరు కుమార్తెలను చదివిస్తోందని, ఉండేందుకు కనీసం ఇల్లు లేదని తెలిసి చలించిన ముఖ్యమంత్రి, ఆ కుటుంబానికి రెండు పడక గదుల ఇంటిని మంజూరు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు కలెక్టర్ దివాకర టిఎస్ లను ఆదేశించారు.సీఎం ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం వేగంగా స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించిందని, కుటుంబ పరిస్థితు



లను పరిశీలించిన అధికారులు, ఆ కుటుంబం నివాస సమస్యతో ఇబ్బందులు పడుతోందని నిర్ధారించిందని కలెక్టర్ తెలిపారు.అనంతరం ఎలాంటి జాప్యం లేకుండా ఇంటి కేటాయింపు ప్రక్రియను పూర్తి చేసి,ఖమ్మం నగరంలోని వైఎస్ నగర్ డబుల్ బెడ్‌రూమ్ గృహ సముదాయంలో రెండు పడక గదుల ఇంటిని కేటాయించినట్లు, శనివారం ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచందర్, దేవీప్రసన్న కుటుంబ సభ్యులకు ఇంటి కేటాయింపు ఉత్తర్వులను అందజేశారన్నారు.ఇంటి కేటాయింపు ఉత్తర్వులను అందుకున్న కుటుంబ సభ్యులు సొంతింటి కోసం ఎదురుచూస్తున్న తమ కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యను గుర్తించి వెంటనే పరిష్కారం చూపిన ముఖ్యమంత్రి, జిల్లా మంత్రివర్యులు, అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ★ పేదలు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఎవరికైనా సమస్య ఉంటే ప్రభుత్వం తప్పకుండా అండగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చివరి అర్హుడి వరకు చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం వేగంగా స్పందించి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చిన తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల కష్టాలను అర్థం చేసుకుని వెంటనే పరిష్కారం చూపడం అభినందనీయమని పేర్కొంటూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదు

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**యోగతో ఆరోగ్యం, ఆరోగ్యంతో అందమైన జీవితం**

**దైనందిన జీవితంలో యోగ ఒక భాగం కావాలి**

**ప్రపంచ యోగా దినోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:
ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని,యోగతో ఆరోగ్యం సాధ్యమవుతుందని, ఆరోగ్యంతో అందమైన జీవితం



సాధ్యపడుతుందని, ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో యోగాను ఒక భాగంగా అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. ఆదివారం స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో ఆయుష్, క్రీడల శాఖల ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం – 2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ స్వయంగా యోగా ఆసనాలు చేస్తూ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని, శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, క్రమశిక్షణతో కూడిన జీవన విధానమని అన్నారు.యోగా దినమున జరిగే కార్యక్రమంలో ఆయుష్ శాఖ వారు పాల్గొనేవారని, ఇక్కడ పౌర సమాజం నుండి పెద్ద సంఖ్యలో పాల్గొనడం శుభసూచకమని అన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు కార్యక్రమంలో పాలుపంచుకుంటున్నారని అన్నారు.ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని తెలిపారు. ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి,ఆహారపు అలవాట్లు,సాంకేతిక సౌకర్యాల పెరుగుదల కారణంగా మనిషి శారీరక శ్రమకు దూరమవుతూ అనేక రకాల అనారోగ్య సమస్యలకు గురవు



తున్నారని అన్నారు. ప్రతి మనిషికి ఉన్న అత్యంత విలువైన ఆస్తి ఆరోగ్యం అని, ఆరోగ్యం బాగోలేకపోతే జీవితంలో ఎంత సాధించినా దానిని పూర్తిగా ఆస్వాదించలేమని తెలిపారు. ఆరోగ్యంగా ఉండటమే ప్రతి వ్యక్తి జీవితానికి బలమైన పునాది అని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి,డిసిహెచ్ఎస్ డా.రాజశేఖర్,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ఉప వైద్యాధికారి డా.వేణుమాధవ్, నోడల్ అధికారిణి డా.పద్మావతి,నేచురోపతి డాక్టర్ కనకమహాలక్ష్మి , జిల్లా అధికారులు,విద్యార్థులు, యువతమహిళలు, యోగా సాధకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 9 మార్గాల్లో వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్..

మొదటిపేజీ తరువాయి..



హౌరా–గువహతి మధ్య ఈ ఏడాది జనవరిలో తొలి స్లీపర్ ట్రైన్ తీసుకొచ్చారు. ఇప్పుడు తొమ్మిది కొత్త మార్గాల్లో తీసుకొచ్చేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. దేశంలో రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణ, ఆధునీకరణలో భాగంగా వందే భారత్ రైళ్లు స్లీపర్ కోచ్‌లను తీసుకురానుంది. సాధారణ వందే భారత్ రైళ్లు ఇప్పటికే దేశంలోని ప్రధాన నగరాల మీదుగా నడుస్తోండగా.. స్లీపర్ రైళ్ల ప్రారంభంపై రైల్వేశాఖ దృష్టి సారిస్తోంది.సుదూర ప్రయాణాల కోసం రూపొందించబడిన ఈ రైళ్లు.. రాత్రిపూట ప్రయాణానికి అనువుగా ఉంటాయి. త్వరలో తొమ్మిది రూట్లలో వందే భారత్ స్లీపర్ కోచ్‌లకు ప్రణాళికలు వేసింది. ఢిల్లీ–ముంబై , ముంబై–బెంగళూరు, న్యూఢిల్లీ–అహ్మదాబాద్, న్యూఢిల్లీ–హౌరా, న్యూఢిల్లీ–చెన్నై, న్యూఢిల్లీ–సికింద్రాబాద్, న్యూఢిల్లీ–పుణె, ముంబై–అహ్మదాబాద్, న్యూఢిల్లీ–శ్రీనగర్ మార్గాల్లో ప్రవేశపెట్టనుంది. బలమైన ప్రయాణికుల డిమాండ్, ప్రధాన అంతర్–నగర అనుసంధానాలుగా వాటికి ప్రాముఖ్యత ఉండటంతో ఈ మార్గాలను పరిశీలిస్తోంది. ముంబై–బెంగళూరు వందే భారత్ స్లీపర్ రానున్న కొద్ది నెలల్లో ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించి రైలు ఫస్ట్ ఏసీ కోచ్ డిజైన్ ఆవిష్కరించారు. ప్రీమియం ఇంటీరియర్స్, ఆధునిక క్యాబిన్‌లు, అప్‌గ్రేడ్ చేయబడిన సౌకర్యాలతో విమానాన్ని తలపించేలా ఉంది. ఈ కోచ్‌లలో శుభ్రమైన అమరిక, మెరుగైన లైటింగ్, ప్రీమియం ఫినిషింగ్‌లు, స్థలాన్ని మెరుగ్గా ఉపయోగించుకోవడం వంటి సౌకర్యాలు ఉన్నాయి. అనుధాతన వాష్‌రూమ్‌లు, సమాచార ప్రదర్శన వ్యవస్థలు, పటిష్టమైన భద్రతా చర్యలు. సీసీటీవీ నిఘా వంటివి ఉంటాయి. తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే.. ఢిల్లీ–సికింద్రాబాద్ మధ్య తొలి వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ రానుంది. ప్రస్తుతం ఈ మార్గంలో రాజధాని ఎక్స్‌ప్రెస్ నడుస్తుండగా.. ఇందులో ప్రయాణించాలంటే చాలా సమయం పడుతుంది. అదే వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ అందుబాటులోకి వస్తే వేగవంతంగా ప్రయాణం చేయవచ్చు. ఈ రూట్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. వందే భారత్ స్లీపర్ తీసుకురావడం వల్ల రాత్రిపూట ప్రయాణం చేసేవారికి ఊరట కలగనుంది. హాయిగా సౌకర్యవంతమైన ప్రయాణం చేసే అవకాశ లభిస్తుంది.

# ప్రతి ఒక్కరూ యోగాను నిత్య జీవనశైలిలో భాగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్స వ వేడుకలు**

ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 21, (ప్రజా జ్యోతి):
ప్రతి ఒక్కరూ యోగాను నిత్య జీవనశైలిలో భాగం చేసుకోవా లని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. ఆదివారం స్థా నిక రెవిన్యూ గార్డెన్ లో అంత ర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్క రించుకుని ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించి న కార్యక్రమానికి పార్లమెంట్



సభ్యులు గోడం నగేష్, స్థానిక శాసనసభ్యులు పాయల్ శంక ర్, మున్సిపల్ చైర్ పర్సన్ బం డారి అనూష లతో కలిసి ఆ యన ముఖ్య అతిథిగా హాజ రై కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వ లన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అతిథులు, అధి కారులు, విద్యార్థులు, యువ త, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలతో శిక్షకులు యోగా ఆసనాలు వేయించా రు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మన దేశంలో జన్మించిన యోగా నేడు ప్రపం చవ్యాప్తంగా అందరికీ స్ఫూర్తి దాయకంగా నిలిచిందన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యం అరగం ట నుండి గంట పాటు యోగా ను అలవాటు చేసుకోవడం ద్వారా మానసిక ఒత్తిడి, ఆధు నిక జీవనశైలి వ్యాధుల నుం డి దూరం కావచ్చని, అలాగే జీవిత కాలాన్ని పెంచుకోవచ్చని పిలుపునిచ్చారు. ముఖ్యం గా గర్భిణీ స్త్రీలకు యోగా వ ల్ల నార్మల్ డెలివరీ అయ్యే అవకాశాలు పెరుగుతాయని, పుట్టే పిల్లలు కూడా ఆరోగ్యం గా ఉంటారని, ఆరోగ్య పాఠశా ల కార్యక్రమంలో యోగా శిక్ష కుల ద్వారా శిక్షణ అందించా మన్నారు. అలాగే జూన్ 26 అంతర్జాతీయ మాదకద్రవ్యా ల వ్యతిరేక దినోత్సవాన్ని పు రస్కరించుకుని జిల్లాలో నిర్వ హిస్తున్న "నషా ముక్త్ భారత్ సప్తాహ్" కార్యక్రమాలలో భా గంగా వ్యసనాల నుండి విము క్తి పొందడానికి కూడా యోగా ఎంతో దోహదపడుతుందని వివరించారు. గత 12 రోజు లుగా జిల్లాలోని వివిధ పాఠ శాలలు, గ్రామాల్లో ప్రజలకు యోగా నేర్పించిన శిక్షకులకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలి యజేశారు.ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ, భారతదేశంలో వేల ఏళ్ల నాటి చరిత్ర కలిగిన యోగా కేవలం శారీరక, మానసిక ఉల్లాసానికే కాకుండా ఆధ్యాత్మిక జీవనానికి కూడా ఎంతో దోహదపడుతుందని, దీని విశిష్టతను గుర్తించే ఐక్య రాజ్యసమితి కూడా యోగాకు అంతర్జాతీయ గుర్తింపు ని చ్చిందని తెలిపారు. ప్రపంచ మంతా ఆరోగ్యంగా ఉండాల నేదే ప్రధానమంత్రి ఆశయమ ని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసమే యోగాను విస్తృతంగా ప్రచారంలోకి తెచ్చా రని కొనియాడారు. ప్రస్తుత రోజుల్లో చిన్నపాటి అనారో గ్యం వచ్చినా వైద్యానికి ఎం తో ఖర్చవుతోందని, నిత్యం ఒ క అరగంట నుండి గంట సమ యం యోగాకు కేటాయిస్తే శా రీరక ఆరోగ్యంతో పాటు ఆర్థిక ఇబ్బందులు కూడా తప్పుతా యని సూచించారు. ఉదయా న్నే లేవగానే సోషల్ మీడియా లో రీల్స్ చూస్తూ సమయాన్ని వృథా చేయడానికి బదులు గా, మొబైల్‌లో యోగా యాప్ లను డౌన్‌లోడ్ చేసుకుని ప్రతి ఒక్కరూ నిత్యం యోగా సాధ న చేయాలని, ఆరోగ్య సమా జ నిర్మాణంలో భాగస్వాము లు కావాలని పిలుపు నిచ్చా రు. ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలం దరికీ యోగా దినోత్సవ శుభా కాంక్షలు తెలియజేశారు. భా రతీయ యోగాను ప్రపంచ వ్యాప్తం చేయడానికి ప్రధాని తీసుకున్న చొరవ వల్లనే ఈ రోజు 140 కి పైగా దేశాల్లో యోగా వేడుకలు జరుగుతు న్నాయని కొనియాడారు. ప్ర




స్తుత సమాజంలో విద్యార్థుల నుండి పెద్దల వరకు ఎదు ర్కొంటున్న మానసిక ఒత్తిడికి యోగా ఒక్కటే సరైన పరిష్కా రమని ఎమ్మెల్యే స్పష్టం చేశా రు. ఒత్తిడి తట్టుకోలేక చాలా మంది ఆత్మహత్యలకు పాల్ప డుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, నిత్యం యోగా సాధన చేసే వారికి ఎలాంటి కష్టాల నై నా ఎదుర్కొనే మానసిక ధైర్యం లభిస్తుందని అంతర్జాతీ య పరిశోధనలు చెబుతున్నా యన్నారు. ఫోన్లలో రకరకాల అప్లికేషన్లు చూసే మనం, యో గాను కూడా జీవితంలో ఒక భాగం చేసుకోవాలని, ప్రతి రో జూ 20 నుండి 30 నిమిషాలు యోగా చేస్తూ ఆరోగ్యాన్ని కా పా డుకోవాలని ప్రజలకు సూ చించారు.మున్సిపల్ చైర్ ప ర్సన్ బండారి అనూష మాట్లా డుతూ, ప్రస్తుత జీవన విధా నంలో యోగా సైతం భాగం చేయాలని, ప్రజలందరూ ఆరో గ్యం పట్ల శ్రద్ధ వహించి, యోగా చేయాలని సూచించారు.



ఈ సందర్భంగా బ్రహ్మ కుమా రీస్ కు సంబంధించిన యోగా పోస్టర్ ను ఆవిష్కరించి, యో గ శిక్షకులను అతిథులు ఘ నంగా శాలువాతో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో స్థాని క సంస్థల అదనపు కలెక్టర్ రా జేశ్వర్, డియంహెచ్వో సాధన, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, డివైఎ స్ ఓ దయానంద్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, డి ఈ ఓ మాధవి, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, ఆయుష్ వై ద్యులు చంద్ర శేఖర్, ప్రీతి, ము న్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ప్రజాప్రతినిధులు, యు వత, విద్యార్థులు, ఆశా వర్క ర్లు, సీనియర్ సిటిజన్లు, వివి ధ వర్గాల ప్రజలు, ఇతర అధి కారులు, సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967